Vol II
No 3

28th March, 1967
(Tuesday)
7th Chaitra, 1889 S E

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

CONTENTS


| | PAGES |
|---|---|
| Short-Notice question and answer | 173 |
| Calling attention to a matter of urgent public importance | |
| *re* Breakage of Godavari Anicut and construction of barrage at Rajahmundry | 174 |
| Papers laid on the Table | |
| Amendments to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964 | 176 |
| Annual Report on the working of the Andhra Pradesh State Financial Corporation for 1965-66 and Audit Report | 176 |
| Notification issued with G O Ms, No 1515, General Administration (O L & S R II) dated 12-12-1966 under section 3 (1) of the A P Official Language Act, 1966 | 176 |
| Annual Report on the working and Affairs of the Andhra Pradesh Industrial Development Corporation Ltd, Hyderabad, for the year ended 31-3-1966 and the Audit Report | 177 |
| Point of Information | |
| *re* Release of persons arrested in connection with the agitation for V Steel Plant at Visakhapatnam | 179 |
| Vote on Account (Budget) for 1967-68 (Discussion not concluded) | 180 |
| Announcement | |
| *re* Leaders of the various parties in the Andhra Pradesh Legislative Assembly. | 240 |


PRINTED BY THE DIRECTOR OF PRINTING GOVERNMENT OF
ANDHRA PRADESH AT GOVERNMENT TELUGU PRESS
MUSHIRABAD HYDERABAD-19

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

*Eigth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 28th March, 1967

The House met at Half past Eight of the clock

(Mr Speaker in the Chair)

### ORAL ANSWERS TO QUESTIONS

### SHORT - NOTICE QUESTION AND ANSWER

(Sri S Vemayya wanted to put the question on behalf of Sri P Subbayya)

Mr Speaker — Sorry, I can not permit him to put the question

Sri K Govinda Rao (Anakapalli) — Let the answer be given, Sir

Mr Speaker —The answer will be placed on the Table of the House For the benefit of the House, I have no objection for the Minister reading out the answer, but I do not allow the supplementaries to be raised He can read out the answer

S No 1-B DEARNESS ALLOWANCE TO THE N G Os

S N Q No 54-A Sri P Subbaiah —Will hon the Chief Minister be pleased to state

(a) whether the State Government is paying the promissed D A to the N G Os from 1-4-1967,

(b) if so, what is the amount required, and

(c) has the Centre promised to help us ?

Sri K Brahamananda Reddy — (a) Yes, Sir, Orders have already been issued

(b) The extra cost is estimated to be about Rs 13 crores per annum

(c) The matter is under consideration of Government of India

## CALLING ATTENTION TO A MATTER OF URGENT PUBLIC IMPORTANCE

### *re* BREAKAGE OF GODAVARI ANICUT AND CONSTRUCTION OF BARRAGE AT RAJAHMUNDRY

శ్రీ సి హెచ్ ప్రభాకరచౌదరి — అధ్యక్షా, గోదావరి ఆనకట్టకు అక్కడక్కడ లీకేజీవచ్చి ఇది ప్రమాదకర పరిస్థితిలో పడుతున్న చిహ్నాలు కనిపిస్తున్నాయి ఇది చాలాకాలం అయింది 100 సం॥లకు దాని బలం తగ్గిపోతుందని దాన్ని కట్టినటువంటి కాటన్ దొరగారు వ్రాసియున్నారు ఇప్పటికి 111 సంవత్సరాలు అయింది ఈ పరిస్థితిలో ఈ ప్రమాదాన్ని గురించి యిదివరకు ప్రభుత్వదృష్టికి తెచ్చాము కానీ దీన్నిగురించి చర్యలు త్వరగా తీసుకోనకపోతే 10 లక్షల ఎకరాలు సాగులో వున్నది ఈ అనకట్టక్రింద ఆ 10 లక్షల ఎకరాలభూమి ముఖ్యమైన ఆంధ్రదేశంలో ధాన్యాన్ని supply చెయ్యడంలో ముఖ్యపాత్ర వహిస్తుందని మీకు తెలుసు ప్రమాదం వచ్చి అనకట్ట కొట్టుకుపోతే అపారమైన నష్టం భరించలేనటువంటి నష్టం వస్తుంది ఇటువంటి పరిస్థితులలో ఎంత త్వరగా చర్యలు తీసుకుంటే అంతమంచిది బారేజి కట్టడానికి రైతులుకూడా సహకరిస్తామని ప్రభుత్వ రిపోర్టులో వుంది ఇప్పుడు రైతుల సహకారంవస్తున్నటువంటిచోట మనం త్వరగా ప్రారంభించడానికి ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చెయ్యాలో తమరు జాగ్రత్తగా పరిశీలించవలసిందిగా మనవి చేస్తున్నాను ఈ అనకట్ట విషయంలో వేసవికాలంలో తక్షణం Engineering Experts ను పంపించి ఈ సంవత్సరం ప్రమాదం వుంటుందేమోచూచి రిపోర్టు సేకరించకపోతే రైతులు చాలా ఆందోళనపడవలసి వస్తుంది వరదలు ఉధృతంగా లేకపోతే సరేసరి ఉన్నట్లయితే చెప్పలేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది అందుచేత తక్షణం Engineering Experts ను పంపించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

Sri K Brahmananda Reddy — The Mitra Committe has recommended the construction of a barrage on Godavari near the existing anicut at Dhowleswaram, so as to safeguard the existing irrigation in the Godavari delta system Tke State Government have deputed technical staff to the C W P Commission, New Delhi to prepare detailed plans and estimates of the scheme As recommended by the Committe, arrangements have also been made by the Government to have model tests conducted by C W P Reasearch Station, Poona and Andhra Pradesh Engineering Research Laboratories, Hyderabad Detailed plans and estimates will be finalised soon after the reports from the research stations are received Government are anxious to complete at least the Ralli barrage during the Fourth plan as this section of the aiucut is reported to be in more danger than the other section In order to pool up necessary

funds for completing the work as early as possible, Government have proposed to collect advance betterment levy of Rs 50/-per acre from the ayacutdars to be benefitted by the proposed barrage Necessary steps to publish a notification in the State and district gazettes are being taken As soon as the notification is published in the gazettes, action for betterment levy will be taken

అధ్యక్షా ఇమకు తెలుసు ప్రతి సంవత్సరంకూడాను బారేజికి ప్రమాదం లేకుండా చూడడానికి తగినటువంటి steps తీసుకుంటున్నాము పోయిన సంవత్సరంకూడా strengthen చెయ్యడానికి సుమారు 14 లక్షల చిల్లర ఖర్చుపెట్టారు ఆ విషయం Engineers జాగ్రత్తగా చూస్తారని మనవిచేస్తున్నాను 4th plan లో కూడా కొంత provision గోదావరి బారేజికి include చేసుకున్నాము ఈ విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తోంది అందుకని దినివిషయంలో తగు చర్యలు శ్రద్ధగా తీసుకుంటామని మనవిచేస్తున్నాను

Sri C V K Rao (Kakinada) —Sir, I want some clarification from the Chief Minister

Mr Speaker —The Statement is as clear as it could be

Sri C V K Rao ,— But he has said that he is going to impose a betterment levy of Rs 50 per acre, whereas the Mitra Committee has advised two years ago that immediate attention should be paid to the problem of constructing the barrage, The Chief Minister, on the other hand, wants to impose punishment on the people, by imposing betterment levy

Mr Speaker — The Chief Minister may please try to clear his doubts

Sri K Brahamananda Reddy —There are no doubts, Sir We are not imposing any penalty

రైతులుకూడా కొంతమంది సుహృద్భావంతో ముందుకువచ్చి ఇది చేస్తామని చెపితే మీరు ఏదో దీనిలో దేశానికి మేలు చేసినట్లు మనవిచేస్తే అది బాగా లేదు కార్యక్రమం తీసుకోవాలంటే అక్కడి రైతులు conference లు జరిగాయి శాసనసభ్యులు అందరూకూడా హాజరు అయినారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — Research station లో model things ఏవో చేస్తామని అన్నారు అసలు మిత్రాకమిటీ వచ్చినప్పుడు final చేసేముందు వాటిని పూర్తిచేసినతరువాత report యిచ్చారంటే అది అంతా ఔతుంది డిలే ఔతుంది

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — దీనివల్ల 'డిలే' అయినటువంటి పరిస్థితులు ఆలోచించే notification issue చేసి collections వసూలుచెయ్యడం తరువాత Central Government కూడా కొంత ఆలోచించవలసిన విషయం

## PAPERS LAID ON THE TABLE

### AMENDMENTS TO THE ANDHRA PRADESH MOTOR VEHICLES RULES 1964

Sri K Brahmananda Reddy —Mr Speaker, Sir, I beg to lay on the Table copies of the following Governments Orders containing amendments to the Andhra Pradesh Motor Vehicles Rules 1964 as required under sub-section (3) of section 133 of the Motor Vehicles Act, 1939 (Central Act 4 of 1939)

1 G O Ms No 1010 Home (Transport-1) Department dated 13 5-66

2 G O Ms No 1973, Home (Transport-1) Department dated 12 9-66

3 G O Ms No 1983, Home (Transport-1) Department dated 13-9-66

4 G O Ms No 2159, Home (Transport-1) Department dated 30-9-66

5 G O Ms No 2202, Home (Transport-1) Department dated 6-10-66

6 G O Ms No 2209, Home (Transport-1) Department dated 7-10-66

### ANNUAL REPORT ON THE WORKING OF THE ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION FOR 1965-66 AND AUDIT REPORT

Sri K Brahmananda Reddy — I beg to lay on the Table in compliance with section 37 (7) and 38 (3) of the State Financial Corporation Act, 1951 a copy of the Annual Report on the working of the Andhra Pradesh State Financial Corporation for 1965-66 and Audit Report with the comments thereon, of the Comptroller and Auditor General of India

### NOTIFICATION ISSUED WITH G O MS NO 1515 GENERAL ADMINISTRATION (OL & SR II), DATED 12-12-1966 UNDER SECTION 3 (1) OF THE A P OFFICIAL LANGUAGE ACT, 1966

Sri K Brahamanananda Reddy — I beg to lay on the Table a copy of Notification, issued with G O Ms No 1515, General Administration (OL&SR II), dated 22 12-1966, under section 3 (1) of the Andhra Pradesh Official Language Act, 1966, as laid down in section (2) of the said Act

Sri T Nagi Reddy (Anantapur) – I must raise a point at this stage Sir The Chief Minister has laid on the Table of the House certain instructions given to the departments as to how and at what levels they should use the offical language The most important aspect is the publication in Telugu of the Acts and Rules passed or to be passed That will be the best beginning of the implemenation of the instructions under Official Language Act Would the Govern-

ment take into consideration this aspect and see that all the Acts, especially the Sales Tax Act, Land Revenue Code, and such as those which are generally used by the common man, are published in Telugu as early as possible ?

Sri K Brahmananda Reddy — That is an idea also

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — Official language ని గురించి notification యిచ్చారు ఇంకో నోటిఫికేషన్ వస్తేనేగాని complete కాదు ఏ ఏ విషయాల్లో చెస్తున్నారో notification వచ్చినతరువాత details రావాలి "In exercise of the powers conferred by sub-section (1) of Section 3 read with Section 4 of the Andhra Pradesh Official Language Act, 1966 (Andhra Pradesh Act 9 of 1966) the Governor of Andhra Pradesh hereby directs that that the Telugu shall, and the English language shall not, be used on and from the 26th January 1967 "

అని అక్కడ ఒక ఫుల్ స్టాప్ పెడితే బాగుండేది కానీ, 'కామా' పెట్టేసి తరువాతది కూడా కలుపుతూ Notification అయితే final results ఏమౌతుంది ఈ క్రింది దానికి అన్వయిస్తుందిగానీ official language notification కాదు కనుక మీరు Law department వారితో consult చేయవలసివుంది Act చూస్తే బోధ పడుతుంది

Sri K Brahmananda Reddy —I will advise the hon Member to contact the Law Minister on this point

## ANNUAL REPORT ON THE WORKING AND AFFAIRS OF ANDHRA PRADESH INDUSTRIAL DEVELOPMENT CORPORATION LTD, HYDERABAD FOR THE YEAR ENDED 31-3-1966 AND THE AUDIT REPORT

Sri K Brahmananda Reddy I beg to lay on the Table in compliance with section 619 (A) of the Companies Act, 1956 as amended in 1960, a copy of the annual Report on the working and affaairs of Andhra Pradesh Industrial Development Corporation Limited, Hyderabad for the year ended 31-3-1966 and the Audit Report with the comments thereon, of the Comptroller and Auditor General of the India

Mr Speaker -Papers laid on the table

## POINT OF INFORMATION

### re RELEASE OF PERSONS ARRESTED IN CONNECTION WITH THE AGITATION FOR V STEEL PLANT AT VISAKHAPATNAM

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఉక్కు-ఫ్యాక్టరీ సమస్యమీద ఆందోళన జరిగినప్పుడు అనేకమందిని అరెస్టుచేశారు వాళ్ళను విడుదల చెయ్యాలని విశ్వనాథం గారు నేనుకూడా ఉక్కు-ఫాక్టరీ సమస్య కమిటీ తరఫున Chief Minister గారిని అడిగాము ఉద్యమం ఆగినతరువాత ఆలోచిస్తామని అన్నారు Examinationsకు

పోవలసిన పిల్లలనుకూడా జైళ్ళలో పెట్టారు Examinations కు వెళ్ళకుండా ఆపివేశారు ఉద్యమం ఆగిపోయినతరువాత విడుదల చేస్తామని చెప్పారు కనుక ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా విడుదల చెయ్యవలసిందిగా కోరుతున్నాను ఆ casesను withdraw చెయ్యవలసిందిగా కోరుతున్నాను

శ్రీ సి వి కె రావు — ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో చనిపోయినటువంటి వారి కుటుంబాలకు నష్టపరిహారం యివ్వడం సవ్యంగా వుంటుందని నేను భావిస్తున్నాను బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రి అయినారు ఆయన ప్రభుత్వాన్ని lead చేస్తున్నారు కొంత కరుణ చూపించడం బాగుంటుందని అనుకూలంగా సమాధానం యిస్తారని ఆశిస్తున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — అధ్యక్షా, యిదివరకే House లో మనవి చేశానని జ్ఞాపకం 198 case లో ఎన్నోవుంటే 22, 21 తప్ప అన్నీ withdraw చేశామన్న సంగతి తమకు తెలుసు అయితే ఏ కేసులు అయితే withdraw చెయ్యడానికి వీలులేనటువంటి Nature అసగా లూటింగు, ఆర్సను జరిపినటువంటి మాత్రమే మేము withdwraw చెయ్యలేదుగాని, మిగిలినవాటిల్లో చాలా భాగం withdraw చేశాము అని పత్రికల్లో వడ్డాయి ఇటువంటి కేసులను withdraw చెయ్యడం అంత బాగా లేదు శ్రీ సి వి కె రావుగారు చెప్పిన విషయమై తగు చర్య నేను తీసుకుంటానని మనవిచేస్తున్నాను

శ్రీ టి నాగిరెడ్డి — ముఖ్యమంత్రిగారు చెప్పారు కొన్ని violent activitiesకు సంబంధించినవి లూటీలకు సంబంధించినటువంటివితప్ప మిగతావి withdraw చేశాము అని చెప్పారు

Sri K Brahmananda Reddy — Every thing involved violence Violence అనేకాదు ఆర్సన్ లూటీలు జరిగినవిగాని

శ్రీ టి నాగిరెడ్డి — నేను వారి దృష్టికి ఒక విషయం తేదల్చుకున్నాను అప్పుడు జరిగినటువంటి ఉద్యమం కారణాలు ఎన్నో వున్నాయి వాటితో కొన్ని ఇలాంటివి జరిగాయి జరగలేదు అని అనుకోను ఇంతకుముందే చెప్పాను దీనిలో పొరపాట్లు ప్రభుత్వంవైపునుంచి కూడా వుండవచ్చు వున్నాయని మా అభిప్రాయం ఎన్నికలు అయిపోయినాయి-కొత్త ప్రభుత్వంతో ప్రారంభం చేస్తున్నాం పాత ప్రభుత్వమే అధికారంలోకి వచ్చినా కొత్త ప్రభుత్వం గానే భావిస్తున్నాం దేశం మొత్తంమీద వున్నటువంటి యితర రాష్ట్రాలలో దాదాపు ఇలాంటి casesను with draw చేసి నూతన సుహృద్భావం కల్పించడానికి చూస్తున్నాము ఈ సందర్భంలో నేను మిమ్మలను కోరేది ఆలోచించి, ఎట్లాగో ఎన్నికలు అయినాయి, కొత్త ప్రభుత్వం వచ్చింది We are in the midst of the functioning of New Assembly ఈ సందర్భంలో తప్పనిసరిగా సుహృద్భావంతో ఆలోచించి Chief Minister గారు ఆ cases అన్నింటిని with draw చేసి వాతావరణాన్ని చల్లబరచడానికి - ఇప్పటికె చల్లబడిందనుకోండి కొంతమంది

విద్యార్థులను Examinations కు వెళ్ళనియ్యకుండా జైళ్ళలోపెట్టి, కేసులు పెట్టారు ఉద్యమం ఎన్నో రకాలుగా జరిగింది బాధ్యులు ఎవరు అన్న విషయం మనం చర్చించవలసిన అవసరంలేదు సుహృద్భావంతో ఆలోచించాలని నేను కోరుతున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —మొట్టమొదట withdraw చేసే ఆలోచన జరిగినప్పుడు పోలీసును, Chief Secretary ని మొదలైనటువంటి వారిని ప్రతి case విషయంలోను Nature of the case ను బట్టి ఆలోచించి సాధ్యమైనంతవరకు విద్యార్థులను మినహాయింపు చేసే ప్రయత్నం జరిగింది కాని కొన్నికొన్ని పెద్ద పెద్ద వాటిల్లో ఇతరులు విద్యార్థులు కలిసి యిరుకున్నటువంటి cases వున్నాయి అటువంటి విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి sympathy చూపించవలసిన అవసరం వుంది అటువంటి cases తప్ప ఈ withdraw చేసిన cases లో కూడా కొన్ని strict గా నేను చూపేటటువంటి లెక్కలు వారిపైన ప్రత్యేకమైనటువంటి sympathetic gesture తీసుకోకపోవడం జరిగిందని మనవి చేస్తున్నాను

శ్రీ ఎ మాధవరావు (నెల్లూరు) —కొన్ని కేసులు యింకా pending లో వున్నాయి వాటిని గురించి ఏమైన ఆలోచించారా చెప్పగలరా ?

Sri K Brahmananda Reddy —Notice

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఆంధ్రదేశంలో వచ్చినటువంటి ఒక political movement details కు పోవడం మా ఉద్దేశ్యం కాదు Political decision తీసుకొని amnesty యిస్తే బాగుంటుందని దాన్ని ఆలోచించాలని కోరుతున్నాను

శ్రీ ఎస్ వేమయ్య (సర్వేపల్లి) —Nature ను బట్టి మేము చేశామని చెప్పారు మళ్ళీ ఒకసారి రెవ్యూచేసి వారు తీసివేయ తగినటువంటి cases అంటే తీసివేయ తగినటువంటివి అన్నీ వున్నాయన్న మాట-నాకురెండుమూడు cases, ఈమధ్యన వాళ్ళు నన్ను కలవడానికి వచ్చారు యింకా material పంపించమని అడిగాను తీసివెయ్యడానికి తగినటువంటి cases కూడా యింకా ఏటికిఘాటికి, స్వభావాన్ని బట్టి withdraw చేస్తున్నారు రెవ్యూ చేయవలసిన అవసరంవుంది Instructions యిచ్చారు కాని డ్రాగన్ అవుతున్నాయి విద్యార్థులకు వారి చదువులు భంగం కాకుండ తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) —అధ్యక్షా V Steel Plant ఉద్యమంలో పాల్గొన్నారు అంటే అది నిజంగా దేశంయొక్క మంచికొరకే పాల్గొన్నారు 5th Steel Plant వచ్చినట్లయితే కొంత employment దొరుకుతుందని పాల్గొన్న వారు కాబట్టి students ఎవరైతే వున్నారో వారి studies పాడౌతున్నాయి కాబట్టి Chief Minister గారు చెప్పినట్లుగా 100 కు పైగా cases ను withdraw చేశామన్నారు మిగిలినవి కూడా withdraw చేసుకొంటే బాగుంటుందని నేను అనుకుంటున్నాను

## VOTE ON ACCOUNT (BUDGET) FOR THE YEAR 1967–68

శ్రీ జి బి అప్పారావు (వాం) — అధ్యక్షా' ముఖ్యమంత్రిగారు బడ్జెటు ప్రతిపాదన చేస్తూ చాలా convincing గా మాట్లాడారు వారు తమ conclusion లో చక్కటి appeal కూడా చేశారు స్వపక్షం అయినా ప్రతిపక్షం అయినా చక్కటి, సమగ్రమైన సూచనలు యివ్వాలని చెప్పారు ఈ విషయంలో వారిని ప్రశంసించక తప్పదు స్వపక్షం, ప్రతిపక్షం అనే భేదం లేకుండా కొంతవరకైనా ఆ సలహాలను ఆమోదిస్తారని ఆశిస్తున్నాను

ఇకపోతే—ఈ ప్రభుత్వం దేనికి ? అన్న విషయం ముందుగా తెలుసుకోవాలి ప్రభుత్వం తాలూకు ఆర్థిక విధానంలో ప్రధానమైన సిద్ధాంతాలు రెండు వున్నాయి (1) దుబారాను తగ్గించుకోవడం, (2) ఆర్థిక స్తోమతు పెంపుచేసుకోవడం ఆర్థిక స్తోమతును పెంపుచేసుకోవడం ఎట్లా అన్నది ఒక సమస్య ప్రజలకు ఏ రకమైన బాధ కలుగకుండా, ప్రభుత్వం తమను బాధిస్తోంది అనీ, కష్టాన్ని నష్టాన్ని కలుగజేస్తోంది అనే భావాలు ప్రజలలో కలుగకుండా డబ్బురాబట్టే విధానాన్ని ప్రభుత్వం పరిశోధించాలి, ప్రభుత్వం ఆర్థిక రంగంలో పెరిగిన అత్యధికమైన దుబారాను అరికట్టడానికి అన్వేషణ జరగాలి ప్రజల నిత్యజీవితంలో ఏ విధమైన నష్టంగాని, కష్టంగాని యితరుల వల్ల కలుగకుండా చేసే బాధ్యత ప్రభుత్వానికి వుంది అట్లా చేసినదే ఉత్తమోత్తమమైన ప్రభుత్వం ప్రజాజీవితంలో ఒకరినొకరు విధానాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కృషి చేయాలి ప్రజల ఆర్థిక, సాంఘిక నైతిక శక్తులను పెంపుచేసే మార్గాలను అన్వేషించడమే ప్రభుత్వం తాలూకు ప్రధమ కర్తవ్యం అంతేగాని వ్యాపార రంగంలోనూ, ఇతర దివాళాకోరు రంగాలలోనూ ప్రభుత్వం ప్రవేశించడం పొరపాటు మొన్న బ్రహ్మానందరెడ్డి గారు గవర్నరు ప్రసంగం సందర్భంలో యిచ్చిన స్టేటుమెంటు విన్న తరువాత వారికికూడా చాలా బాధాయుతంగా వున్నట్లు నేను భావించాను వారు చాలా సౌమ్యంగా హృదయ విదారకంగా మాట్లాడినారని నేనూహిస్తున్నాను దేశంలో ఈనాడు వున్న దివాళాకోరు తనానికి, ప్రజలమీద విపరీతమైన పన్నులభారం వేస్తున్నందుకూ వారికి కూడా బాధగానే వున్నట్లు నేను అర్థంచేసుకున్నాను కాని దానికి తగిన అన్వేషణమాత్రం జరుగలేదు అది ఒక్కటే ప్రభుత్వం చేస్తున్న పొరపాటు ఈ ప్లానింగుఅనేది దివాళాకు దారి తీసిందని అంతా ఒప్పుకోక తప్పదు అటు ప్రభుత్వ పక్షంవారుగాని యిటు ప్రతిపక్షం వారుగాని, ప్రజలుగాని అనుకునేది—ప్రభుత్వం యొక్క ప్లానింగు విధానం కాన్సర్ వ్యాధిగా పరిణమించింది—అని ఈ సందర్భంలో మన ప్రాచీన సాంప్రదాయం ఒకటి తమ దృష్టికి తీసుకువస్తున్నాను మానవుడికి తండ్రి, గురువు, ప్రభువు-ఈ ముగ్గురూ పితృసమానులని విజ్ఞులు చెబుతారు ఈ శరీరాన్ని యిచ్చిన తండ్రి, జ్ఞానాన్ని ప్రసాదించిన గురువు, రక్షణ కలుగజేసిన ప్రభువు—వీరు ముగ్గురూ పితృ సమానులని చెబుతారు అదే సందర్భంలో మరొక విషయం కూడా చెప్పారు— "ఋణకారీ పితా శత్రుః'' అని అప్పులపాలు చేసిన తండ్రి శత్రువు అదేవిధంగా దేశాన్ని అప్పులపాలు చేసిన ప్రభువుకూడా ఒక శత్రువే ఈ ప్రభుత్వం తన మూడు ప్రణాళికలలోనూ మనకు సాధించి యిచ్చిన ప్రగతి ఏమిటని చూసుకుంటే-ఒకటి— అధిక పన్నులభారం, రెండు—రాజ్యాంగ చట్టంలో 17వ సవరణ, మూడు —సహకార

ఉద్యమం ఈ మూడూ తీసుకువచ్చి పెట్టింది ఈ మూడింటివల్లా కాంగ్రెసుకు వచ్చిన ఫలితం - 8 రాష్ట్రాలలో కాంగ్రెసుకు స్వస్తి జరగడం అయినా తనవల్ల దేశంలో ప్రతిబంధకశక్తులు ఉత్పన్నం అవుతున్నాయన్న సంగతి కాంగ్రెసు గుర్తించక పోవడం గమనార్హం ప్రభుత్వం ఈ రకంగా దారి తీస్తున్నప్పుడు ప్రజలు ఒకటి వూహిస్తున్నారు "జారా హసంతి తనయాన్, ఉపలాలయాంతామ్" అని ఒక కవి చెప్పాడు, కొడుకును తండ్రి ముద్దులాడుతున్నప్పుడు, అతని పుట్టుక రహస్యం తెలిసిన జారస్త్రీ అయిన తల్లి నవ్వుతూవుంటుంది అదే రకంగా ఈ ప్రభుత్వం తాను తన విధానాలవల్ల దేశాన్ని ఎక్కడకు తీసుకుపోతున్నాము అని ఒక్కసారైనా వెనక్కు తిరిగి చూసుకోకుండా పరిపాలన సాగిస్తూవుంటే వెనకనుంచి ప్రజలు నవ్వుతున్నారు ప్రజలుకూడా ఒక బడ్జెటు వేసుకున్నారు తాము అనుభవిస్తున్న కష్టనష్టాల తాలూకు బడ్జెటును ప్రజలు వేసుకున్నారు ప్రభుత్వం తరుగుబడ్జెటు వేసుకుంటే ప్రజలు మిగులుబడ్జెటు వేసుకున్నారు దాన్ని తమదృష్టికి తీసుకువస్తాను ఈప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మించడంవల్ల వచ్చినలాభం కంటే నిర్మించినవి కూలి పోయినందువల్ల వచ్చిన ప్రాణనష్టం, ఆస్తినష్టంఎక్కువ కృత్రిమ ఎరువులవల్లవచ్చిన అధికోత్పత్తి కంటే బ్లాకుమార్కెట్టులో ఖర్చవుతున్న డబ్బుఎక్కువ, అనాదులకు దొరికే రక్షణకంటే, అవినీతిపరులకు దొరికే రక్షణ ఎక్కువ మందులు యివ్వగలిగిన డాక్టర్ల కంటే మందులు లేక చచ్చిపోయిన రోగులు ఎక్కువ, విదేశాలకు వెళ్లే విద్యార్థులకంటే పోలీసు కాల్పులకు గురి అయ్యే విద్యార్థులు ఎక్కువ, ప్రభుత్వం వల్ల అనుభవించే సుఖం కంటే ప్రభుత్వ విధానాలవల్ల అనుభవించే కష్టం ఎక్కువ, ప్రభుత్వంలో పని చేసే శాఖాధిపతుల కంటే, ప్రభుత్వ శాసనాలూ, ఉత్తరువులూ చెల్లనేరవని న్యాయస్థానాలు యిచ్చే తీర్పులు ఎక్కువ, ప్రభుత్వం ఒక శాసనం చేయుటకు అయ్యే ఖర్చు కంటే చేసిన శాసనాన్ని క్రమవిరుద్ధం కాదని ఋజువు పరచుకొనడానికి కోర్టుల్లో అయ్యే ఖర్చులు ఎక్కువ

దేశంలోవున్న ప్రభుత్వం తాలూకు ఆస్తులకంటే అప్పులు ఎక్కువ ప్రజా పక్షంగా అయ్యే ఖర్చుకన్న పార్టీ పక్షంగావచ్చే అదాయం ఎక్కువ ఇంగ్లీషు ప్రభుత్వ హయాం కంటె కాంగ్రెసు ప్రభుత్వ హయాములో కాల్చిన తూటాల సంఖ్య. మరణించిన వ్యక్తుల సంఖ్య, ఉపయోగించబడిన gas బాంబుల సంఖ్య, ప్రయోగించబడిన లాటీల సంఖ్య, నిర్మాణాత్మకంగా అయ్యే ఖర్చు కన్నా నిర్మూలనాయుతంగా అయ్యే ఖర్చు ఎక్కువ దేశంలో వున్న విలువైన రూపాయలకంటె విలువ తక్కువ రూపాయల సంఖ్య ఎక్కువ ఈ విధంగా కాంగ్రెసు రథం నడచిపోతున్నది దీని పర్యవసానంగా మనకు కృత్రిమ పరిపాలన తయారైంది ఈ కృత్రిమ పరిపాలనలో మనం అనుభవించేది కృత్రిమ ఎరువులు ప్రభుత్వం పరిశీలించవలసిన విషయాలు చాలా వున్నాయి ప్రజలు చేయవలసిన పనులు వేరు ప్రభుత్వం చేయవలసిన పనులు వేరు ప్రజలు చేయవలసిన పనులు మీద ప్రభుత్వము encroach అవుతున్నది దాని మూలంగా ప్రభుత్వము దివాలా తీస్తున్నది ప్రజలు పెట్టుకోవలసిన పెట్టుబడులు ప్రభుత్వము పెట్టుకోవడం మూలంగా లోటు budget వచ్చింది ఈ రకంగా ప్రభుత్వాన్ని ఊహించుకోవడం దురూహ్యం, యిప్పుడూ మనం అనుభవిస్తున్నటువంటిది కృత్రిమ రాజ్యం, ఈ కృత్రిమ రాజ్యంలో కృత్రిమ ఎరువులను పరిశోధించింది ప్రభు

త్వము ఈ ఎరువులవల్ల మానవుని నిత్య జీవితంలో ఒక రకమైనటువంటి ప్రతిబంధకాన్ని, ఒక రకమైనటువంటి అనారోగ్యాన్ని ఒక రకమైనటువంటి impotency develop చేసింది లేదంటే కేవలం పెట్టుబడిదారులను పోషించేదానికి యివి పెట్టించినారన్న విషయం ఈనాడు ఒక సమస్యగా వుంది యిది పూరికినే చెప్పిండికాదు కాంగ్రెసు ఆర్థిక వేత్త అయిన శ్రీ జె సి కుమారప్పగారు ఒక పుస్తకము వ్రాశారు ఈ కృత్రిమ ఎరువులను వాడినందువల్ల ఆహారంలో impotency develop అవుతుందని, భూమి నిస్సారం అవుతుందని, దానివల్ల పశువులకు మనుష్యులకు కృత్రిమ జబ్బులను తీసుకువచ్చి పెడుతుందని ఆయన వ్రాశారు అదేవిధంగా ప్రభుత్వం ఈనాడు కృత్రిమ తత్వాన్ని కనిపెట్టింది అది ఈ సంతాన నిరోధక వ్యవహారం, loop system ఈ loop system ను గురించి తమకు ఒక విషయం మనవిచేయాలి దేశంలో వ్యక్తులు ఉద్భవించినప్పుడు ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క శక్తిని, ఒక్కొక్క విషయాన్ని పరిశోధిస్తారు మహాత్మాగాంధీగారు అహింసా సిద్ధాంతాన్ని పరిశోధించారు శివి చక్రవర్తి త్యాగాన్ని పరిశోధించారు హరిశ్చంద్రుడు సత్యాన్ని రాముడు నీతిని అశోకుడు ధర్మాన్ని ఈ రకంగా అనేకమైన మహనీయులు ఒక్కొక్క శక్తిని పరిశోధించి దేశానికి అందించారు ఈ వేళ మన కాంగ్రెసు తన 20 ఎంవత్సరాల హయాములో వారు పరిశోధించిన వాటిలో ప్రధానమైనది loop system తరువాత ఈ కాంగ్రెసు కృత్రిమ పరిపాలనలో మనకు వచ్చింది కృత్రిమ ఎరువులు, కృత్రిమ వ్యవసాయం కృత్రిమ పశుగణం, కృత్రిమ సంతానోత్పత్తి, కృత్రిమ సంతాన నిరోధకశక్తి, కృత్రిమ ఆహారం, కృత్రిమ విహారం, కృత్రిమ రాజకీయం, కృత్రిమ బంగారం యివి కాంగ్రెసు హయాంలో ప్రజలకు ప్రసాదించిన మహత్తరమైన వ్యవహారాలు, ప్రజలు పెట్టుకునేటటువంటి పెట్టుబడుల్లో ప్రభుత్వం ఎప్పుడయితే encroach అయ్యిందో దాని మూలంగా ఈ రోజున లోటు budget వచ్చింది ఉదాహరణకు ఒకటి, రెండు తమ దృష్టికి తీసుకువస్తాను R T C మిద కొన్ని కోట్ల రూపాయలు పెట్టారు అది ప్రజలు పెట్టుకోవలసిన డబ్బుగదా, అది ప్రభుత్వం పెట్టుకోవలసి వచ్చేటప్పటికి నష్టం వచ్చింది అది ఎవరి ప్రత్యర్థం పెట్టారో తెలియదు అందులో లాభనష్టాలు దేవుడికే తెలియాలి సిరామిక్ ఫ్యాక్టరీ గూడూరులో పెట్టారు దానివల్ల 1 లక్ష 46 వేల 272 రూపాయలు నష్టం వచ్చింది, అది ప్రభుత్వం పెట్టుకోవలసిన పనిఏమి వచ్చింది, అది ప్రజలు చేసుకోలేరా, Glass factory గూడూరులో పెట్టారు యిందులో 80,864 రూపాయలు నష్టం వచ్చింది ఈ రకంగా రాష్ట్రం మొత్తంమీద ఎన్నో పెట్టారు ఖాదీ బోర్డు దేనికి మంత్రుల స్థాయిలో ఓడిపోయిన వారికని చాలామంది ఊహిస్తున్నారు Electricity Board కూడా ఆ రకమైన పెద్దలకేగదా, దేవస్థానం బోర్డు దేనికి అది నిజంగా దేవస్థానాల తాలూకు అభివృద్ధికే అయితే దేవస్థానమంత్రి చేసే పని ఏమిటి? ఈ రకంగా ఎంతో దుబారా జరుగుతున్నది దీన్ని ఒక్క ముఖ్యమంత్రిగారి భుజస్కందాలమీద పెడితే ప్రయోజనం లేదు, యిది సాంప్రదాయ సిద్ధంగా వస్తున్నది దీనికి ముఖ్యమంత్రి వ్యతిరేకమని తాను ఎంతమాత్రం జవాబుదారు కాదని నాకు తెలుసు, అయినా ఈ చక్రంలోంచి తప్పుకునే అవకాశం మాత్రం లేకుండా పోతున్నది, దీనికి సరియైనటువంటి పరిశోధన జరపాలని, సలహాలు కావాలని ముఖ్యమంత్రిగారు పదే పదే విన్నవించారు తరువాత అనేకమైనటువంటి departments ల్లో ప్రభుత్వం పెట్టినటువంటి పెట్టుబడులు

అన్నీ కూడా Synthetic method లో కాంగ్రెసు office కు చేరుకుంటున్నాయి, యిది కొంత ఆశ్చర్యంగా వున్నప్పటికి కొంతవరకు అంగీకరించక తప్పదు ప్రజల తాలూకు ఉద్దేశం అది ఒకటి రెండు ఉదాహరణలు తమదృష్టికి తీసుకువస్తాను ఈ మధ్యనే ఎన్నికలుజరిగాయి గవర్నరు ప్రసంగం అయితేనేమి, సభ్యుల విమర్శ అయితేనేమి 2,3 రోజులు విన్నారు, ఎన్నికలు చాలా ధర్మంగా, సక్రమంగా, న్యాయంగా జరిగాయని ప్రభుత్వపక్షం యే రకమైనటువంటి అధికార దుర్వినియోగం జరుపలేదని ప్రభుత్వ పక్షం అయితేనేమి, గవర్నరుగారి ప్రసంగం అయితేనేమి తెలియపరిచాయి దుగారా కారణం ఏమిటి ? దుబారాను ప్రభుత్వం కూడా అంగీకరించినది అంగీకరించిన తరువాత దాన్ని గురించి సరియైన చర్య తీసుకోకుండా పోతున్నది అన్న విషయాన్ని ఆలోచిస్తే అందులో రహస్యం బయటపడుతుంది నిన్ననో, మొన్ననో శ్రీమతి కస్తూరిగారు ఈశ్వరీబాయిగారు prohibition గురించి మాట్లాడారు శ్రీమతి అనసూయమ్మగారు కూడా చక్కని సలహా యిచ్చారు దాన్ని ఎందుకు పాటించ కూడదు, పాటించాలంటే ఒక ప్రతిబంధకం వుంది అది ఏమిటంటే ఈ ఎన్నికల సందర్భంలో 4-2-67 వ తేదిన Deputy Commissioner of Prohibition గారు తంతుద్వారా A P O ల అందరిని రప్పించి చిన్న Station కు 1,000 రూపాయల చొప్పున పెద్ద Station కు అయితే 2,000 రూపాయల చొప్పున రాజమండ్రిలో వసూలు చేసింది ఎన్ని లక్షలు అని అడుగుతున్నాను నాగార్జునాసాగర్ ప్రాజెక్టు నుంచి చెక్కుల రూపంగా, ధన రూపంగా అయోధ్య, సయోధ్యలకు అందించింది ఎన్ని లక్షలని అడుగుతున్నాను సీలేరు ప్రాజెక్టు నుంచి అందించింది ఎన్ని వేలు విశాఖపట్టణం జిల్లాలో Transport Department నుంచి వసూలు చేసింది ఎన్ని వేలు, యిది ప్రజల దృష్టిలో చాలా అసహ్యంగా కన్పిస్తుంది ప్రభుత్వం చాలా హుందాతనంగా, గౌరవ ప్రతిపత్తుతో ఉదారంగా వుండాలని అనే వాళ్ళలో నేను ఒకణ్ణి ప్రభుత్వంద్వారా యేరకమైనటువంటి కళంకాన్నీ కూడా నేను సహించడం కష్టంగా వుంటుంది ప్రభుత్వంలో ప్రభుత్వ యంత్రాంగంలో, పరిపాలనలో నేను కూడా ఒక భాగస్వామినే కాబట్టి నేను ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను ప్రభుత్వం ఎప్పుడూ కూడా చాలా పకడబందిగా, వున్నతంగా, ఉత్తమోత్తంగా వుండాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను నిజంగా ముఖ్యమంత్రిగారు యిట్లాంటి విషయాలు సహించరని నాకు తెలుసు ఆయన administration చాలా పకడబందిగా వుంటుంది కాని ఆయనకు తెలియకుండా చాలా వ్యవహారాలు జరిగిపోతున్నాయి యివన్నీ వారు చాలా జాగ్రత్తగా పరిశీలించాలి యింత విశాలమైన ఆంధ్రప్రదేశ్ లో ఏ మూల ఏమి జరుగుతున్నాదో తెలుసుకోవడం ఆయనకు కష్టం పాపం ఆయన తెలుసుకోలేదని ఈ అపవాదులు వారి మీద వేయడం నేను ఎంత మాత్రం సహించే విషయం కాదు, అయినప్పటికి ఆయన దృష్టిలో పెట్టుకొని యిటువంటి అవకతవకలు జరుగుతున్నప్పుడు తప్పనిసరిగా విచారించడం ఒక సమగ్రమైన పరిశీలన చేయడం వారికి చాలా గౌరవమని, మంచిదని మనవి చేస్తున్నాను ఇది వారి ప్రతిపత్తి, గౌరవానికి మంచిదని మనవిచేస్తున్నాను ఇంక, అధ్యక్షా: యీ Engineering Department లో చాలా ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్నాయి.ఒకప్పుడు చక్రవర్తి రాజగోపాలచారి, దీనిని Enemy No 1 అని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ :—కొత్తగా ప్రమాదపరిస్థితులు ఏమైనాఏర్పడిష్వంటే చెప్పండి

శ్రీ జి బి అప్పారావు :— యీ Engineering Department గురించి Revised Estimates, వాటికి హద్దు పద్దు లేకుండా వెళ్ళిపోతున్నాయి విపరీతమైన పరిస్థితులలో దీనిని తట్టుకోవడం తరువాత ప్రభుత్వము ఈ Revised Estimates లో కొన్ని విషయాలలో cent per cent వరకు కూడా పోవడం జరుగుతున్నది దీనిని అరికట్టడానికి ప్రభుత్వము కృషి చేయడం చాలా అవసరం మొట్టమొదట Engineering Department estimate చేసిన తరువాత revised estimate లో ఏదో 5 per cent, 10 per cent పెరగడం అంటే ఫరవాలేదుగాని, cent per cent వరకు కూడా పెంచడంలో న్యాయం ఏమిటో అర్థం కావడం లేదు యీ సందర్భంలో 1, 2 ఉదాహరణలు మీదృష్టికి తెస్తున్నాను అనుకొన్న time ప్రకారం projects పూర్తి కాకపోవడం, estimates revise చేసుకుంటూ పోతూ ఉండడం, దీని మూలంగా మనం దివాళా తీయడానికి, ఈ లోటు బడ్జెట్ ఏర్పడడం జరుగుతుందని మనవిచేస్తున్నాను నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో 93 కోట్లు నుంచి 105 కోట్లు పెంచినారు తుంగభద్ర ఎగువ కాలువ పూర్తిచేయడానికి 10 సంవత్సరాలు పట్టింది ఇంకా జరుగుతూనే ఉన్నది అనుకొన్న time ప్రకారంగా ఒకటీ జరగడం లేదు. డబ్బు లేదు అంటే అర్థం లేదు మరి దేనికి ఈ plan ఎందుకు plan మొట్టమొదట plan వేసుకొన్నప్పుడే. ఇన్ని సంవత్సరాలలో ఈ పనిని ఇన్ని కోట్లలో పూర్తిచేయాలని అనుకొనేదే Plan అంతేగాని, దేశాన్ని ఒక cancer లాగా తినివేసేది plan కాదు కించా ప్రాజెక్టు 26 లక్షలకు estimate చేశారు, 52 లక్షలకు పెంచారు తాండవా రిజర్వాయరు 100 per cent పెంచారు, వైరవాని తిప్ప ప్రాజెక్టు 75 per cent పెంచారు ఆదిలాబాద్ జిల్లాలో, కడం ప్రాజెక్టుయొక్క సుఖాన్ని ప్రజలు అనుభవించకముందే, దాని repairs కు గాను కోటి రూపాయలు ఖర్చుపెట్టారు నల్గొండ జిల్లాలో మూసీ ప్రాజెక్టు నాలుగు కోట్లతో పని పూర్తిఅయి అది బీటువారింది It needs repairs సంకలి బ్రిడ్జి open కాకముందే పడిపోయింది అదే రకంగా నాగార్జునసాగర్ Road Bridge గంగపాలు అయిపోయింది కాళహస్తి తాలూకాలో స్వర్ణముఖి ప్రాజెక్టు గంగపాలు అయిపోయింది, తిరుపతి General Hospital లో laboratories కట్టారు అవి కారుతున్నాయి శ్రీకాకుళం జిల్లాలో జిల్లాకోర్టు దయతో కట్టారు అదికూడా కారుతూంది ఈ విధమైన అవకతవకలు జరుగుతున్నాయి Engineering Department లో కనుక మనము ఇటువంటి వాటిని జాగ్రత్తగా అరికట్టగలిగాము అంటె, ఈ లోటుబడ్జెట్ అనే ప్రశ్నే ఉండదు తరువాత మన ప్రభుత్వానికి పేరుప్రతిష్టలు వస్తాయి తరువాత విశాఖపట్నంజిల్లాలో ఏ రకంగా దుబారాజరుగుతున్నదో 1,2 విషయాలు చెప్పదలచుకొన్నాను నరసీపట్నంలో అల్లూరి సీతారామరాజుగారి తాలూకు school ఒకటి కట్టారు దానికి estimate సుమారు 52 వేలు రూపాయలు అనుకొంటాను ఈ estimate ప్రకారంగా ఒక school building నిర్మించవలసిందిగా ఒక contractor ను నియమించారు దీని కోసం 9 ఎకరాలు చిల్లర site ఒకటి ఒకరి దగ్గరినుంచి తీసుకొన్నారు ఈ site కు డబ్బు ఇవ్వలేదు రెండవది, పైగా ఈ site గురించి పన్నులుకూడా కట్టుకొనే ఇటువంటి కర్మం వాళ్ళకు పట్టింది వాళ్ళు శిస్తులు చెల్లించుకొంటూనే ఉన్నారు

కాని ప్రభుత్వము దగ్గరనుంచి డబ్బు మాత్రం వాళ్ళకు చేరలేదు తరువాత, ఆ contractor ఆ building పని పూర్తి అయిపోయి ఆ building open చేయడం జరిగి 4 సంవత్సరములనుంచి అందులో school run చేస్తున్నప్పటికీ, ఆ contractor కు బిల్లు ఇవ్వకుండా పోవడం చాలా దురదృష్టకరమైన విషయము తరువాత దాని ప్రక్కనే, మరొకచోట అదే ఊరిలోనే Tribal School ఒకటి కట్టారు దానికి quarters కట్టారు ఈ quarters కు సుమారు 17 వేల రూపాయలు ప్రభుత్వము చెల్లించింది పునాదులు వేసి ఆ రకంగా 4 సంవత్సరాలు వదలివేయడం ఇట్లాంటి దుబారాలు అనేకం జరుగుతున్నాయి పెందుర్తి – సబ్బవరం రోడ్డులో ఉన్నటువంటి బ్రిడ్జి బహుశ అది కాంగ్రెసు ప్రభుత్వము అధికారంలోకి వచ్చినప్పుడు పోయి వుంటుందేమో ఇంతవరకు 8 రాష్ట్రాలలో కాంగ్రెసు పోయినప్పటికి కూడా ఇంతవరకు అది పూర్తికాలేదు ఈ విధమైనటువంటివి కొన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురాక తప్పదు ముఖ్యమంత్రిగారు తమ ఉపన్యాసములో మాట్లాడుతూ constructive సలహాలు కావాలని అన్నారు చాలా సంతోషము. వారు ఎంతో బాధపడి అని ఉంటారు ఆమాట అందుచేత చాలామంది సభ్యులు చాలా సలహాలు చెప్పినారు నేనుకూడా కొన్ని సలహాలు వారి దృష్టికి తెస్తున్నాను ఆదాయం వచ్చేటటువంటి దేవస్థానాలు ఎన్నో ఉన్నాయి మన దేశంలో ఇందులో కొన్ని మాత్రం ప్రభుత్వం అధీనంలో ఉన్నాయి. మిగతావి వదలి పెట్టారు అవి ఎందుకు వదలిపెట్టారని అడుగుతున్నాను కనుక, ఆదాయం వచ్చే అన్ని దేవస్థానాలు ప్రభుత్వము యొక్క అధీనంలోకి రావాలి రాష్ట్ర వ్యాప్తంగా గల bus routes ను నేలము వేయాలి దీనివల్ల కొన్నికోట్లు రూపాయలు డబ్బు వస్తుంది ప్రజలు పెట్టుకునే పెట్టుబడులనుంచి ప్రభుత్వము విరమించుకోవాలి వ్యాపార రంగంనుంచి ప్రభుత్వము తక్షణమే తొలగిపోవాలి ఆ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలి దుబారా అవుతున్న కొన్ని కోట్లు రూపాయలు, దీనిని అరికట్టేదానికి ఒక Judicial Committee ని వేసి పరిశోధన జరిపించాలి దీనికి ఒక బిల్లు కూడా అవసరం, పంచాయితీ రాజ్ లో జరుగుతున్న అరాచక అవినీతి, అత్యధిక దుబారాలాను అరికట్టే దానికి అత్యవసరమైన మార్పులను సత్వరమే జరిపించాలి నాటకాలు, సినిమాలు, నృత్యాలు, మొదలైన వినోదాలమీద ఎక్కువ పన్ను పెంచడం కూడా మంచిది. ప్రభుత్వానికి రావలసిన సమస్తమైన పన్నులు, అప్పులు, బకాయీలు పకట్బందిగా వసూలుచేయాలి దీనికోసం రివిన్యూబోర్డు వగైరా కార్యాలయాలను రద్దుపరచి, అటువంటి అనవసరపు అదనపు సిబ్బందిని దీనిలోకి వినియోగించినట్లయితే ఇంకా ఎక్కువ డబ్బు ప్రభుత్వానికి రావడానికి అవకాశం ఉంటుంది ఉదాహరణకు Excise Department లో బహుశా మన ఎం ఆర్ అప్పారావుగారు మంత్రిగా ఉన్నప్పుడు యిదివరకు ఒక G O pass చేసివున్నారు సుమారు 1,400, 1 500 మంది పనిలేకుండా జీతాలు తీసుకొంటున్నారు కాని, దానిని మరల withdraw చేసుకొన్నారు. Withdraw చేసుకొన్న తరువాత, వారికి వేరేపని అయినా చెప్పలేదు వారికి జీతాలు ఇచ్చుకోవడం తప్పలేదు ఈ రకంగా అవసరం లేనటువంటి సిబ్బంది ఉంటున్నారు అంతేకాకుండా, ఈ 20 జిల్లాలలో ఉన్నటువంటి ఒక్కొక్క Dt Prohibition Officer కు 2 vehicles ఇచ్చి ఉన్నారు ఈ రెండు vehicles కూడా ఒక మూల పడేసివున్నారు దీనికి అనవసరమైన పెట్టుబడి చాలావరకు ప్రభుత్వానికి జరుగుతున్నది

ఇలాంటి విషయాలు సక్రమంగా తెలుసుకొని ఈరకంగా దుబారా ఎంతెంత పెరిగిపోతున్నదో దేశంలో ఇదంతా తెలుసుకోకుండా పోవడం చాలా దురదృష్టకరం ఈ దుబారాను అరికట్టవలసిన అవసరం ఉన్నది మన కస్తూరిదేవిగారు చెప్పినట్లు — ఈ House Surgeons గురించే ఆమె చాలా హృదయ విదారకంగా చెప్పారు-దాన్ని గురించి ముఖ్యమంత్రిగారు చాలా బాధపడుతూ ఈ House Surgeons తాలూకు కష్టాలను ఆలోచించినట్లయితే, దానికి కోటి రూపాయలు పై చిల్లర పెట్టవలసి యుంటుందని సెలవిచ్చారు కనుక ఆలాంటి దుబారాలను అరికట్టినట్లయితే, ఈ House Surgeons కు వినియోగించడమే కాకుండా మన తాలూకు ఈ లోటు బడ్జెటు కూడా లేకుండా పోతుంది తర్వాత ప్రొహిబిషన్ రద్దు చేయాలని ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని చాలా మంది చెప్పారు అయితే త్రాగించి డబ్బు వసూలు చేయడం సద్ధర్మంకాదని బాధ పడవచ్చును కాని యిది దేశవ్యాప్తిగా ఉన్నది ఇంకా త్రాగుడు పెరిగిందిగాని తరిగే అవకాశం కనబడుటలేదు ప్రొహిబిషన్ ప్రవేశపెటినందువల్ల ప్రభుత్వానికే indirect గా జుల్మానా పడింది, రావలసిన రాబడి లేకుండాపోయింది ఇప్పుడు చేనేత వస్త్రాలను దెబ్బకొట్టే మిల్లు వస్త్రాలపైన, విదేశవస్త్రాలపైన పన్ను పెంచడం మంచిది ధనవంతులు వాడే ప్రతి వస్తువుపైన పన్నులు పెంచి, పేదవారికి కావలసిన నిత్యావసర వస్తువుల మీద పన్నులు తొలగించడం మంచిది

రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో చెరువులు ఉన్నవి అది ఒక పెద్ద సమస్య, చేపలు వేలం వేయమని ప్రభుత్వం చెప్పింది తరువాత బంజరు భూములు, పోరంబోకులు ఎన్నెన్నోవున్నవి ఇట్లాంటివి ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకొని అనవసరంగా వున్నసిబ్బందిని అంతా యీ రకంగా పనులకు నియమిస్తే ఎక్కువ రెవెన్యూ ప్రభుత్వానికి వస్తుంది గ్రామాలలోవున్న చెరువులలో చేపలు వేలం వేసి పంచాయితీలకు వప్పజెప్పమని, చెప్పినా ఆడబ్బు అటు పంచాయితీలకు ముట్టుటలేదు ఇటు ప్రభుత్వానికి ముట్టుటలేదు మధ్యన గుటకాయస్వాహా అవుతోంది ఈ రకమైన ద్రవ్యాన్ని చేపట్టుకొనుట మంచిది

క్రయివేటు మార్కెట్లు చాలా వున్నవి వీటిని ప్రభుత్వం స్వాధినం చేసుకొంటె తద్వారా రెవెన్యూ పెంచుకొనుటకు అవకాశాలున్నవి ఒక కమిటీని వేసుకొని ఎట్లా రెవెన్యూను అధికంచేసుకొన వలెనో ఆలోచించాలి పన్నులభారం తగ్గించడానికి ఏవిధంగా అవకాశాలు కలుగజేయాలనేది ఆలోచించాలి మంచి ఆలోచనతో మంచి జాగ్రత్త అయినటువంటి కమిటీని వేసుకొని తద్వారా యీ రెవెన్యూ ఉద్యోగులను-అదనపు సిబ్బంది నంతటిని యీరకమైన వ్యవహారాలలో వినియేగించితే వచ్చేసంవత్సరం మిగులు బడ్జెటు ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను—ఒక విషయం ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు ప్రకాశం పంతులు కమిటీ రిపోర్టు అవలంబించి యుంటే ఏమి డబ్బు వస్తుందని చెప్పారు వ్యవసాయం మీద పన్ను చాలా అసందర్భమైనదేకాదు, చాలా అరాచకమైనదికూడా, ఎవరూ హర్షించడానికి వీలులేనిది ఒక విషయం మన మందరం గుర్తుంచుకోవాలి వ్యవసాయం అనేది ఉత్తమోత్తమమైన వృత్తి, అహింసా పూరితమైన, నిస్వార్థమైన, ఆధ్యాత్మికమైన వృత్తి ఒక వ్యవసాయం మాత్రమే మానవుడు దైవత్వాన్ని సంపాదించుకునేందుకు వ్యవసాయమే శరణ్యం

ఇట్లాంటి పవిత్రమైన వృత్తిని పడగొట్టడానికి ఎక్కువ పన్నుల భారంతో శృంగదీయడానికి కృషిచెయడం పొరపాటైన విషయం కేవలం చిన్న చిన్న రైతుల మీద పన్నులు ఉండటంవారికి చాలా కష్టతరమైన విషయం శ్రీ టి ప్రకాశం పంతులుగారు ప్రజా జీవితముతో నిత్యమూ సంబంధంవున్న మహానాయకులు అయినప్పటికి పది ఎకరాలలోపు భూమివున్న వారికి పన్ను తొలగించాలని వారు సంకల్పించుకొన్నారు ఈ విషయం నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడు దానివల్ల రెవెన్యూ తక్కువ వస్తుందని మనవిచేశాను అయితే లోగడ శ్రీ వల్లభాయి పటేలుగారు బార్డోలీ ఉద్యమం సందర్భములో ప్రభుత్వాన్ని అప్పటి ఇంగ్లీష్ గాని ప్రభుత్వాన్నిగాని ఉద్దేశిస్తూ చెప్పిన మాటలు భారత దేశంలోని రైతులు తమంత తాము స్వయం కృషితో నీటిని బావులనుంచి తీసుకొని భూమిని సేద్యం చేసుకొనే రైతులమీద పన్ను వేయుటకు ఏవిధంగానూ అధికారం లేదని అన్నారు తమంత తాము వ్యవసాయం చేసుకుంటూ తమ తాలూకు కుటుంబాన్ని పోషించుకుంటూ మిగిలిన ధాన్యాన్ని దేశానికి అందించే కర్షకులమీద పన్నులు తొలగించడం చాలా ఉత్తమోత్తమమైన పని ఇది బ్రహ్మానందరెడ్డిగారు గమనిస్తారని మనవి చేస్తున్నాను తరువాత రెవెన్యూను ప్రజానురంజకంగా ఉండేట్లు వసూలు చేయాలి పన్నులు చెల్లిస్తున్నట్లు ప్రజలు గుర్తించకూడదు ప్రజలను కష్టపెట్టకుండ ప్రభుత్వం తమ కోశాగారాన్ని నింపుకొనడం ఉత్తమ ప్రభుత్వ లక్ష్యము

భూములు హరిజనులకు పంచుతామన్నారు ఇది చాలా గలాట అయిన వ్యవహారం శృంగవరపుకోట తాలూకాలో వసంత గ్రామంలో హరిజనులకు భూములు యిస్తామని చెప్పి 15, 20 సంవత్సరాలు అవుతోంది అప్పటినుంచి వారు బాధపడుతున్నారు వారికి పట్టాలు యిచ్చినా ఆ పట్టా భూమిని స్వాధీనపరచుకొనుటకు వారికి ఉన్నదానిని అమ్ముకునే గతిపట్టింది ఈనాడు భికార్లు, ఫకీర్లు అయినారు ఈ కాత్యం తొలగించకపోతే ప్రభుత్వం చెప్పే మాటలకు చేసే పనులకు సంబంధం లేకుండా పోతుంది మన దేశంలో అధికాహారోత్పత్తి చేయాలని మన ప్రభుతమె కాదు, అక్కడి ఢిల్లీ ప్రభుత్వంకూడ అది చాలా అవసరమని చెబులోంది దానికొరకు రైతుకు కావలసిన సర్వ సౌకర్యాలు కలుగజేయడం అవసరమని వారు చెబుతున్నారు ఈ సందర్భములో విశాఖపట్టణం జిల్లాలో జరిగిన అన్యాయం, అక్రమాన్ని గురించి ప్రభుత్వం దృష్టికి తెస్తాను 1937 లో శృంగవరపుకోట తాలూకాలో గంటికొండ ప్రాజెక్టు నిర్మాణంగురించి నేను తాలూకా కాంగ్రెసు ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు ప్రభుత్వం దృష్టికి తెచ్చాము 1939 లో నేను జిల్లా కాంగ్రెసు సెక్రెటరీగా ఉన్నప్పుడు అక్కడ జరిగిన పొలిటికల్ కాన్ఫరెన్సుకు బెజవాడ గోపాలరెడ్డిగారు వచ్చినప్పుడు, గంటికొండ ప్రాజక్టుగురించి పరిశీలించాలని తీర్మాన రూపంగా అందించాము 1947 సంవత్సరంలో నేను జిల్లా కాంగ్రెసు అధ్యక్షునిగా వచ్చిన తరువాత మళ్ళీ ఆ ప్రాజెక్టు పరిశీలనగురించి ఇర్రిగేషన్ కాన్ఫరెన్సులో చెప్పాము 47 సంవత్సరములోనే జవహర్‌లాల్ నెహ్రూగారు విశాఖపట్టణమునకు 'జలఉష' లాంచింగ్‌కు వచ్చినప్పుడు వారికికూడ మెమోరాండం అందించాము 1950 లో రాజేంద్రప్రసాద్‌గారు వచ్చినప్పుడు వారికి మెమోరాండం యిచ్చాము తరువాత మంత్రులకు గవర్నర్లుకు—శ్రీ త్రివేదిగారికి, శ్రీ ప్రకాశగారికికూడ చాలా

వరకు ఆ ప్రాజెక్టు ఆవశ్యకతగురించి తెలియపరిచాము — మెమోరాండములద్వారా అక్కడ యీ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే శృంగవరపుకోట, విజయనగరం, భీముని పట్నం తాలూకాలలో పంటలు ఎండి సస్యశ్యామలంగా ఉంటుందని ప్రభుత్వ దృష్టికి తెచ్చాము — మద్రాసు గవర్నమెంటులో ఉన్నప్పుడు పరిశోధన జరిగింది అక్కడ నుంచి వచ్చిన కరెస్పాండెన్సు ఉన్నది తరువాత అది ఎల్లా తారుమారు అయినదో తెలియదుగాని ఆ స్థలంలో గోస్తనీనది రిజర్వాయర్ స్కీము తయారు చేశారు దానివల్ల ప్రజలకు నష్టం తెచ్చిపెట్టారు ఈ విషయాన్ని కౌన్సిల్ సభ్యునిగా ఉండి నప్పుడు ప్రభుత్వం దృష్టికి తెచ్చాను ముఖ్యమంత్రిగారు శృంగవరపుకోట పంచాయితీ సమితికి వచ్చినప్పుడు వారికికూడ సన్మానరూపముగా మెమోరాండం దాఖలుచేశాము తరువాత ఏమీ గత్యంతరము లేక యిప్పుడు ప్రభుత్వానికి సూట్ నోటీసుకూడ యిచ్చుకోవలసిన అవసరం వచ్చింది అక్కడ గోస్తనీనదీ రిజర్వాయరు స్కీము నిర్మించిన తరువాత అక్కడి రైతులకు సుమారు 40 వేల ఎకరాలలో పంట నష్టం వచ్చింది ప్రభుత్వం ఎక్కడో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి వందల ఎకరాలు మాత్రమే సాగులోకి తెస్తున్నారు ఇక్కడ ప్రభుత్వంయొక్క దయా దాక్షిణ్యం, పెట్టుబడి డబ్బు అవసరంలేకుండా 40 వేల ఎకరాల భూమి సాగుఅవుతుంటే, యీ 40 వేల ఎకరాలకు ఒక పెద్ద ప్రతిబంధకం అయినటువంటి ప్రమాదాన్ని ప్రభుత్వం తెచ్చిపెట్టింది ఇది అక్కడి రైతులు సహించలేనటువంటి స్థితిలో ఉన్నారు ఏటి ప్రాంతంలో అనెక గ్రామాలు దానికి ఇరుప్రక్కలా ఉన్నవి ఈ గ్రామాలలో ఉన్న రైతులకు, పశువులకు త్రాగేదానికి నీరు లేకుండా ఉండే ప్రమాదపరిస్థితిని ప్రభుత్వం తెచ్చిపెట్టింది ఈ విషయం చాలాసార్లు నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చాను అయినా ప్రభుత్వం ఏమీ చర్య తీసుకొకపోవటంవల్ల తప్పనిసరిగా ప్రభుత్వానికి సూట్ నోటీసు ఇచ్చుకోవలసిన పరిస్థితి వచ్చింది రైతుల తాలుకు హక్కులను ఎంక్రోచ్ చేయకుండా ఉండటం ప్రభుత్వంయొక్క విద్యుక్త ధర్మము, 40 వేల ఎకరాలకు అవసరమైన నీరు వదలిపెట్టి సర్‌ప్లస్ వాటర్ మాత్రమే తీసుకువెడతామని ప్రభుత్వము అనటమే గాని — అది క్రియారూపంలో కనబడటం లెదు ఈ పంట నష్టంతోబాటు, రైతులకు త్రాగేదానికికూడ నీరు లేకుండా పోతున్నది ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకోవాలని మనవిచేస్తున్నాను

పంచాయితీరాజ్యంగురించి ఒక్క మాటలో చెప్పాలంటే — పంచాయితీరాజ్య మంటే ఎంచుకుతినే రాజ్యం అని ప్రజల ఉద్దేశ్యంలో ఉంది ఈ విషయం గురించి ప్రభుత్వం ఆలోచించకపోతే చాలా ప్రమాదమైన పరిస్థితి వస్తుంది ఈ పంచాయితీ రాజ్యంక్రింద 66–67 లో 34,73,62,700 రూపాయలు గవర్నమెంట్ ఇచ్చారు ఇందులో కనీసం 10 కోట్ల రూపాయలు అయినా దుబారా వ్యయం అవుతున్నదని నేను మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను ఈ పంచాయితీరాజ్యంలో అవసరమైన సిబ్బంది ఎంతో ఉంది 300 సమితులలో ప్రతి సమితికి జీపులు ఉన్నవి ఒక్కొక్క జీపుకు మరమ్మతుక్రింద నెలకు 500 రూపాయలు ఖర్చవుతున్నది ఈ రకంగా ఎంతో డబ్బు వ్యర్థమవుతున్నది ప్రభుత్వం హెచ్చుఆదాయం సంపాదించకపోతే పోయింది, కనీసం ఉన్న దుబారా ఖర్చులనైనా అరికట్టలేకపోతే — ఇది చాలా క్షమించరాని విషయమని మనవిచేస్తున్నాను ఈ సందర్భంలో ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి, కంట్రోల్సు, ఆహారసమస్య గురించి పత్రికలలో చూస్తున్నాము.

మంత్రుల ప్రసంగాలు వింటున్నాము మనది చాలా మిగులు రాష్ట్రమని, ఇతర రాష్ట్రాలకు ఇంత బిక్ష పెడుతున్నామని — సంతోషపడుతున్నాము కాని మన పరిస్థితి ఎట్లా ఉన్నదో ఊహించుకొంటే కష్టతరంగా ఉంటుంది మన రాష్ట్రంలో చాలా జిల్లాలలో యీ ఆహార సమస్య చాలా విపరీతంగా ఉంది ప్రభుత్వం కంట్రోల్సు ధైర్యంగా తొలగిస్తే — మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు — యీ ఆహార సమస్య పరిష్కారం, సానుకూలం అవుతుందని మనవి చేస్తున్నాను ప్రభుత్వంతో జరగవలసిన తక్షణ కార్యక్రమాలుగురించి కొన్ని సూచనలుచేసి సెలవుతీసుకొంటాను

ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్స్ — ఈ న్యాయ స్థానాలు నెలకొల్పటానికి ఒక బిల్లు ప్రవేశపెట్టటం అవసరం మంత్రుల ఆస్థులగురించి ముఖ్యమంత్రిగారు నిన్న ఇచ్చిన స్టేటుమెంటు చాలా హర్షనీయమైనది వారిని ఎంతగా ప్రశంసించాలో, ఏ రకంగా అభినందించాలో నాకు తెలియకుండా ఉంది వారు చూపిన ఉదారమైన భావానికి వారిని ప్రశంసిస్తున్నాను శాసన సభ్యులతో సహా—మంత్రుల ఆస్తులను గురించి—ముఖ్యమంత్రిగారు చెప్పిన ప్రకారం ఒకబిల్లు ప్రవేశపెట్టాలని వారికి మనవిచేస్తున్నాను నల్లగొండ మహబూబ్‌నగర్ జిల్లాలలోగల కరువు నివారణకు తక్షణమే ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నాను బడ్జెట్‌లోగాని గవర్నర్‌గారి ప్రసంగంలోగాని, శాశ్వత క్షామ నివారణకు ఏవిధమైన సూచనలు లేకపోవటం దురదృష్టకరమైన విషయము దీనినిగురించి సత్వరమే ఒక ప్రకటన జరగాలని కోరుతున్నాను ఫ్యాక్టరీలలో కొన్ని కేటగిరీస్‌కు కనీస వేతనాలు నిర్ణయించి చాలాకాలం అయింది ప్రస్తుతం ఉన్న ధరలనుబట్టి వాటిని రివైజ్‌చేయటం చాలా అవసరమని మనవి చేస్తున్నాను. హవుస్ సర్జన్స్ కోరికలు మన్నించడం సముచితము దానివల్ల మనకు చక్కని ఫలితం, ప్రతిఫలం ఉంటుంది ఎట్లాఅంటే — దీనివల్ల దేశంలో ఉన్న క్వాకరీ తొలగించటానికి తగిన అవకాశం ఉంటుంది ఈ క్వాకరీకూడ అరికట్టటం ప్రభుత్వంయొక్క కర్తవ్యం ఈ వైద్యవృత్తిలో నిపుణులైనవారిని ఎక్కువగా మనం ప్రోత్సహించి వారి శక్తిసామర్థ్యాలకు మనం తగిన అనురాగాన్ని చూపించి నట్లయితే తప్పనిసరిగా దేశంలోఉన్న క్వాకరీ పోతుందని మనవిచేస్తున్నాను ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్సులో ఒక అగ్నిమాపక దళం — ఫైర్ స్టేషను — పెట్టటం చాలా అవసరం పంచాయితీరాజ్‌లో రెవెన్యూబోర్డులో, ప్రొహిబిషన్ డిపార్టుమెంట్‌లో తీసివేసిన అదనపు సిబ్బందిని యీ రకంగా ఉపయోగించుకొనే అవకాశం ఉంటుంది ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో ఒక అగ్నిమాపకదళం లేకపోవటంవల్ల చాలా ప్రమాదకరమైన పరిస్థితులు వస్తున్నవి మొన్న ఫిబ్రవరి మధ్యవారంలో విజయ నగరం తాలూకాలో గొంకలాం, రాజీవ గ్రామాలలో అగ్ని ప్రమాదాలవల్ల విపరీతమైన నష్టం సంభవించింది అగ్నిప్రమాదంలో కొన్ని ప్రాణాలు పోయిన పరిస్థితివచ్చింది శృంగవరపుకోట తాలూకాలో వసంత అనే గ్రామంలో కొన్ని లక్షల రూపాయలు నష్టం వచ్చింది ఇందుకు సంబంధించి ప్రభుత్వంయొక్క సహాయం లేకపోవటంవల్ల ప్రజలు యీ విధంగా బాధలు పడుతున్నారు కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో అగ్నిమాపకదళం పెట్టటం చాలా ఉత్తమోత్తమమని నేను మనవిచేస్తున్నాను అదనపు శిస్తుగురించి నేను కొంతవరకు ఇదివరకే ప్రభుత్వ దృష్టికి తీసుకురావటం జరిగింది అనేక మంది సభ్యులుకూడ దానినిగురించి చెప్పారు. ప్రభుత్వం తక్షణమే అందుకు తగిన చర్యలు తీసుకొని, రైతులపట్ల ప్రభుత్వానికి

ఉదారత సద్భావం ఉన్నదన్న సంగతి రుజువు చేర్చటం చాలా అవసరమని మనవి చేస్తున్నాను ఒక న్యాయస్థానంలో మనకు ఒక తీర్పు వచ్చిన తర్వాత మళ్ళీ దానిని సుప్రీం కోర్టుకు తీసుకుపోవటమే ప్రభుత్వంచేసిన పొరపాటని చెబుతున్నాను ఇప్పటికైనా మించిపోయింది లేదు రైతులపట్ల ప్రజలపట్ల ప్రభుత్వానికి సద్భావం ఉన్నదని ప్రభుత్వం రుజువు చేసుకోవటం చాలా ఉచితమైన పని అని మనవిచేస్తూ, యీ విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు నా కృతజ్ఞతలు తెలియజేస్తూ నేను సెలవుతీసుకొంటున్నాను

శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి) —అధ్యక్షా మన ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన budget ప్రతిపాదనను ఒక తూరి తిలకించినట్లయితే ముఖ్యంగా ఒక విషయం స్పష్టంగా కనబడుతుంది ప్రభుత్వం ముఖ్యమైన రంగాలలో agriculture, electricity, irrigation వీటికి ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చినట్లు స్పష్టంగా కనబడు తున్నది అన్ని తరగతుల ప్రజల పురాభివృద్ధి దేశ పురోభివృద్ధి ఈ మూడు రంగాలలో సాధించే అభివృద్ధి పైనే ఆధారపడి ఉందని అందరికి తెలుసు అందుకని ప్రభుత్వం వీటిని లెక్కలోకి తీసుకొని ఎక్కువగా కేటాయింపులు చేయడం చాల గమనించదగిన విషయం మనకు ఉండే irrigation potential దృష్ట్యాగాని electricity అభివృద్ధి పరచుకొనే అవకాశాల దృష్ట్యాగాని ఎంతవేగంగా అభివృద్ధి పరచవలెనో ఆ విషయం ఆలోచించినప్పుడు ఈ కేటాయింపులు ఏమంత పెద్దవి అని చెప్పేదానికి వీలులేదు అయితే ప్రభుత్వ ఆదీనంలో ఉండే వనరులను దృష్టిలో పెట్టుకొని ఈ కేటాయింపులు చేసినారు అది అభినందించవలసిన విషయమే ముఖ్యంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయం ఆలోచించి షుమారు 13,14 సంవత్సరాలు అయి ప్రారంభించి యిప్పటికి కూడ ఈ పని తీరు ఒక కొలిక్కి రాలేదంటే చాల చింతించవలసిన విషయం వనరులు తక్కువ అని కేటాయింపులు తక్కువ చేసుకోవడం 10 సంవత్సరాలు చేయవలసిన పనిని 20 సంవత్సరాలకు పొడిగించు కోవడం దీనివల్ల ఆశించిన ప్రయోజనం తొందరగా రాక పోవడం దానివల్ల ఆర్థిక పరిస్థితి మరీ భీభత్సం కావడం జరుగుతోంది ఇప్పుడు యింకా ఈ ప్రాజెక్టు పని పూర్తి కావాలంటే దాని ఆయకట్టు అభివృద్ధిని లెక్కలోకి తీసుకోకుండా పని తీరును బట్టి చూస్తే ఏ అర్ధశతాబ్దమో పట్టేటట్లు కనబడుతున్నది అప్పటికి మన యిబ్బందులు ఎంత పెరిగి ఉంటాయో గమనించవలసియున్నది ఈ ప్రాజెక్టువల్ల అంచనాలు వేసుకొని ఆశించిన ఫలితాలను త్వరగా సంపాదించుకోక పోతే చాల యిబ్బందులు ఉంటాయనే విషయం అందరికి తెలుసు ఇంకో 20 సంవత్సరాలు పడితే మరొక 20 కోట్లు ఖర్చు అయి, జనాభా పెరుగుదల అయితే మన యిబ్బందులు యింకా ఎక్కువగా ఉంటాయని ప్రభుత్వ దృష్టికి తీసుకురాదలచుకున్నాను నాగార్జున ప్రాజెక్టు విషయం చాల విచారకరంగా ఉన్నది జాతీయ ప్రాజెక్టుగా తీసుకొని యింకా ఎక్కువ కేటాయింపులు చేసి అతిత్వరలోగా పూర్తి చేయవలెనని మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావలెనని కోరుతున్నాను పోచంపాడు ప్రాజెక్టుకు చాల తక్కువ కేటాయించారు అదియింకా ఎన్ని దినాలు పడుతుందో తెలియదు శ్రీశైలము అంతే రాయలసీమ ప్రాంతంలో ఉన్న High level canal విషయం చూస్తే చాల విచారకరంగా ఉంటుంది ఇది చాల బాధాకరమైన విషయం పూర్వం బాధ పడుతున్న ప్రజలను కనికరించి, అక్కడ ఉండే కష్టాలను గమనించి, గొప్ప

ఇంజనీరింగ్ శాస్త్రవేత్త మెకంజి దొరగారు ఈ ప్రాంతానికి ఎట్లా అయినా ఏదో ఒక సహాయం చెయవలెననే ఆదుర్దాలో ఎక్కడో పారుతున్న తుంగభద్రా నది జలాలను తీసుకువచ్చి పెన్నలో కలిపి అనంతపురం, కడప ప్రాంతాలను ఎప్పుడూ కరువు కాటకాలకు నిలయం అయిన ఈ ప్రాంతాలకు సహాయం చేయవలెననే ఆదుర్దాతో ఒక పథకాన్ని ఊహించి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే 50 60 సంవత్సరాలు నలిగి 48-49 లో కార్యరూపం దాల్చి ఈ ప్రొద్దుటికి కూడ పని సక్రమంగా పూర్తి కాలేదు అంటె చాల చింతించవలసిన విషయం 54 వ సంవత్సరంలో ప్రాజెక్టు పని పూర్తి అయి దిగువ కాలవకు నీళ్ళు ప్రవహిస్తున్నాయి ఎగువ కాలవ 59 సంవత్సరంలో start చెసినారు ఎగువ కాలవ పథకం అనేది చాల దురదృష్టకరమైన విషయం ముక్కలు ముక్కలు అయిపోయింది మనం ఊహించిన విధానం అంతా ముక్కలు ముక్కలు అయిపోయింది ఇప్పుడు మధ్య పెన్నార్ regulator దగ్గర ఆగిపోయింది ముఖ్యంగా గండికోట పులివెందల channels, కడప జిల్లాకు అవసరమైన ఈ రెండు ఎగువ కాలవ అంతర్భాగం అయినప్పటికీ వాటి విషయమై Budget లో ఎక్కడా కేటాయింపులు లేవు చాల విచారిస్తున్నానని ముఖ్య మంత్రిగారికి మనవి చేస్తున్నాను ఈ విషయమై ఎన్నో తీరుల ప్రభుత్వ దృష్టికి తెచ్చాము పులివెందల channel కు 51-52 లోనే పునాదిరాయి వేశారు ఆ పునాది రాయి ఏమి అయిందో తెలియదు అదే విధంగా రాజంపేట తాలూకాలో తోగరుపేట ప్రాజెక్టు వున్నది సమృద్ధిగా నీళ్ళు ఉన్నాయి కాని ఆ నీళ్ళన్నీ సముద్రానికి వెళ్ళిపోతున్నాయి ప్రజలు ఎంతో బాధ పడుతున్నారు దానికి కూడ పునాదిరాయి 61 సంవత్సరంలోనో ఎప్పుడో వేశారు దానిని కూడ యింతవరకు ఆలోచించకపోవడం చాల దురదృష్టకరమైన విషయము గండికోట, పులివెందల channels కు ఆమోద ముద్రవేసినారు అని మేము paper లలో చూశాము మన కేటాయింపులలో ఏమి కనబడలేదు 71 లక్షల రూపాయలు ఎగువ కాలవకు వేశారు అది మా గండికోట పులివెందల channels కే కేటాయించారు అని అనుకొనే దానికి వీలులేకుండా ఉన్నది ఇది చాల విచారకమైన విషయము ఈ పంచవర్ష ప్రణాళికలో మా కడప జిల్లా విషయం ఎక్కడా కనబడలేదు అందుకు నేను చాల విచారిస్తున్నాను ఇది యిట్లా ఉండగా శాశ్వతంగా ప్రతి సంవత్సరం కరువు దేవత విలయతాండవము చేసే ప్రదేశాలు కొన్ని అక్కడ ఉన్నాయని ప్రభుత్వానికి తెలుసు రాయచోటి తాలూకా, కదిరి తాలూకా, వాయల్పాడు తాలూకా, ఈ తాలూకాలో ఏ వసరులు లేనటువంటి ప్రదేశాలు మిట్ట ప్రదేశాలు ఈ తాలూకాలలో ఏదో ఒక ప్రాంతం ప్రతి సంవత్సరం కరువుతో బాధ పడుతూవుంటుంది ఇవన్నీ ముఖ్య మంత్రిగారికి, ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసిన విషయాలే పోయిన తూరి ముఖ్యమంత్రిగారు, ప్రధానమంత్రిగారు కడపకు వేంచేసినపుడు, జిల్లా పరిషత్ అధ్యక్షుల సమక్షంలో యింకా పెద్దవారి సమక్షంలో వారికి ఈ విషయం విన్నవించుకున్నాము అందరూ శ్రద్ధతో విని సహాయం చేయాలనే దృఢ సంకల్పం వ్యక్తంచేశారు ప్రధాన మంత్రిగారి నోటినుండి కూడ ఆ విషయం వెల్లడింపచేశారు దానికి మేము ఎంతో కృతజ్ఞులము దాని విషయమై కేంద్ర ప్రభుత్వం Southern States కు ఈ విధంగా బాధ పడే వారికి ఏదో కొంత చేయాలనే ఆదుర్దా వ్యక్తంచేశారు దాని అమలుకుగాను ప్రాథమిక పరిశీలనకు 40 కోట్ల రూపాయలు కేటాయించినారు అని మేము విన్నాము ఆ 40 కోట్లు కేటాయించారు గాని ప్రాథమిక చర్యలు ఎక్కడా మొదలు పెట్టినట్లు

కనబడలేదు ఈ సందర్భంలో నేను ఒక సూచన చేస్తున్నాను ప్రతి సంవత్సరము రాయచోటి తాలూకా కదిరి తాలూకా, వాయల్పాడు తాలూకాలలో కరువు వస్తుందనే విషయం తెలుసు సహాయ కార్యక్రమాలకై 10, 15, లక్షల రూపాయలు ఈ మూడు తాలూకాలలో ప్రతి సంవత్సరము ఖర్చు పెడుతున్నారు ఆ సహాయ కార్యక్రమాలు ప్రజలకు అందలేవని, ఈ మధ్యలోనే కారిపోతున్నాయని తెలుసు అందుచేత 10, 15 లక్షల రూపాయలు యిప్పుడు ఖర్చు పెడుతున్నారు ఇంకొక 15 లక్షల రూపాయలు కేటాయించి శాశ్వత పథకాలు తీసుకొని, 4, 5 సంవత్సరాల ఈ పథకాలు అమలుపరిస్తే ఆ ప్రదేశాల స్వరూపమే మారి పోతుందని మనవిచేస్తున్నాను ఎలాగు 10 లక్షలు ఖర్చు పెడుతున్నాము ఇంకొక 10లక్షలు యిచ్చి 20 లక్షల రూపాయలు ఖర్చుపెడితే సంవత్సరము సంవత్సరము వచ్చే కరువును పారద్రోలేదానికి వీలువుండదా అని నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను మాకు కూడ కొన్ని వనరులు లేకపోలేదు ఉన్నాయి, రాయచోటి తాలూకాలో పాపాగ్నినది ఒకటి ప్రవహిస్తున్నది దానిలోనీళ్ళు ఉన్నాయి కాని అవి సముద్రము లోకి పోతున్నాయి మేము ఆ నీళ్ళు చూస్తూ ఊరుకుంటున్నాము మెట్ట ప్రదేశము ప్రతి సంవత్సరము శనగకాయ పంట మేము ఎక్కువగా వేసుకుంటాము 5 6 వర్షాలు పడితేగాని అది పండదు ఏ ఒక్క వర్షం తగ్గిపోయినా పంట తగ్గిపోతుంది అలాంటప్పుడు ఒక reservoir పాపాగ్ని నదిపైన కట్టి ఆనీరు మేము ఉపయోగించు కొనేటట్లుచేస్తే బాగా వుంటుంది పాత చెరువులు కొన్ని ఉన్నాయి ఆ చెరువులకు నీళ్ళు పారించుకొని ఆ ప్రదేశాన్ని బాగు చేసుకొనే దానికి వీలువుంటుంది ఇది ముఖ్యంగా ప్రభుత్వం గమనించవలసిన విషయము ఇది backward area అని అందరికి తెలుసు 52 నుంచి paper లో వస్తున్నది ఆంధ్రరాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తెలిసిన విషయం కాబట్టి దీనిలో మానవతా దృష్టితో శ్రద్ధవహించవలెనని ప్రభుత్వాన్ని కోరుచున్నాను లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గం సమాచారము విచారిస్తే 20 సంవత్సరాలలో ఏ అభివృద్ధి కార్యక్రమము చేపట్టలేదని నేను మీదృష్టికి తెచ్చే దానికి విచారిస్తున్నాను 60 గ్రామాలతో కూడుకున్న ఈ నియోజకవర్గంలో ఏరెండు గ్రామాలకు గాని యిప్పటికి కూడ electricity సౌకర్యం లేదు తెగిపోయిన చెరువు ఒక్కటికూడ పూర్తి చేయలేదు ఖచ్చితంగా చెప్పాలంటే ఏ పథకంకూడ ఎత్తుకోలే దని, ఆదృష్టికి రాలేదని చెప్పాలి ఇది విచారించవలసిన విషయం దీనిని ఎక్కువగా దృష్టిలో పెట్టుకోవాలని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిగారిని నేను కోరుచున్నాను ప్రభుత్వం తలపెట్టిన పొదుపు చర్యలు నిజంగా సమర్థించవలసిందే, చాల ముఖ్యమైనది ఈ క్లిష్ట పరిస్థితులలో దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు యిటువంటి చర్యలు అత్యవసరము, ఉద్యోగాలు పెంచే విషయంలో ఈ 20 సంవత్సరాలలో ఎక్కువగా విస్తరణచేశాము జీవనోపాధి కల్పించాలి అనే దృష్టితో ప్రతి ఒక్కరికి ఉద్యోగం యివ్వాలనే దృష్టితో చాల విస్తృతంచేశాము మన ప్రభుత్వం యంత్రాంగం చాల విపులంగా పెరిగిపోయింది

ఇది ఏ దృష్టితో చేశారోగాని, మనకు మాత్రం ఒకటి స్పష్టంగా కనబడు తుంది అది ఏమిటంటే ఈ యంత్రాంగం మాత్రం చాలా పెద్దదిగా తయా రైంది, పొసగ్గా తయారైందని, ఆలోచించి చూస్తే యింత పెద్ద యంత్రాం

గం మనకు అనవసరమేమోననిపిస్తుంది అనేకమంది శాస్త్రజ్ఞులు, నిపుణులు యిదేవిధంగా చెబుతున్నారు

One Scientist has said "The theory that employment must some how be provided because there are many mouths to feed may be a sound humanitarianism but it is bad economics Unless the increased employment relates in increased producuvity, it is in the long run good neither to the worker nor to the work of which he is employed In the cycle of static production, prices cancel out wages so also in the cycle of Government and administration, mere multiplication of numbers does not increase volume of efficiency, and hence at this time the Country should wake up to the realisation that numbers in themselves do not spell the strength of the Government

ఈ రకంగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు ఇంక విపులంగా యీ సమస్యలోకి వెళ్ళి చర్చించాలంటే యిప్పుడు టైములేదు, నేషనలైజ్ చేయాలన్నాకూడా కొంత టైము పడుతుంది ఈ సమయంలో ఇంజనీరింగు బ్రాంచిగురించి మాత్రం ఒకటి రెండు మాటలు చెప్పదలచుకున్నాను ముఖ్యమంత్రిగారు తమ బడ్జెటు ప్రసంగంలో ఒకటి సూచించారు యాభై సంవత్సరాల క్రిందట అప్పటి ప్రమాణాల ప్రకారం యీ డివిజన్నును ఏర్పాటుచేయడం జరిగింది అది ఇరవై లక్షల రూపాయిలతో ఏర్పాటైంది అప్పటి రూపాయి విలువ ప్రకారం' యిప్పటి రూపాయి విలువ ప్రకారం చూస్తే అప్పుడు ఇరవై లక్షలతో అయిన పని యిప్పుడు కోటి రూపాయిలు ఖర్చుపెట్టినప్పటికి కావడంలేదు ఆ విషయాన్ని మనం ప్రముఖంగా దృష్టిలో పెట్టుకోవాలి ఇంజనీరింగు సిబ్బందిని వేసేటప్పుడుకూడా అప్పటి ప్రమాణాల ప్రకారమే యిప్పుడుకూడా చేయడం జరుగుతున్నది ఇంక వీరిని ఇంజనీరింగు సిబ్బందికి ఉద్యోగావకాశాలు ఎక్కువ చేయకపోతే నిరుద్యోగ సమస్య తీవ్రతరం అవుతుందనే అభిప్రాయం కూడా వున్నది అయితే ఇంజనీరింగు సిబ్బందిని పెంచుకుంటూ పోవడంవలనకూడా ఉపయోగం కనబడదు, యీ దృష్టితో, యీ ప్రమాణాల ప్రకారం చూసినప్పుడు అందువలన యీ సందర్భంలో నేనొక సూచన చేయదలచుకున్నాను దాదాపు యిప్పుడు పదిహేనువందల మంది, రాబోయే సంవత్సరంలో మరియొక పదిహేను వందల మంది ఇంజనీరింగు గ్రాడ్యుయేట్స్ బయటకు వస్తారు ఉద్యోగాలకొరకు ఈ రకంగా ప్రతి సంవత్సరం సంఖ్య పెరుగుతూ నిరుద్యోగ సమస్య ఎక్కువ అవుతూవుంటుంది అందువలన యీ అయిదారు ఇంజనీరింగు కాలేజీలను కొంతకాలం మూసివేయడం అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను ఆకాలేజీలు తీసివేయ నక్కరలేదు పదిహేను ఇరవై మందిని మాత్రం వుంచి రిసెర్చిపని సాగిస్తూ వుండవచ్చు కొంత కాలంవరకూ మాత్రం కాలేజీలలో ప్రవేశం ఆపుజేసినట్లయితే మంచిది ఇంజనీరింగు పట్టభద్రుడిగా నాకు యీ సమస్య బాగా తెలుసు అయితే ఇంజనీరింగు కాలేజీలు మూసివేయడమేమిటని కొందరు నవ్వవచ్చు ఉద్యోగాలు యివ్వలేక, నిరుద్యోగుల సంఖ్య ప్రతి సంవత్సరం పెంచుకుంటూ పోవడంకంటె యిది మెరుగైన పద్ధతి అని నేను అనుకుంటున్నాను కొద్ది మందిని మాత్రం వుంచి వున్నత విద్యలో రిసెర్చికొరకు పని సాగిస్తూ వుండవచ్చును ముఖ్యమంత్రిగారిని యీ విషయమై ఆలోచించవలసినదిగా కోరుతున్నాను

ఇంక, ప్రొహిబిషన్ వుంది ప్రతి ఒక్కరూ యీ విషయాన్ని ప్రస్తావిస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి బాధాకరంగా వుంటుందేమో అయితే ఆయనకు బాధ కలిగించాలనే ఉద్దేశంతో మాత్రం నేను దీనిని ప్రస్తావించడంలేదు ఎందుకంటే ప్రొహిబిషన్ విధానం ప్రజల దృష్టిలో చాలా నగుబాట్లుగా తయారయిందేమోనని అనిపిస్తున్నది ప్రతి దినం యీ శాసనాన్ని ఉల్లంఘించడం కనబడుతున్నది సాధ్యం కానిపనిని ఎందుకు పెట్టుకోవడం అనిపిస్తున్నది మన ప్రజలెవరూ యీ విషయంలో మనతో సహకరించడం లేదు అందువల్ల దీనినిట్లా యిలాగే వుంచడంవలన లాభమేమిటి? దీనిని ఎత్తివేయడంవలన కొంత ఆదాయంగనుకవస్తే అది ఇర్రిగేషన్‌కు, అగ్రికల్చర్‌కు ఉపయోగపడుతుందిగదా నిజమే ఆశయం గొప్పదే సక్రమంగా ప్రజల సహకారంతో యిది అమలు జరిగినట్లయితే తప్పకుండా వుండవలసినదే కాని ఆచరణలో ఆ విధంగా జరగడంలేదు దానిని అమలు జరుపలేకపోతున్నాం అందువలన, దీనినిగురించి ఆలోచించవలసినదిగా ముఖ్యమంత్రిగారికి విన్నవిస్తున్నాను

ఇంక, ఈ కొత్త సమాజంలో చాలామంది పెద్దలు, శాసనసభ్యులు, శాస్త్రజ్ఞులు—ఇంటలెక్చువల్స్—పన్నులు వద్దువద్దు అంటున్నారు ప్రతివారూ సౌకర్యాలు మాత్రం దండిగా కావాలి అంటున్నారు హౌస్‌సర్జన్స్‌కు పెంచమంటారు యింకొకరికి జీతాలు పెంచమంటారు సౌకర్యాలు ఎక్కువ కావాలి అంటున్నారు కాని, పన్నులు మాత్రం వద్దు అంటారు ఇది ఎట్లా సాధ్యమో నాకు తెలియడంలేదు ఇంక లాండ్ రెవిన్యూపై ఒక వివాదం లేపారు నాకు తెలుసు ఈ విషయంలో చాంపియన్స్ కావాలనే ఉద్దేశ్యంతో వీరంతా దీనిని వేయవద్దు అంటున్నారు తప్ప పన్ను కట్టేవారెవరూ యిది వద్దు అనడం లేదు, ఎవరూ గ్రామసీమలో దీనిగురించి బాధ పడడం లేదని నేను స్పష్టంగా చెబుతున్నాను కాని, దీనినొక వివాదంగా తీసుకువస్తున్నారు

శ్రీ జి శివయ్య (పుత్తూరు) —అధ్యక్షా, మేము సజెస్టు చేసినది

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ఎందుకులెండి, వారిని మాట్లాడనివ్వండి

*Sri K Govinda Rao* —On point of order, Sir ఒకసభ్యుడు మాట్లాడుతున్నప్పుడు అతను మాట్లాడే విషయంపై ఏదైనా క్లారిఫికేషన్ కావలసివస్తే యింకొక సభ్యుడు అడగడానికి మన రూల్సుప్రకారం అతనికి హక్కు వుందనుకుంటాను కాని, ముఖ్యమంత్రిగారు ఎందుకులెండి అంటున్నారు This practice and also this method is already laid down in our rules

*Mr Speaker* —There is also another thing Mr Govinda Rao The Parliamentary etiquette requires that when a Member is speaking in an unobjectionable manner, another should not try to interrupt him

*Sri K Govinda Rao* —We are only seeking a point

*Mr Speaker* —There is no point in trying to interrupt his line of thought whatever it may be

శ్రీ కె గోవిందరావు —ఇది పార్లమెంటులోను, యితరత్రాకూడా జరుగుతున్నటువంటిదే

మిస్టర్ స్పీకర్ —ఒకప్పుడు సూర్యనారాయణగారనుకుంటాను, వారుమాట్లాడు తున్నప్పుడు ముగ్గురు నలుగురు లేచి వారిని ఇంటరప్టు చెస్తే నా బ్రెయిన్‌ను డిస్టర్బ్ చేస్తున్నారు అన్నారు వారు అది మీకు జ్ఞాపకం వుందో, లేదో

శ్రీ కె గోవిందరావు —ఆయన మాట్లాడే విషయాలపై అది ఆధారపడి వుంటుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —ఒక పెద్ద నేరం జనంపైవేసి నా బ్రెయిన్ డిస్టర్బ్ అవుతున్నది అంటే ఎట్లా?

Mr Speaker —I am also trying to follow the speeches that the Members are making If they go out of the way or if they use unparliamentary language or objectionable language, certainly I will try to curtail them

శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి —ఒక సభ్యుడు చక్కగా మాట్లాడుతూ వున్నప్పుడు వాస్తవానికి ఓపిక లేకుండా పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అనీ పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని అంటూవుంటే అందులో ఏమి వుందని లేవడం

Mr Speaker —Out of 287 Members, except about 80 to 85, the rest of the members are newly elected Members and most of them are making their maiden speeches Let us try to give them full latitude Go on please

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — మెంబర్సు ప్రచారం కొరకు మాట్లాడారు అనడం అన్‌పార్లమెంటరీ

శ్రీ ఆర్ రాజగోపాలరెడ్డి —భూమిశిస్తు వ్యవహారంలో మైసూరుగాని, కేరళ గాని త్వరపడి భూమిశిస్తువిధానం రద్దుచేసి వేరే టాక్సెస్ వేసుకోవాలనే వాదాన్ని తీసుకొని ఇక్కడ మనం రద్దుచేయడం జరగకూడదని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను మైసూరువారు లాండ్ టాక్స్ తీసేసి అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు పెడతాము అని అంటున్నారు దానివల్ల లాభంఏమిటి? పేరుమార్చి వేరేపేరు పెట్టుకున్నారు అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సువల్ల వచ్చే అనర్థాలు ప్రమాదాలు మనందరికీ తెలుసు దీనివల్ల ఎవరూకూడ ఇంత ఆదాయం వస్తుందని చెప్పలేరు అంతేగాక, లంచగొండితనం ఎక్కువకావడానికి అవకాశం వస్తుంది లంచగొండి తనానికి అది బ్రీడింగ్ ప్లేస్ అవుతుంది భూమిశిస్తు విధానంలో ఇప్పుడు ఒక్క రూపాయికూడ లంచంఅనేది లేదని చెప్పవచ్చు దానికి బదులు అగ్రికల్చరల్ ఇన్‌కంటాక్సు పెట్టితే ఎన్నో ప్రమాదాలు వస్తాయి కాబట్టి భూమిశిస్తు వుండవలసినదే దానిని రాజ్యాంగబద్ధముగా తీసుకువచ్చి, క్లిష్టపరిస్థితిలోవున్న ఆదాయాన్ని పెంపొందించుకొని, ఇరిగేషను సౌకర్యాలు విద్యుచ్ఛక్తి విస్తరణవంటివి ఎంతత్వరగా అభివృద్ధి చేసుకుంటే అంత బాగుంటుందని మనవిచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

శ్రీ బి రత్నసభాపతి (రాజంపేట) —అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జటు వారి బడ్జటు ఉపన్యాసం గవర్నర్ ప్రసంగంపై వారు సమాధానం యిస్తూ చేసిన ఉపన్యాసం విన్నతరువాత కొంత నిరాశ కలిగింది. ఈ 17-18 సంవత్సరాలుగా మూడు ప్రణాళికలు మనం అమలుజరిపాము.

మనరాష్ట్రంలో కొన్ని వందలకోట్ల రూపాయలు ఖర్చుచేశాము దేశంలో దాదాపు 17 వేల కోట్ల రూపాయలు ఖర్చుచేశాము అభివృద్ధి కార్యక్రమాలకొరకు ఈ కార్యక్రమాలవల్ల అభివృద్ధి ఎంతవరకు జరిగింది, ఒక్కొక్క రంగంలో ఏవిధంగా జరిగింది ఒక్కొక్క వరగతికి, ఒక్కొక్కవ్యక్తికి ఏవిధంగా లాభదాయకంఅయింది, అభివృద్ధిఅయింది అన్న సమీక్ష గవర్నర్ ప్రసంగము ముందుగాని, ప్రసంగంలోగాని చేస్తారని ఆశించాము కాని, యీ రెండు ప్రసంగాలలోను, తరువాత మాకు అందజేసిన పుస్తకాలలోనుకూడ అటువంటిదేమీ లేకపోవడం ఆశ్చర్యకరం ఈరెండు ప్రసంగాలలోను ఒక విషయంమాత్రం ప్రధానంగా సూచించారు ప్లానింగుపైన ఖర్చుచేసినది, ఇక ఖర్చుచేయబోయేది మాత్రం చెప్పారు ఫిసికల్ యాస్పెక్ట్సు ఇంతడబ్బు ఖర్చుచేయబోతున్నాము యీ విధంగా డబ్బు వసూలుచేయబోతున్నాము అని మాత్రం చెప్పారు నిన్న సమాధానంయిస్తూ ముఖ్యమంత్రిగారు ప్లానింగును తప్పులు పట్టుతున్నారు, పొరపాటు అని చెబుతున్నారుకాని దానికి ప్రత్యామ్నాయంగా సలహాలు ఏమిటి అని అడిగారు ప్రభుత్వందగ్గర పెద్ద యంత్రాంగం వుంది ప్రతిపక్ష సభ్యులు- దేశంలో, రాష్ట్రంలోవున్న మేధావులు విమర్శలు చేస్తుంటారు అంతమట్టుకు మేము చెయగలుగుతాము కాని పెద్ద యంత్రాంగమును పెట్టుకున్న ప్రభుత్వమునకు వాటిని ఆలోచించవలసిన పనిలేదా అని అడుగుతున్నాను నేనుగాని ఇతరులుగాని చేసే విమర్శలు, సలహాలలో ఇదిగో యీలోటుకలిగింది, మీరుచేస్తున్న విధానాలవల్ల యీ సౌకర్యంలేదు అని చెప్పగలుగుతాము.

(Sri P Gunnayya in the Chair)

పార్లమెంటులోని కొంతమంది సభ్యులతో దేశంలోవున్న మేధావులతో ఇంత కాలంనుంచి ప్లానింగు అమలుజరుపుతున్నాము, దీనివల్ల ఎంతలాభం వచ్చింది ఎంత లాభం రాలేదు సక్రమంగా జరుగుతోందా లేదా అనేది ఆలోచనచేశారు అందులో ముఖ్యమైన విషయాలు ఏమంటే మనకు కావలసినది కేవలం ఎక్కువడబ్బు ఆర్జించడమే కాదు, ప్రభుత్వంగాని ప్లానింగు కమిషనుగాని రిసోర్సెస్ ఏమిటి, ఎక్కడనుంచి డబ్బులు వసూలుచేయడం అనేదికాదు ప్రజలనుంచి వచ్చినడబ్బు ప్రభుత్వం ఖర్చుచేసి అమలుచేసే కార్యక్రమాలవల్ల అభివృద్ధి సక్రమంగా జరుగుతోందా లేదా అనేది చూడడం ముఖ్యమైన విషయం ఇప్పటికికూడ అలాంటిదేమీ చేయలేదు మేధావులు ఎంతోమంది సలహాలుయిస్తున్నారు మొన్న లచ్చన్నగారుకూడ ఉపన్యాసంలో చెప్పారు 17-18 సంవత్సరాలు ప్రణాళికబద్ధమైన కార్యక్రమం జరిపారు అయితే, సాధించినది ఏమిటి? ప్లానింగు మంచిదికాదు, ప్లానింగుపద్ధతి ప్రభుత్వం తీసేయాలని కూడ వారు సవరించుకున్నారు నాలుగవ పంచవర్ష ప్రణాళిక రూపొందించి అమలు చేయక మునుపు ఇంతవరకు సాధించినది, సాధించబోయేది ఎంత, ఏమిటి అనేది మన టార్గెట్ ఏమిటి అనేది ఆలోచించుకోవలసిన అవసరం వుంది ఆ విధమైన ప్లానింగువుంటే లాభకరంగా వుంటుంది మనరాష్ట్రంలో 500 కోట్లకు పైగా ఖర్చు చేశాము దేశంలో 17 కోట్లకుపైగా ఖర్చుచేశాము వీటివల్ల సాధించినది ఏమిటి అనేది ప్రభుత్వంవారు పరిశీలించాలి నాసలహాఇదే నేనేకాదు, దేశంలో మేధావులు, పార్లమెంటు సభ్యులు యిచ్చిన సలహా ఇది ప్లానింగు ఇప్పటికే చాల లోపభూయిష్టంగా వుంది, రైతులనుంచి, ప్రజలనుంచి డబ్బు

సంపాదించి, ఇతరదేశాలనుంచి వచ్చిన డబ్బునుకూడ బాగా ఖర్చుచేయడానికిని ప్రాధాన్యత యిస్తున్నాముకాని ఖర్చుచేసిన డబ్బుతో సాధించదలచుకున్న టార్గెట్స్ అచీవ్ చేస్తున్నామా లేదా అనేది చూడడంలేదు, అది చాల ముఖ్యమైనదని దృష్టిలో పెట్టుకోవాలి. ప్లానింగుకు ఎక్కువప్రాధాన్యం యిచ్చారు. బడ్జటు ఉపన్యాసములోను, గవర్నరుగారి ఉపన్యాసములోనుకూడ ఒక విషయం అసెంబ్లీలో చాలమంది జ్ఞాపకంచేశారు మిత్రుడు రాజగోపాలరెడ్డిగారు కాంగ్రెస్ తరపునుంచి మాట్లాడుతూ ఒక విషయం ప్రభుత్వదృష్టికి తెచ్చారు కడపజిల్లాలోను అనంతపురంజిల్లాలోను ప్రజలకు జరిగిన అన్యాయాలగురించి చెప్పారు ఈ మూడు పంచవర్షప్రణాళికలలోను కూడ ఎంత ఖర్చు చేసినప్పటికీ సాధించిన అభివృద్ధి చాల తక్కువఅని సాదృశ్యాలు కూడ కొన్ని చెప్పారు మన ఆంధ్రదేశమునంతనూ మూడుభాగాలుగా విభజించారు ఒకటి, కోస్తల్ ఆంధ్ర, రెండు రాయలసీమ, మూడు తెలంగాణా ఈ మూడు ప్రాంతాలలోను అభివృద్ధి ఏవిధంగా జరుగుతోంది. ప్రప్రథమంగా ప్రణాళిక ప్రవేశ పెట్టేటప్పుడు ఏవిధంగా వుంది, ప్రణాళిక పూర్తిఅయినతరువాత ఏవిధంగావుంది, తరువాత రెండవప్రణాళిక పూర్తిఅయ్యేనాటికి అభివృద్ధి ఎట్లావుంది, మూడవప్రణాళిక అయిపోయింది ఇదివరకు సమీక్షలు చేశారు ఈ మూడు ప్రాంతాలలో ఏవిధంగా అభివృద్ధి చెందినదనే సమీక్ష చేయవలసిన అవసరంవుంది ఇరిగేషను విషయంవుంది నెల్లూరునుంచి తూర్పుగోదావరివరకు ఒక ప్రాంతముగా పరిగణించండి మొత్తం వ్యవసాయంలో వున్న పొలంలో దాదాపు 60-70 పర్సంటుకు ఇరిగేషను సౌకర్యాలు కలిగించారు తరతరాలుగా, బ్రిటిషు పరిపాలన వున్నప్పటినుంచికూడ కోస్తల్ ఏరియాలో ఇరిగేషను సౌకర్యాలు ఎక్కువకల్పించారు క్రమబద్ధంగా కాకిపోయినా అనాడువున్న రాజకీయపరిస్థితులలో ఆప్రాంతం అభివృద్ధి అయింది తరువాత, తెలంగాణాలో నైజాము ప్రభుత్వంలో ఎక్కువ అభివృద్ధి కాకపోయినాకూడ ఆంధ్రప్రదేశ ఏర్పడినతరువాత స్టాట్యుటరీగా రీజినల్ కమిటీ ఏర్పడింది కనుక వారి హక్కులకు, అభివృద్ధికి దోహదమివ్వడానికి కావలసిన సౌకర్యాలు కలిగించారు అదేకాకుండా హైదరాబాదు సిటీ ప్రాధాన్యతను బట్టి కేంద్ర ప్రభుత్వం ఏర్పరచే పరిశ్రమలు, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరచే పరిశ్రమల విషయంలో ఎక్కువ ప్రాధాన్యత హైదరాబాదునకే కలుగుతున్నది రాయలసీమ అభివృద్ధి కావడానికి statutory అవకాశాలు ఏవీలేవు. అంతమాత్రం చేత చేయకూడదనికాదు మూడు పంచవర్ష ప్రణాళికలలో జరిగిన అభివృద్ధి చూచిన తరువాత, వాటి సమీక్షలు చూచిన తరువాత పరిస్థితులు ఎట్లా ఉన్నాయో ఆలోచించాలని కోరుతున్నాను. ఇరిగేషన్ విషయంలో చూచుకుంటే కోస్టల్ ప్రాంతాలు ఎక్కువగా అభివృద్ధి అయినాయి రాయలసీమలో 25% కంటె ఎక్కువగా ఇరిగేషన్ facilities లేవు అక్కడ mineral resources చాలా ఉన్నాయి ఇండియా గవర్నమెంటువారు economic survey కూడా చేసారు. సర్వేమాత్రం పుస్తకాలలో నిలిచిపోయింది. దానికి కావలసిన డబ్బు కేటాయించి అమలు చేయడానికి ఇంతవరకు ప్రయత్నం జరుగలేదు ప్రతిసారి మూడు భాగాల లోను ఒక భాగం అభివృద్ధికి నోచుకోకుండా, అందుకు ఏ విధమైన ప్రయత్నం జరుగకుండా జరిగిపోతోంది రెండవ ప్రణాళికలోను మూడవ ప్రణాళికలోను నాలుగవ ప్రణాళిక ముసాయిదాలోను ఒక chapter ఉంటుంది—అది regional imbalances గురించి. ఒక రాష్ట్రం కాని దేశం మొత్తంపై కాని కొంత అభివృద్ధి

అవుతూంటె మరొకభాగం వెనుకబడి ఉండడానికి వీలులేదు సమగ్రమైన అభివృద్ధి కావాలి కనుక వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి మొదట చూచి తరువాత అభివృద్ధి అయిన ప్రాంతాలకు ఎక్కువగా డబ్బుఖర్చు చేయవలసిఉంటుందని చెబుతూ వచ్చారు. తరువాత ఇటువంటి regional imbalances correct చేసి సమగ్రంగా ప్రణాళికలు చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. ఇంతవరకు రాయలసీమ ఏరియా అభివృద్ధి కావడానికి ఏ విధమైన చర్యలు తీసుకోలేదని చెబుతున్నాను ప్రభుత్వం దీనిని చూడాలి. ఇందులో ప్రధానమైన అంశము agriculture, irrigation, వ్యవసాయం విషయంలో మిత్రులు అప్పారావు గారు బాగా చెప్పారు కేవలం పరిశ్రమ అనే దృష్టితోనో మరొక దృష్టితోనో చూడకూడదు అది ఒక way of life, ఆ దృష్టి తోనే అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు మన రాష్ట్రంలో వ్యవసాయం అభివృద్ధి కావాలంటే వ్యవసాయంపై ఆధారపడిన ప్రజలు అభివృద్ధి కావాలంటే రెండే మార్గాలున్నాయి ఒకటి ఎక్కువగా ఇరిగేషన్ facilities కల్పించడం, రెండవది credit facilities కల్పించడం. చిన్న రైతులు చాలా మంది ఉన్నారు ఇరిగేషన్ సౌకర్యం అనేది చాలా ప్రధానమైనది మన పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వం 207 కోట్లు allot చేసినట్లు చెప్పారు ఈ డబ్బు ఖర్చు చేసేముందు 10, 15 సంవత్స రాలుగా ఇరిగేషన్ విషయంలో మనం ఎంతవరకు సాధించగలిగామ ? ఈ రోజు లెక్కలను బట్టి చూస్తే మనకు ఉండే నీటివనరులలో 15% మాత్రమే ఉపయోగిస్తు న్నాము. మిగతాది ఉపయోగం లేకుండా సముద్రంలో పడిపోతోంది మొత్తంమీద వ్యవసాయంలోని అభివృద్ధి 27% irrigation facilities అవి చూపిస్తోంది. ఎన్నో కోట్ల రూపాయిలు ఖర్చు పెడుతున్నాము ఎంతవరకు సాధించుకోగలుగుతున్నా మనేది ప్రధానమైన విషయం. ఇక్కడ చేసే కార్యక్రమంలో పెద్ద ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నాము. చిన్నవాటి విషయంలో ఇవ్వడంలేదు నాగార్జున సాగర్ విషయంలో అప్పారావుగారు కూడా చెప్పారు ఎస్టిమేట్లు వేసినపుడు తక్కువగా ఉంటాయి, పూర్తి అయేసరికి సాగుబడికి వచ్చే భూమితక్కువ ఆదాయం తక్కువ, ఖర్చు మాత్రం ఎక్కువ అవుతుంది నాగార్జునసాగర్‌కు మొదటి ఎస్టిమేటు 139 కోట్లు వేసారు. మొన్న కె ఎల్ రావు గారు ఇచ్చిన స్టేటుమెంటు ప్రకారం 120 కోట్లు ఇప్పటికే ఖర్చుఅయినాయి సగం కూడా పనికాలేదు. ఎన్ని లక్షల ఎకరాల సాగులోనికి వచ్చాయి అని ఇంతవరకు లెక్క తెలియలేదు 1966 జూన్‌నాటికి 5 లక్షల 90 వేల ఎకరాలు నీటిపారుదల క్రిందకు వస్తుందని ప్రకటనల వల్ల కనిపిస్తోంది. 139 కోట్లు ఖర్చుచేసి 32 లక్షల ఎకరాలను సాగులోనికి తీసుకు రావచ్చును అనుకుంటే ఇప్పటికే దాదాపు 120 కోట్లు ఖర్చు అయినప్పటికిని, ఇంకా 50 కోట్లు allot చేస్తున్నామని చెప్పినప్పటికిని, 6 లక్షల ఎకరాలు మాత్రమే సాగు లోనికి వస్తే మిగతాడబ్బు ఏమైనట్లు ? ఈ విధంగానే సీలేరులో కూడా అవుతోంది ఖర్చుచేసిన డబ్బు ఏమి అవుతోంది – సద్వినియోగం అవుతోందా, దుర్వినియోగం అవుతోందా ? కోట్లు ఖర్చు చేస్తున్నపుడు ఈ విషయం మనకు అర్థంకావలసి ఉన్నది ఈ విధంగా కోట్లు ఖర్చు చేసేటపుడు సద్వినియోగం కావడంలేదని మిత్రులు ఇప్పుడే చెప్పారు. ఎన్నోరకాలుగా దుర్వినియోగం జరుగుతోంది గుంటూరు మహాసభకు ఎన్నో లక్షల రూపాయిలు కేటాయించడం, అందజేయడం జరుగుతోంది అది నిజమో అబద్ధమో అట్లా ఉండగా ఎంతడబ్బు ఖర్చుచేసినా అనుకున్న ఆదాయం

రావడంలేదు కనుక ఇందులోని అంతరంగిక రహస్యం ఏదో ఉంది అనుకోవాలి నేను ఒకరిపై charges వేయడంలేదు ప్రజలనుంచి తెచ్చిన డబ్బు సద్వినియోగం అవుతున్నదా, లేదా అనేది విచారణ చేయవలసి ఉంది మనకు కొన్ని స్లోగన్లు వచ్చాయి Plan holiday అంటున్నారు, మూడవ ప్రణాళిక పూర్తి అయిన తరువాత రెండు సంవత్సరాలు అట్లాగే ఆపి ఆ తరువాత మనం సమీక్ష చేసుకుని పంచవర్ష ప్రణాళికవల్ల ఆదాయం వస్తున్నదా లేదా అనేది చూచి తరువాత నాలుగవ ప్రణాళికను అమలు చేయాలనే సిద్ధాంతం వచ్చింది Taxes వసూలు చేస్తున్నాము కనుక భారం ఎక్కువైనది కనుక tax holiday అని అంటున్నారు పెద్దప్రాజెక్టులను ఆపి ఈ విధంగా ఖర్చు అయిన డబ్బు ఉపయోగపడిందా లేదా అనేది investigate చేయించిన తరువాత ప్రాజెక్టును ప్రారంభించవచ్చును $8\frac{1}{2}$ కోట్లు ఈ సంవత్సరం ఖర్చు చేయాలని అనుకుంటున్నారు $4\frac{1}{2}$ కోట్లు శ్రీశైలం ప్రాజెక్టుపై ఖర్చు చేయాలని అనుకుంటున్నారు ఇటువంటి ఖర్చు మైనర్ ఇరిగేషన్ పథకాలపై ఖర్చు చేస్తే సత్వరంగా వినియోగంలోనికి రావడానికి అవకాశం ఉన్నది దానికి ఆలోచించాలి Credit facilities అనేది కూడా చాలా ముఖ్యమైనది రైతులకు అవసరమైన ఆర్థిక సహాయంలో 30% మాత్రమే వారికి అందుతోంది ఇది విచారించవలసిన విషయం, ఒక ప్రక్క ఆహారోత్పత్తి కావాలి అంటున్నారు, రెండవ ప్రక్క దానికి దోహదం ఇవ్వకుండా ప్రయత్నం జరుగుతోంది మొత్తంపై ఆర్థిక వ్యవస్థచూస్తే 30% కు మాత్రమే రైతులకు సదుపాయాలు కలుగుతున్నాయి.

శ్రీ ఎ మాధవరావు — అధ్యక్షా, Budget at a glance చూచినట్లయితే ఒకటి విదితం అవుతుంది ఈ రోజు బడ్జెటు ఎస్టిమేట్లు మనకు చూపించారు ఎస్టిమేట్లు అంటే పోయిన సంవత్సరం ఏర్పడిన లాభనష్టాలు తేల్చి, ఆ తేల్చిన ప్రాతిపదికపై నిర్మాణమయేదే ఈ బడ్జెటు ఎస్టిమేటు ఆ ప్రకారంగా చూస్తే ఈరోజు తయారుచేసిన ఎస్టిమేట్లు సక్రమంగా సవ్యంగా చూచి వేసారా అనిపిస్తుంది పోయిన సంవత్సరానికి ఈ సంవత్సరానికి చూస్తే చాలా వ్యత్యాసం కనబడుతుంది ఎందువల్ల ఈ విధంగా వ్యత్యాసం వచ్చింది అనేది నిర్దిష్టంగా కనపడడం లేదు అందువల్ల ఈ ఎస్టిమేట్లు అన్నీ సవ్యంగా సక్రమంగా ఈ శాసనసభముందు ఉంచలేదేమో అనిపిస్తుంది ఈ రోజున మన ప్రణాళికలు, మన జీవితం అన్నీకూడా overdrafts మీద అప్పులు తెచ్చుకుని, అప్పులు తీర్చుకునే పద్ధతిలోఉన్నాయి రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినంతవరకు కేంద్రప్రభుత్వానికి పోతుంది కేంద్రప్రభుత్వం World Bank నుంచి అప్పులు తెస్తూంటారు ఈ అప్పులు తీసుకురావడం ఒక అలవాటయినది Current Budget లో interest కడుతూంటారు, కడుతున్నాము అప్పులు తీసుకోవడంలో తప్పు ఏమీ లేదు వడ్డీలు కట్టడంలోను తప్పులేదు సద్వినియోగం అయివుంటే అన్ని సక్రమంగా జరిగివుండేవి అట్లా జరగడంలేదనేది మన ముందు అప్పారావుగారు చక్కగా నివేదించారు, సవ్యంగా నిర్దుష్టంగా ఈ విషయాలు చాక చక్యంగా చూపించారు, అది మనం చూసినట్లయితే యే విధముగా జరగడం లేదో కనిపిస్తుంది అంతేకాకుండా పెద్దప్రణాళికలు వేయకూడదు అని 1955 సంవత్సరం నుంచి జనసంఘ్ చెబుతోంది. చెప్పేటటువంటి భావాలన్నీకూడా మేము చెబుతూ ఉంటే అప్పుడు చిన్నపార్టీగా ఉన్నందువల్ల యెవరూ దానిని చూడలేకపోయారు

ఈరోజు నిన్న ముఖ్యమంత్రిగారు మట్లాడడంలోగాని, గవర్నరు ప్రసంగంలోగాని దానిలో కనబరిచారు యాంబిషప్లాన్సు వేశాము, దానివల్ల ఈరోజు ప్రణాళిక సవ్యంగా జరగడంలేదని వారు చెప్పారు అటువంటి ప్రణాళికలు వేయవద్దని చెప్పాము చిన్న ప్రణాళిక వేయండి, వేసిన తరువాత డబ్బు పొదుపుచేయండి, చేసిన తరువాత పెద్ద ప్రణాళికలు వేయాలి అన్నాము కాని పట్టించుకోలేదు అంతేకాకుండా వెట్టు సవ్యంగా చూడడం లేదు ఎలక్ట్రిసిటీ వేస్టేజి మద్రాసులో 6 శాతము, మైసూరులో 5 శాతము ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో వేస్టేజి, లీకేజి 25 శాతమువరకు అవుతున్నది ఇంత లీకేజికి కారణం ఏమిటో ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు అధినేతగా టెక్నికల్ మనిషిని పెట్టాలంటే పెట్టరు ఎందువల్ల జరిగిందో ఆలోచించరు ప్రణాళికలంటే మాకు నిర్దిష్టమైన పంథా ఉంది "ప్రగతికి ప్రణాళికలు అవసరమేగాని వాటికున్న పరిధులను మనం దృష్టిలో వుంచుకోవాలి మనం రష్యా, కమ్యూనిస్టుచైనా లేదా ఇతర కమ్యూనిస్టు రాజ్యాలలోవలె నియంతృత్వపద్ధతులను స్వీకరించలేము కనుక మన ప్రభుత్వరంగంలో ప్రణాళికకు విపులమైన రచన జరగాలి ప్రయివేటురంగంలో సుమారైన లక్ష్యాలను మాత్రం ఏర్పరచి వాటిని సాధించాల్సిన బాధ్యత ప్రజలకు వదలివేయాలి. ప్రయివేటు రంగం ముఖ్యంగా బజారు ఆర్థికసూత్రాలపై ఆధారపడివుంటుంది కాని ప్రభుత్వరంగం పరిపాలనా వ్యవస్థ నిర్ణయాలమీద, చట్టాలమీదా ఆధారపడి నడపబడుతుంది దేశంలోని ఆర్థికవ్యవస్థనంతటినీ పాలనావ్యవస్థ నియంత్రణ ఆదేశాల ఆధారంగా నడపడానికి ప్రయత్నాలు జరుగుతే అవి చీకటిబజారు మొదలగు సమస్యల నుత్పన్నం చేస్తాయి, ప్రజలు తమ స్వేచ్ఛకు సంకెళ్లు తగిలించబడినట్లు భావిస్తారు ప్రభుత్వరంగంలో మాత్రం వివరణాత్మకంగాను, సంపూర్ణంగాను ఆర్థికవ్యవస్థ మైక్రో యొకనామిక్ ప్లానింగ్ ఉండాలి' ఈ విధముగా మా పాలసీ చెప్పాము మామూలుగా ఏ పథకం వేసినా యివన్నీకూడా మామూలు ప్రజల దృక్పథంలో వారికి చెందేటట్లు చూడాలి ఇప్పుడు నాలుగు ప్రణాళికలు వేశాము మూడు ప్రణాళికలు పూర్తి అయినాయి నాకు తెలిసినంతవరకు ఒక్క ప్రణాళికవల్లా యేమిలాభం ఉందో అర్థం కావడంలేదు నెల్లూరుజిల్లాలో నాకు తెలిసినంతవరకు ఏమి ఉపయోగంజరిగిందో నాకు అర్థం కావడం లేదు ప్లానింగులో ఉండే పథకాలకు డబ్బు అప్పుతీసుకుని రావడం, తెచ్చిన డబ్బును వృథాచేయడం కనిపిస్తుంది అటువంటిది పనికిరాదు అని నా అభిప్రాయము. అందువల్ల ప్లానింగును మార్పుచేయాలి ప్లానులను ప్లానింగు కమీషను వేస్తుందికదా మేము ఎట్లాచేస్తామని అనవచ్చు కాని ప్లానింగు కమిషను ఇచ్చినప్పటికి రాష్ట్రాలు మనకు ఉన్న వెస్లీనుబట్టి మార్చితీరాలని నా అభిప్రాయము ఇండస్ట్రీస్ చూస్తే మనం ఫారిన్ కొలాబొరేషనుతో ఇండస్ట్రీస్‌ను చేయడానికి దోహదం చేస్తున్నారు కాని వారు చిన్నఇండస్ట్రీస్‌కి దోహదం చేయడంలేదు ఇండస్ట్రియల్, ఇండస్ట్రియల్ ఎస్టేట్సు పెట్టారుగాని అక్కడ డబ్బువృధా అవుతోంది ఫారిన్ కొలాబొరేషనుతో పెద్దఇండస్ట్రీస్ పెట్టడం అనేదికాకుండా మనదేశానికి సంబంధించి ఇండస్ట్రియలైజేషన్ జరగాలి గాంధిగారు స్వదేశీవిధానం అని చెప్పినప్పటికి ఆచరణలో పెట్టలేదు అనిపిస్తున్నది మేము చెప్పినమాటలన్నీ మెడీవల్ ఏజ్‌కి సంబంధించినవి అంటారు. అట్లా కాదు మనకు డబ్బులేదని చెబుతున్నారు డబ్బులేనప్పుడు చేయవలసిన పని ఏమిటి? డబ్బు పొదుపుగావచ్చే ఇండస్ట్రీస్ పెట్టాలి : కాటేజి ఇండస్ట్రీలను సవ్యంగా నష్టంరాకుండా ఏదయినాచేస్తే ఇండస్ట్రీస్ ముందుకుపోవడానికి ఆస్కారం అవుతుంది

గత 5 సంవత్సరాలనుంచి 10 సంవత్సరాలనుంచి వచ్చిన లాభనష్టాలు ఎలాగున్నాయని చూస్తే నష్టమే కనిపిస్తున్నది నష్టం వచ్చే ఎస్టిమేట్లు తయారుచేయడం యెందుకు? ఏ రంగంలోనయినా యిట్లాగే ఉంది ఇంత స్ట్రిస్‌లో ముందుకు పోలేకుండా ఉన్నాము. అగ్రికల్చరు అంత నష్టంతోనే పోతోంది ప్లానింగులో ప్రాజెక్టులు పని చేయడం లేదు యేరోజునో కాటనుదొరగారు కట్టిన కృష్ణాబ్యారేజి గోదావరి బ్యారేజి గట్టిగా ఉన్నాయి కృష్ణదేవరాయలవారి హయాంలో కట్టించిన అనంతసాగరం, కలువాయి చెరువు అదృష్టవశాత్తు పి డబ్ల్యు డి వారు చేయి పెట్టలేదు కాబట్టి గట్టిగా ఉన్నాయి కడెం బ్రిడ్జి కదితే పడిపోయింది నాగార్జునసాగర్‌కు సంబంధించిన బ్రిడ్జి పడిపోయింది అప్పారావుగారు నాగార్జునసాగర పడిపోయిందంటే కొంతమంది ఆశ్చర్యం వెలిబుచ్చారు కాని చిన్నపొరపాటు ఉంటే సవరించుకోవచ్చు నాగర్జునసాగరకు సంబంధించిన దానిలో కొంత పోయినది అంటే యింజనీరింగు డిపార్టుమెంటు లోటు అని అంగీకరించక తప్పదు మనకంటె పూర్వపు తరాలవారు కట్టించినవి చెక్కుచెదరకుండా ఉండి మన హయాంలో కట్టించినవి కొట్టుకు పోతున్నయంటే దానికి కారణం అర్ధం కావడం లేదు దీనినిబట్టి ప్రణాళికలు సవ్యంగా అమలు జరగడం లేదని స్పష్టం అయిపోయింది ప్రజలు యెంత త్యాగంచేసి డబ్బు సమకూర్చినప్పటికి ఆ డబ్బుకు సరియైన ఫలితం దక్కుతుందని హామీ లేకపోతే ప్రజలకు నిరుత్సాహకరంగా ఉంటుంది డబ్బు కావాలంటున్నారు పన్నుల భారం హెచ్చు అవుతోంది కాని లాభం యేమీ లేదు ప్రణాళికలలో వారు సాధించిన ప్రగతి యేమిటని ట్రెజరీ బెంచెస్ వారిని సూటిగా ప్రశ్నిస్తున్నాను. అటువంటి స్థితిలో మనం ఉండేటప్పుడు మనం తీవ్రంగా ఆలోచించాలి అదికూడా కాకుండా అగ్రికల్చరు రంగంలో మిగతా వాటిలో మనం ఆక్టులు పాసు చేస్తున్నాము. పాసు చేసిన ఆక్టులు ప్రజలకు యేమీ ఉపయోగకరంగా ఉన్నాయని ఆలోచించడం లేదు వకీలుగా నాకు ఉన్న అనుభవాన్ని పురస్కరించుకుని మనవి చేస్తున్నాను ప్రతి యాక్టులోను లెకూనాలు తప్పించి యేమీ లేదు వాటిని గురించి ఆలోచించాలని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చిన అధ్యక్షులవారికి ధన్యవాదాలు సమర్పిస్తూ విరమిస్తున్నాను

శ్రీ సి హెచ్ వెంకటరత్నం (సంపర) —అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెటుకు ఆమోదం హృదయపూర్వకంగా తెలుపుతూ అభినందిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను మనం వ్యవసాయం పైన ఆధారపడి ఉన్నామనే విషయం, దానికి ప్రాధాన్యత యివ్వాలనే విషయము, అధికోత్పత్తి చేయవలసిన అవసరముందని సర్వేసర్వత్రా అంగీకరించినటువంటిదే కాని అనేకమైన రైతు సమస్యలు ఉద్భవిస్తున్నాయి. విపరీతంగా పెరిగిపోయే జనాభాకు తప్పకుండా అధికోత్పత్తి చాలా అవసరం అనేటటువంటి విషయం అందరికి తెలిసిన విషయమే. కాని ముఖ్యంగా రైతు సమస్యలు కావలసినటువంటి సమయంలో నీరు, యెరువులు, యెంపుడు రకం విత్తనాలు కర్షకునికి ఆధునిక వ్యవసాయం చేయడం నేర్పడం చాలా అవసరం దీనిని తప్పకుండా అమలులో పెట్టాలి యెరువులు వేయడంలో ఒక పెద్ద పొరపాటు జరుగుతున్నదేమో అనిపిస్తున్నది కృత్రిమ యెరువులు, రసాయనిక యెరువులు వేయడంలో ప్రతి సంవత్సరం యెక్కువ

వేస్తుంటే భూమి యొక్క యధాస్థితి ఫిజికల్ కండిషన్స్ అనేది సాయిల్ పాడైపోతుందని శాస్త్రజ్ఞులు చెబుతున్న వాదన దానిని అసలు పరచడంలో గ్రీన్ మెన్యూర్, ఫారమ్ యార్డు మెన్యూరు వేయవలసిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను, Green manure రసాయనిక ఎరువులకు జోడించి వేయడం అనేది అమలులో పెట్టకపోతే భూమి ఫిజికల్ కండిషన్ చెడిపోతుందని తెలుసుకొని వ్యవసాయ డిపార్టుమెంటుపైన రైతులు వీటిని వేసేటట్లు చూడవలసిన బాధ్యత ఎంతో వుంది ఆహార ధాన్యాలను రైతులు హెచ్చుగా పండిస్తారు, సకాలములో నీరు కావలసి వుంటుంది భారతములో ఒక చోట ఇలా చెప్పబడినది ''పెరవున లావునన్ కృషికి వేయి విధంబులు కలిగినన్, దొరమననే ఫలంబు సరిలో తగు వర్షంబు లేకున్నన్'' వర్షము మాట అట్లావుంచినప్పటికి నీరు చాల అవసరము నీరు కావాలనుకొన్నప్పుడు పెద్ద ప్రాజక్టులకన్న చిన్న నీటి వనరులు చిన్న ప్రాజక్టులు కట్టించి, నీరు సరఫరాచేస్తే బాగుంటుంది సంపర నియోజకవర్గంలో ఏలేరు ప్రాజక్టుకు 30 సంవత్సరాలుగా కృషి చేసి ప్రయత్నముచేస్తున్నాము మాదురదృష్టమేమో కాని, ఆ ప్రాజక్టు ఇప్పటికీ అమలులోకి రాలేదు ఆ ప్రాజక్టును కట్టించే పక్షములో సాగుఅవుతున్న 80 లక్షల ఎకరాలేగాక అదనముగా 50 వేల ఎకరాలకు నీరు వస్తుంది అంతే గాక రెండవ పంటకు నీరు సరఫరా అవుతుంది ఏలేరు జీవనది దానికి ప్రాజక్టు కట్టడానికి ఎస్టిమేట్సు తయారైనవి కాని అ ప్రాజక్టును ఎందుకు కట్టడము లేదో తెలియడము లేదు ఈ లోపల పై ప్రాంతాల వారు ఈ నదికి నీటిని తెచ్చే మడేరు, వట్టిగడ్డ అనే ఉపనదులపైన రాతి కట్టలు కట్టి క్రింది ప్రాంతాలుకు నీరు రాకుండా అటకాయించడం జరుగుతోంది అట్లా జరిగిన పక్షములో పిఠాపురం, పెద్దాపురం తాలూకాలలో ఈ నదివల్ల నీరు సరఫరా అయ్యే భూములకు పెద్ద దెబ్బ తగులుతుంది అందువల్ల ఏలేరు ప్రాజక్టు నిర్మాణము అయ్యే వరకు ఆపై కట్టడాలను ఆపించవలసినదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఏలేరు ప్రాజక్టు నిర్మాణమువల్ల ప్రస్తుతము సాగులోవున్న భూమికి వచ్చే ధాన్యమే గాక అదనముగా లక్ష టన్నుల ధాన్యము పండించి అధికాహారోత్పత్తికి తోడ్పడుతామని కరువులేకుండా చేస్తామని మా ప్రాంతంములోని రైతుల తరపున హామీ ఇస్తున్నాను ఈ బడ్జెటులో అనేక విషయాలు వున్నవి వ్యవసాయానికి హెచ్చు ప్రాముఖ్యత ఇస్తూ హెచ్చు సొమ్మును వ్యయపర్చడానికి అవకాశము కల్పించాలని కోరుతున్నాను నీటి వనరులకు హెచ్చు ప్రాధాన్యత ఇవ్వాలి ఆ ప్రాధాన్యతకు కావలసిన సొమ్ము ఏ విధంగా చేపట్టాలనే దానికి కొన్ని సూచనలు చేస్తున్నాను బస్సు రూట్లను ఆక్షను చేసిన దాని మూలకముగా కొంత సంపాదించవచ్చు అని అభిప్రాయపడుతున్నాను అందరూ ప్రొహిబిషను గురించి చెప్పారు సత్యాహింసలు సూత్రముపైన ఆధారపడిన కాంగ్రెసు పెద్దల యొక్క ఆదేశము ప్రకారం ప్రొహిబిషను వుండవలసినదే కాని అది సక్రమముగా నిర్వర్తించనపుడు కమిటీలు వేసి, ప్రచారము మూలముగా మాన్పించే పద్ధతిని అమలులో పెట్టి, ప్రొహిబిషనును రద్దుచేయవలసినదిగా మనవిచేస్తున్నాను ఎక్కువ ఆదాయము రావడానికి మరొకటి మనవిచేస్తాను మనము ఇతర రాష్ట్రాలకు ధాన్యమును సరఫరాచేస్తున్నాము ఆ ధాన్యముపైన కొంచెము సుంకమును హెచ్చు చేస్తే బస్తాకు రు 5 లు వేసినా హెచ్చు ఆదాయము రావడానికి అవకాశము వుంది జమీందారీ ఏరియాస్‌లో కొన్ని ప్రాంతాలలో చెరువుగర్భాలున్నవి వాటిని

నీటి కోసము రిజర్వాయిర్సుగా ఉపయోగిస్తున్నాము రెండవ పంట కాలము అక్కడ నీరుప్పండదు అందువల్ల ఆ చెరువు గర్భాలను మెట్టు పైరు పంటలు వేసుకొవడానికి అవకాశము కల్పిస్తే చాల ఆదాయము వస్తుంది రైతు మన దేశానికి వెన్నెముకవంటి వాడు అనుకొన్నపుడు రైతును అభివృద్ధి పరచాలని కోరుచున్నాను రైతు పైన హెచ్చు పన్నులు వేయకుండా ఆదాయమును పెంచే విధంగా ప్రయత్నము చేయాలని కోరుచూ రైతులపైన వున్న పన్నులేవుంచాలని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ జి సత్యనారాయణరావు (ఎల్లందు) —అధ్యక్షా ఈ రోజున మనమంతా ప్లానింగ్ యుగములో వున్నాము ప్లానింగు యొక్క ఉద్దేశ్యము ముఖ్యముగా ప్రతి భారతీయ పౌరుని యొక్క తలసరి ఆదాయము పెంపొందింపచేయాలనేది ఆంధ్రప్రదేశ్‌లో వ్యక్తి ఆదాయము రు 287 లు వుంటే మహారాష్ట్రలో రు 63లు బెంగాలులో రు 461 లు వుంది ప్రజల జీవన ప్రమాణము హెచ్చు చేయాలనే ఉద్దేశ్యముతో అనేక ప్లాన్సు వేసుకొన్నాము మన రాష్ట్రములో చిన్నకారు రైతాంగము మధ్యతరగతి రైతాంగాము వున్నది ఎలా ట్రాక్టర్సు కావాలి వాటికి సబ్సిడీలు ఎలా ఇవ్వాలనేది ఆలోచిస్తున్నాము కాని చిన్న రైతాంగానికి కావలసిన చిన్న తరహాలో సబ్సిడీపై యిచ్చే మర నాగళ్ల విషయము ఆలోచించడము లేదు మర నాగళ్లు మధ్యతరగతి రైతాంగానికి సప్లై చేయాలని మనవిచేస్తున్నాను అధికోత్పత్తి చేయాలంటే హైబ్రిడ్ జవార్ వంటి నాణ్యమైన విత్తనాలు సకాలములో ప్రతిరైతుకు అందుబాటులో వుంచాలి ఫెర్టిలైజర్సుఅంటున్నాము ఏరైతుకు ఇంతవరకు pass books ఇవ్వలేదు కావలసినవారికి దొరకడములేదు అవసరములేనివారికి దొరుకుతున్నవి అందువల్ల ప్రభుత్వమువారు pass books తయారుచేసి త్వరలో ఇప్పించాలని కోరుతున్నాను

ఋణాలు అనుకొంటున్నాము ఇవి Rural Credit Survey Report ప్రకారము చాల తక్కువమందికే దొరుకుతోంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 250 కోట్లరూపాయలు ఋణము కావలసి వుంటే కేవలము 30, 40 కోట్లు మాత్రమే అందుబాటులో వుంది అప్పులు రైతులనుంచి వసూలుచేసే విధానము- పంటలు రావడమే ఆలస్యము తక్షణమే వెళ్లి రైతులనుంచి బకాయీలు వసూలుచేస్తున్నారు రైతులనుంచి వసూలుచేసే అప్పులు ఏవైతే వున్నవో వాటిని పంటలు రాగానేకాక 3, 4 నెలలు ఆగి వసూలుచేస్తే పంటలు వచ్చిన 2 3 నెలలు తరువాత ధరలు పెరుగుతాయి కాబట్టి రైతుల పరిస్థితి మెరుగుపడుతుంది లేకపోతే రైతులు వారి పంటలు వెంటనే అమ్ముకోవలసివుంటుంది దానివల్ల రైతుకు గిట్టుబాటుధర రాకుండా పోతుంది మైనరు ఇర్రిగేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలి ఈ సంవత్సరము మైనరు ఇరిగేషన్‌కు చాల ప్రాధాన్యత యిచ్చాము నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ ఫేజ్ వస్తుందని అనుకొంటున్నాము, ఈ second phase రాకుండా వుండేటట్లు ఆంధ్రప్రదేశ్‌ను prevent చేశాము అని మైసూరు ప్రభుత్వము చెప్పినట్లు 22 వ తేదీ ఆంధ్రపత్రికలో వచ్చినది అది జరిగేపక్షములో మా ఖమ్మం జిల్లాకు రాదేమో అనిపిస్తున్నది, గవర్నరుగారు అక్కడకు వచ్చినపుడు వారిదృష్టికి తీసుకువచ్చాము మైసూరు ప్రభుత్వము యిచ్చిన స్టేటుమెంటుపైన మన ప్రభుత్వమువారు ఏమి చేయబోతున్నారో తెలియదు ఒకవేళ నాగార్జునసాగర్ second phase రాని పక్షములో

ఖమ్మంజిల్లాలో మునేరువద్ద వైరాకు డామ్ కడితే 10, 12 వేల ఎకరాలు అదనముగా సాగుబడి అయ్యే అవకాశము వుంది యింక కాకినాడ కాన్ఫరెన్సులో పంటల భీమా పథకం అని మనం pass చేశాము కాని క్రియారూపంలో ఏమీ చేయలేదు, ఎప్పుడైతే రైతాంగంయొక్క పంటకు సెక్యూరిటీ వుండదో అప్పుడే అతనికి తృప్తి వుండదు కనుక ప్రభుత్వం పంటల భీమాపథకం గురించి ఆలోచించాలి రైతుకు గిట్టుబాటు ధర లేదనుకొంటె అధికోత్పత్తి చేయాలనుకోడు కనుక రైతుకు గిట్టుబాటుధర అందేట్లు చూడాలి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటికీ రైతాంగానికి సంబంధించి ఆంధ్రలో ఒక యాక్టు, తెలంగాణాలో ఒక యాక్టు ఆంధ్రలో సీలింగ్ యాక్టు, తెలంగాణాలో టెనన్సి యాక్టు వున్నాయి తెలంగాణాలో భూములు అమ్ముకొంటే భూమి కొనేవారు సేల్ పర్మిషన్ తీసుకోవాలి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినపిదప రెండు యాక్టులను సమన్వయం చేయవలసివుంది కాని అది ఇంతవరకూ జరగలేదు అందువల్ల లిటిగేషన్సకు అవకాశాలు ఏర్పడి దావాలవల్ల అధికోత్పత్తికి అవరోధం కలుగుతున్నది భూములు రిజిస్ట్రేషన్ కాకపోవటంవల్ల ప్రభుత్వ ఆదాయం తగ్గిపోతున్నదని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను మనవద్ద సబ్సిడీ పెల్సకు తహసిల్ ఆఫీసునుండి సర్టిఫికెట్ తీసికోవాలి ప్రభుత్వమే స్వయంగా కదిలి ప్రజల అవసరాలు తెలుసుకోవాలని లాల్‌బహదూర్ శాస్త్రిగారు చెప్పారు Banks loans ఇవ్వకపోవటంవల్ల నిల్వచేసుకోటానికి అవకాశం లేకుండా వుంది loans ఇవ్వకపోవటంవల్ల మార్కెటుకు రిలీజ్ కావటానికి, ధరలు తగ్గటానికి అవకాశం వుంది అందువల్ల షావుకార్లకు loans ఇవ్వకుండా వుండాలని కోరుతున్నాను

ఇక సాంఘిక సంక్షేమం వుంది ఎప్పటివరకు మనిషిలో సైకలాజికల్‌గా మార్పు రాదో అప్పటివరకు అది పోదు If the Government declares that preference will be given to those who go in for inter-caste marriages వర్ణాంతర వివాహం చేసుకొన్నవారికి ఉద్యోగాల్లో ప్రాముఖ్యత ఇస్తే పోతుంది, ప్రభుత్వం దాని గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను పరిపాలనా సంస్కరణల విషయంలో జిల్లా level లో ద్వంద్వ పరిపాలన పోవాలని చెబుతున్నాను

శ్రీ సి హెచ్ ప్రభాకరచౌదరి — అధ్యక్షా, స్టీల్‌ప్లాంట్ ఉద్యమ సందర్భంలో చనిపోయినవారి కుటుంబాలకు నష్టపరిహారం ఇచ్చే విషయం ఆలోచిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు వారిని అభినందిస్తున్నాను గవర్నరుగారు తమ ప్రసంగంలో స్టీల్‌ప్లాంట్‌లాంటి భారీపరిశ్రమకోసం కృషి చేస్తామని చెప్పారు కాని స్టీల్‌ప్లాంట్ అని చెప్పకపోవటంవల్ల అనుమానాలు కలుగుతున్నాయి సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మిస్తామని చెప్పి పెట్టుబడిదారి సమాజాన్ని ఆచరణలో ఎలా నిర్మిస్తున్నారో అలాగే స్టీల్‌ప్లాంట్‌లాంటి అనగానే స్టీల్‌ప్లాంట్ రాదేమో ఆంధ్రప్రదేశ్ ఎసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని అమలుచేయడంలో పట్టుదల సడలించారేమోననే అనుమానం కలుగుతున్నది ఉక్కుఫ్యాక్టరీ తీవ్రమైన ఉద్యమం జరిగినతరువాత దానిని గురించి పట్టుదల సడలించటం మంచిదికాదు ఇవాళ దేశం ఆర్థిక సంక్షోభంలో ఆహార సంక్షోభంలో వుంది అయితే దానికి కారణం plans లో హెచ్చువేయటం కాదు Plan పురోగమనంయొక్క వేగం ఎక్కువగా లేకపోవటంవల్ల ఇతర దేశాలతో పోల్చిచూస్తే మన plan వేగం తక్కువగా వుంది

ఆయితే plan పెద్దది అయినందువల్ల విఫలం అయినదా అంటే కాదు దానిని అమలు జరిపే తీరువల్ల విఫలమైంది 3వ ప్రణాళిక అయిన తరువాతకూడా మన కనీస అవసరాలు—ఆహారం మంచినీటి సప్లయివగైరాలు తీరలేదంటె Plan అమలు చేయటంలోనే లోపం వుందని గమనించాలి ఇప్పుడు ఇక్కడ్నుంచి పంచదార ఎగుమతి చేస్తున్నారు—పంచదారకు కరువు వున్నదా అంటే లేదు సర్‌ప్లస్‌గా వున్నా విపరీతమైన ధరవుంది ప్రభుత్వం నష్టానికి ఇతరదేశాలకు ఎగుమతి చెయటంలో మన ప్రజలపై ధరల భారాన్ని పెంచింది మనం పండించిన దానినికూడా మనల్ని తిననివ్వడం లేదు ప్రభుత్వం కృత్రిమంగా కరువును సృష్టిస్తున్నట్లు పంచదార విషయంలోనే స్పష్టమైంది పండించిన వస్తువులో కరువు ఎలా సృష్టించాలా అని ఆలోచిస్తున్నారు తప్ప ఆవస్తువును సక్రమమైన పద్ధతిలో ఏలా అందించాలా అని అలోచించడం లేదు తక్షణ ఫలితాలను ఇచ్చేవాటిని plan లో ముందుగా అమలు జరిపిఉంటె ఇంత తీవ్రమైన సంక్షోభం వచ్చివుండేదికాదు మనకా నీరువుంచి వసతులు వున్నాయి అయినా అధికోత్పత్తి చేయలేకుండా వున్నాము గోదావరి ఆనకట్టకు రైతాంగం విరాళంగా ఇస్తామన్నా అది కట్టడానికి ఎందుకు ఆలస్యం అవుతున్నదో అర్థం కాదు తక్షణ ఫలితాలువచ్చే కార్యక్రమాలను అమలు జరపటంలోనే లోపం వుంది గోదావరి ఆనకట్ట క్రిందవుండే నీరు సముద్రంలోకి పోతుంది ఆ నీటిని Pump చేసి రెండవ పంటకు ఉపయోగించటానికి తాతపూడి స్కీము అని ఒకటి వుందని 15 సంవత్సరాలక్రితం ఎసెంబ్లిలోనే చెప్పటం జరిగింది అయితే దానిగురించి ఇంతవరకూ పట్టించుకోలేదు తొర్రిగడ్డి పంపింగ్ స్కీముద్వారా రెండో పంటకు నీరు ఇవ్వాలని అడిగితే గోదావరిలో నీరుపోదు కనుక సాధ్యం కాదన్నారు క్రిందవున్న నీరు పంప్ చేయటానికి ఏమి ఆటంకం వచ్చిందో తెలియదు తక్షణఫలితానిచ్చే స్కీములమీద ప్రభుత్వానికి దృష్టిలేక పోవటంవల్ల ఆహారోత్పత్తి పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యభావం వున్నట్లు కన్పిస్తోంది ఎరువుల పంపకం విషయంలోకూడ నిర్లక్ష్యం కన్పిస్తోంది సొసైటీలలో black market జరుగుతోంది సమితులలో జరుగుతోంది అహారం పండించేవారికి ఎరువులు ఇవ్వాలి నిజంగా పంట పండించేవారికి ఎరువులు ఇస్తే వారికి ప్రోత్సాహం ఇచ్చినట్లుగా ఉంటుంది మనం ఎవరికైతే ఎరువులు ఇస్తున్నామో వారు ధాన్యం ఇవ్వటం లేదు వారు black market అమ్ముకొంటున్నారు మనం ఎవరిదగ్గర ధాన్యం ప్రొక్యూర్ చేస్తున్నామో వారికి ఎరువులు ఇవ్వాలి ప్రజా ప్రతినిధుల అధ్వర్యం క్రింద పంపకం జరిగి ఆహార పదార్థాల సేకరణ పెడితే అప్పుడది సాధ్యం అవుతుంది ఈ అక్రమమైన పద్ధతులు జరగకుండా, ఈ పంపకం సక్రమంగా జరగాలి మాజిల్లా తూర్పుగోదావరి జిల్లా దీనిని తీసుకువెళ్లి విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలతో కలిపారు, కలిపి ఒక Zone చేశారు మాది కొద్దిగా మిగులు జిల్లా ఆ రెండు జిల్లాలు తరుగు జిల్లాలు వాటిలోకలిపినందువల్ల మాకువచ్చిన ఫలితం ఏమిటంటే, ప్రక్కన పశ్చిమ గోదావరి జిల్లాలోకన్నా మాజిల్లాలో ధాన్యం బస్తా ధర 12 రూపాయిలు ఎక్కువ ఈనాడు అక్కడ ధాన్యం 42 రూపాయిలకుకూడా దొరకటం లేదు, ఇటువంటి పరిస్థితులలో ఎక్కువ పండించినప్పటికి, తిండిలేక చావవలసిన పరిస్థితి వస్తున్నది ధరలు పెరగవలసిన పరిస్థితి ఎందుకు వస్తున్నది అధ్యక్షా ! మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ఇటువమ్ములను పశ్చిమగోదావరి జిల్లాతో అయినా కలపండి, లేకపోతే మాజిల్లాను ప్రత్యేకంగా Zone చేసి, మాజిలాకు

సరిపోగా అదనంగా ఉన్నదానిని procure చేసి, ఇతర జిల్లాలకు ఎగుమతిచేయండి ఈ విధంగా అయితే అందరికి ధరలు పెరిగిపోతాయి ఈ విధమైన పంపక విధానంలో లోపభూయిష్టంగా ఉండటం వల్లనే ప్రజలు చాలా బాధపడటం జరుగుతోంది

శ్రీ ఉప్పల మల్సూర్ (సూర్యాపేట) — అధ్యక్షా ! ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను నేను నామమాత్రంగా అయినా అంగీకరించడానికి మనస్సు ఒప్పక, హృదయపూర్వకంగా వ్యతిరేకించడానికి తయారయ్యాను ఇది నేను శాసనసభ్యుడిగా ఉండగా 16వ బడ్జెట్, ఈ 16వ బడ్జెట్ గత సంవత్సరాలలో ఎలా లెక్కలు అయితే తయారుచేశారో, ఇది కూడా అలాగే తయారైంది ఈ తయారీలో ప్రతిసంవత్సరం ఖర్చు పెట్టేటటువంటి, ఖర్చు పెడతాం అని చూపించేటటువంటి ఈ estimation మన ముందు ఆమోదాన్ని పొంది, — దానిని సవరించేదానికి ఈ Budget స్వరూప స్వభావాలు మారిపోతున్నాయి ప్రజోపయోగం కోసం ఖర్చుపెడతాం అన్న పద్దులు ఎగిరిపోయి, ప్రజ కు కంటకంగా తయారైనాయి ఏ విధంగా ఉపయోగపడని Departments ఎక్కువ కావటం, ఇలా సవరించి, Budget లను తిరిగి తయారు చేయటం, ఖర్చుపెట్టటం, అనేక దుబారాఖర్చులతో Budget మళ్ళీ సంవత్సరం వస్తూఉండటం జరుగుతోంది ఇలాంటి Budget లను ఆమోదించటం అంటే చాలా అసాధ్యమైన విషయం మనముందు ఉన్న Budget లో — ఆయాశాఖలకు సంబంధించిన పద్దులన్ని వివరంగా చర్చించలేకపోయినా, ఆ details వచ్చినప్పుడు, ఆయా పద్దులలో ఏలా దుబారా జరుగుతోందో చర్చిద్దాం ఈ కొద్ది సమయంలో ఒక department గురించి చర్చిస్తా ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత వెనుక బడిన కులాలు, వారు హరిజనులు ముఖ్యంగా వ్యవసాయ కార్మికులు జీవనభృతి పెంచి, అందరితో సమానులుగా చేసి, ఈ దేశంలో బీద తరగతి అనేది లేకుండా చేస్తాం అని చెప్పిన ఈ నీతిమాటలన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు — వారు చూపే సౌకర్యంగాని, చేసే పనులుగాని చూచినప్పుడు, వారు చెప్పే మాటలకుగాని, చేసే చేతలకు గాని పొంతన కనబడటంలేదు ఈ Budget లో వారి గురించి కేటాయించిన పద్దులన్నీ పరిశీలించినట్లయితే, వారికి జరగవలసిన విద్యావసతులు గాని, కనీసం జీవితావసర వస్తువులు కొనుక్కోవడానికి ఇస్తున్నటువంటి Grant in-aid గాని, విద్యావసతులు కల్పించే Scholarships గాని సక్రమంగా అందుతున్నవో లేదో విచారించాలి ప్రభుత్వం నిర్దుష్టమైన కార్యక్రమము తీసుకుని ఆ పిల్లలకు ఆ Scholarships అందుబాటులోకి వచ్చేందుకు చూడాలి ఆయా Schools లో ఉండే Masters కు గాని, Social Welfare Officer కు గాని ఎంతమంది చదువుకొంటున్నారు, ఏ ఏ గ్రామాలలో ఎంతమంది హరిజనులకు scholarships సక్రమంగా అందుతున్నావా లేదా పరిశీలన చేయటంలేదు Head-Masters దయాదాక్షిణ్యాలమీద scholarships పంపితే పంపుతున్నారు లేక పోతేలేదు ఎందుకు రాలేదనిగాని, చదువుచున్నారా లేదా అని గాని, గ్రామాలలో హరిజన పిల్లలు ఉన్నారా లేరా అని గాని పరిశీలనచేసే అవకాశం లేదు కాబట్టి, వాటి క్రింద కేటాయించిన grants ఖర్చు కావటంలేదు 1952 నుంచి వారికి ఇళ్ల వసతులు కల్పిస్తాం అని ప్రభుత్వం చెప్పుతూనే ఉంది ఆదే ఈనాడు చెప్పవలసి వస్తోంది నా నియోజకవర్గమైన సూర్యాపేట తాలూకాలో 1952 నుంచి 1957 వరకు హరిజనులు ఇళ్ల స్థలాల కొరకు పోట్లాడితే 2, 3, గ్రామాలకు మాత్రమే

హరిజనులకు ఇళ్లస్థలాలు ఇప్పించాం 1957 నుంచి 1967 వరకు మేము పెట్టించిన దరఖాస్తులు 109 ఉంటే, ఇప్పటివరకు పరిష్కారమైనవి 24 మాత్రమే ఈ 18 సంవత్సరాల నుంచి హరిజనులకు ఇళ్లస్థలాలు ఇస్తాం అన్నమాట బోరాటకంగా తయారై అదంతా కాగితాల మీదనే ఉండిపోయింది శ్రీ సంజీవయ్యగారి ప్రభుత్వం ఉండగా ఈ శాసనసభలోనే చెప్పటం జరిగింది దేశంలోఉన్న హరిజనులందరికి ఇళ్లస్థలాలు ఇస్తాం అన్నమాట బూటకంగా తయారైంది ఇప్పటివరకు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది ఆనాడు చెప్పినమాట ఈనాటి వరకు వాస్తవంగా కనబడుతున్నది కూలే జీవనాధారంగా బ్రతుకుతున్నా ఆ కూలీ జనాలకు వ్యవసాయ కూలీలకు గ్రామంలో ఉన్న ఆయా రైతులు, భూస్వాములు వారికి సక్రమమైనటువంటి ఇచ్చేట్లుచూడాలి వారి జీవనభృతిని అణగద్రొక్కివేస్తూ ఉంటే, కనీసం ప్రభుత్వం గుర్తించకుండా ఉండటం శోచనీయం వారికి జీవనోపాధి కల్పించటం, వారిని బాగుచేయటం అన్నమాట వచ్చినప్పుడు—ఈ Budget లో కేటాయించిన డబ్బు—ఆయా Agencies లకు వారివారి కార్యకర్తలకు కొన్ని మామ్మూళ్లు చెల్లించే, ఆ కార్యకర్తలకు పనికివచ్చే ఈ Budget ను మాముందు పెట్టటం, హరిజనులను బాగు చేస్తాం అనే దానికి ఇది సరిఅయిన పద్ధతికాదు వారి జీవనం ప్రధానంగా కూలిమీద ఆధారపడి ఉంది ఆ కూలి సక్రమంగా పెంచడానికి ప్రభుత్వం వారు కాగితం మీద చట్టంచేసి, కనీస వేతనాల చట్టం ప్రకారంగా కూలి సంపాదించుకొని, తన బ్రతుకును వెళ్లతీసుకొనడానికి తన పిల్లలను చదివించుకొనడానికి వీలవుతుంది నిర్బంధంగా చదువు చెప్పిస్తున్నాం అని కాగితం మీద వ్రాసుకొంటేకాదు అది దృష్టిలో పెట్టుకొని వారికి కనీస వేతనాలు ఇప్పించడానికి, భూమి సమస్య పరిష్కారం చేయలేకపోయినా, వారు దున్నుకొంటున్న బంజరుభూములు, దానిమీద పంటను వారికిసక్రమంగా దక్కేట్లు వారు చేసుకొంటున్న భూములనుంచి తొలగించకుండా చూడాలి కాని ప్రభుత్వం ఏదో రాజకీయ ఖైదీలని చెప్పినంత మాత్రాన certificates ఇస్తే చాలు, వారిని తొలగించి ఆ భూములకు వీరు ’ట్టాలు ఇవ్వటం, ex-serv ce men అన్న పేరుతో భూములు వారికి దఖలు పర్చటానికి ప్రయత్నం చేయటం జరుగుతోంది పక్షేలు, పట్వారీలు పెట్టేబాధలు, ఇబ్బందులు తట్టుకోలేక బాధపడుతున్నారు వారు ఏ విధంగా అయినా బాధపడి, కనీసం వారికి జీవనభృతి ఇస్తున్నటువంటి, ఆ పంటను జప్తు చేయించటం, జప్తు చేయించిన పంటను పెద్దలు, పట్వారీలు తినటం, ప్రభుత్వానికి లెక్క చెప్పకపోవటం, rcco.d లలో వ్రాయకపోవటం, శిస్తు వసూలుచేసి ప్రభుత్వానికి చెల్లించకపోవటం, - ఈ దుర్మార్గమైనటువంటి పనులన్నీ ఈ గ్రామాలలో జరుగుతూ ఉంటే, ఇక్కడ పంచాయితీలలో కూర్చొని, హరిజనులను బాగుచేస్తాం అని చెప్పినంతమాత్రాన, ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా పరిపాలన చేస్తున్నదని అనుకోవడానికి వీలులేదు

శ్రీ వి వి కృష్ణంరాజు (తుని) —అధ్యక్షా! ఈ సభలో గౌరవనీయ ముఖ్యమంత్రిగారు తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంలో, నేను వారు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను సాకల్యంగా ఆమోదిస్తున్నాను ఈ సందర్భంలో పరిపాలనలో జరుగుతూ ఉండే కొన్ని కార్యక్రమాల గురించి తమ ద్వారా ప్రభుత్వానికి విశదంచేయదల్చుకొన్నాను ప్రప్రథమంగా గవర్నరుగారి చేసిన ప్రసంగంలో కూడా మన రాష్ట్రంలో ఆహార సమస్యతోపాటు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేటటువంటి మత్స్యపరిశ్రమ గురించి

వారి ప్రసంగంలో అదిలేని కారణంచేత అతిశయోక్తిగా అగుపస్తున్నది కాని ఎందు చేతనంటే మన భారతదేశంలో ఉన్నటువంటి coastal areaలో 6వ వంతు శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం లగాయితు, నెల్లూరు జిల్లాలో సూళ్ళూరుపేట వరకు అంటే సుమారు 600 మైళ్ల పొడవుకలిగిన coastal area లో ఉన్నటువంటి లక్షలాది మత్స్య పారిశ్రామికుల ప్రభావంవల్లనే, మనకు కొంతవరకైనా ఆహారం సమకూర్చే టటువంటి అవకాశం కలిగినటువంటి ప్రముఖ వ్యాపారం అని చెప్పకతప్పదు ఈనాడు ఉన్న పరిస్థితులలో ఆహార కొరతను పురస్కరించుకొని వారికి సౌలభ్యం సందర్భం కలుగజేయాలి వారికృషి ఫలితంగా కొంతవరకైనా ఆహార సమస్య తీర్చేటటువంటి పరిశ్రమ అందుచే ఉచితరీతిని ప్రభుత్వం వారికి ఎన్నోసౌకర్యాలు కలుగజేయవలసివుంది ఇదివరలోకూడా ప్రభుత్వం కొన్నిచోట్ల షిఫింగు యార్డుపెట్టింది వుప్పను subsidsed rates కు యిస్తున్న కారణంచేతవారు వుత్సాహంగా కృషిచేశారు ఇటీవల కొన్ని రహదారి సౌకర్యాలు చెయ్యాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం కోస్టల్ ఏరియాలో రహదారి సౌకర్యాలు చెయ్యడం ద్వారా మత్స్య పరిశ్రమ అభివృద్ధికి దోహదం అవడమేకాకుండా, దేశానికి అత్యవసర పరిస్థితి వచ్చినప్పుడు కొంత defence గా కూడా వుపయోగించింది కోస్టల్ ఏరియాలో గత రెండు ప్రపంచ యుద్ధాలదగ్గర నుంచి కార్యక్రమం పరిశీలించితే అనేక రోడ్లు వేసుకొని తాత్కాలికంగా మిలటరీ పెటుకొని ఆప్రాంతంలోపెట్టుకున్న సంగతి మనకుతెలుసు అందువల్ల తప్పని సరిగా ఉచితమైనరీతిని వారికృషి సల్పేందుకు నైలాన్ నూలుగాని తెప్పలు విషయంలో గానీ, రహదారి సౌకర్యాల విషయంలోగాని ఫిష్ యార్డ్సు ద్వారాకానీ ఉచితరీతిలో సబ్సిడీ రేట్సులో ఉప్పును యిప్పించి తగు రీతిలో ఉత్సాహన్ని యివ్వాలని కోరు తున్నాను కరువు ప్రాంతం విషయంలోకూడా చెపుతూవచ్చారు కాని సాధారణంగా తూర్పుగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలోని మెట్టప్రాంతాలలో గత 5 6 సంవత్సరాల నుంచి కరువు పరిస్థితి వుందని ప్రభుత్వంవారికి తెలుసు అట్టి పరిసితులలో ఏలేరు మొదలుకొని వంశధార, గోస్తని చంపావతి నదులమీద గట్టుకట్టినట్లయితే ఆ ప్రాంతంలో కరువు నివారణకు ఉపయోగించడమే కాకుండా దేశానికి సర్వతో ముఖాభివృద్ధిగా పంటలు పండించి వర్తమానంలో ఆహారకొరత సమస్యను తీర్చడానికి వుపయోగపడుతుంది కనుక ఆ విషయంలో ప్రభుత్వం తప్పనిసరిగా అటువంటి కట్టడాలకు తక్షణమే estimates వేయించవలసి వుంది వంశధారనుగురించి గత 30 సంవత్సరాలుగా చెపుతున్నాం ఎప్పటికప్పుడు ప్రభుత్వంవారు Central Government కు చెప్పాం వస్తుందని చెపుతున్నారు అదే స్థాయిలో ఏలేరు విషయంలోగానీ శారదానది విషయంలోగానీ కార్యక్రమం జరుగుతోంది ఏ కారణంచేతనోగానీ ప్రభుత్వం వీనిమీద దృష్టి ప్రసరింపజేసి త్వరగా తగినటువంటి ప్రాజెక్టులు కట్టడానికి సంకల్పించాలి

మొన్న ప్రసాద కోటయ్యగారు మాట్లాడుతూ చెప్పారు మన దేశంలో ప్రాచీనంగా చేతి వృత్తులమీదనే ఆధారపడి జీవిస్తున్న సంగతి మనకు తెలుసును ఈయొక్క వృత్తి వ్యాపారరీత్యానే యితర ఖండాలులోకూడా ఎక్కువ ప్రాముఖ్యాన్ని ప్రఖ్యాతిని సంపాదించినటువంటిది చేనేత పరిశ్రమ అని మనకు తెలుసును. వారి విషయంలోకూడా ప్రభుత్వం కొంతవరకు సహకరిస్తున్నప్పటికీ సుమారు మన

రాష్ట్రంలో 30 లక్షల మంది వున్నారు వారు చేసేటటువంటి వ్యాపారానికి ఈ మధ్య టెక్స్టైల్ మిల్లుల ద్వారాగానీ, పవర్‌లూమ్ ద్వారాగానీ ఎన్నో రీతుల వస్త్రాలను ఉత్పత్తి చేసే అవకాశాలు కల్గించిన కారణాన ప్రత్యేకంగా మగ్గాలమీద ఆధారపడి, చేతి వృత్తులమీద ఆధారపడి చిరకాలంగా దేశంలో వుండే మనవాళ్ల వస్త్రాలు సరఫరా చేసేటటువంటివారు ఎంతగానో అగచాట్లు యిబ్బందులు పడుతున్నారు Central Government rebate కూడా ప్రభుత్వానికి వస్తోంది కానీ సవ్యంగా సరఫరా చెయ్యని కారణంచేత వర్తమానంలో సుమారు 65 లక్షల రిబేటు యివ్వవలసివుంది సాలువారి ఒక లక్ష యివ్వవలసివుంది అందుచేత ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని విషాదపరిణామంలో వున్నటువంటి వృత్తి వ్యాపారం చేసేటటువంటి నేనేతవారికి తప్పనిసరిగా ప్రభుత్వం ఆర్థికంగా సహకరించాలని కోరుతున్నాను

ప్రధానమైనటువంటిది land revenue సమస్య దాని విషయమై చాలామంది పెద్దలు మాట్లాడారు ఆ విషయంలో చెప్పేది ఏమిటంటె సుప్రింకోర్టు తీర్పువృష్ట్యా యిదివరకు చేసిన శాసనం రద్దుచెయ్యడం జరిగింది ఈ పార్టీవారం అయినప్పటికి ఈ శాసనం తప్పనిసరిగా కోర్టుకు పోతుందని చెప్పడంకూడా జరిగింది 1865 లో Act నుకూడా Cess Act అన్నారు Cess Act అన్నారుగానీ Revenue Act కాదు అది 1900 సంవత్సరంలో eliminate చెయ్యడం జరిగింది Fundamental features కొన్ని వున్నాయి అది ఏమిటంటే East India Company వారుకూడా పరిశీలించి land revenue వెయ్యడం జరిగింది మొట్టమొదట భూమియొక్క పరిస్థితి quality of the land, quantity yielding from acre, water facility, nearness of the market, conveyance, market value యివన్నీ చూసుకొని అప్పుడు దానికి పన్నులు విధించడం ఆనాడు ప్రముఖమైన స్థానిక నిపుణులద్వారా జరుపుతూ వుండేది కానీ గతంలో Act పరిస్థితి ఏమిటంటే 50 ఎకరాల లోపుల వుంటే ఇంత పన్ను. 5 ఎకరాల లోపల వుంటె ఇంతపన్ను ఆ పైన ఇంత పన్ను అని వుండటంచేత అది Supreme Court కు పోవడం జరిగింది Paper లో వచ్చిన విషయాలు చూస్తే ఒక బిల్లుకూడా తయారు చేసినట్లుగా వుంది ఆశ్చర్యకలిగించింది మొదట్లో acreage మీద శిస్తులు నిర్ణయించడం జరిగింది వర్తమానంలో బస్తాల మీద—20 బస్తాలుపైన వుంటే ఒక రేటు, 15 బస్తాలు వుంటే ఒక రేటు, 10 బస్తాలు వుంటే ఒక రేటు. నేను కోరేది ఏమిటంటే ఒక fundamental principle ప్రకారం సిద్ధాంతం పరిశీలించి ఏ బేసిస్‌లో పన్నులు విధించడం మంచిదో అట్లా వెయ్యడం ఉభయతారకంగా వుంటుంది తప్ప—అందుచేత అది భావ్యం కాదు దీన్ని ఆలోచించుకొని పూర్వాపరాలు చర్చించుకొని ధరలు పరిశీలించుకొని, రైతుల కృషి ఫలితాలు observe చేసి, ఏ స్థాయిలో వెళ్ళితే అటురైతుకు ఇటు ప్రభుత్వానికి అసౌకర్యంలేని బిల్లును ప్రతిపాదించడం ప్రభుత్వ ఉద్దేశ్యం అందుచేత మనవిచేసే టటువంటిది old rules తో శాసనం చేసుకొని పదేపదే కోర్టులకు వెళ్ళడం దాన్ని రద్దు పరచడం వర్తమానంలో ఆర్థికంగా ప్రభుత్వానికి యిబ్బంది కలుగుతుంది పన్నులు వసూలు చెయ్యవచ్చు భూమి శిస్తును రద్దు చెయ్యమని కొంతమంది చెప్పారు దీని విషయంలో ప్రకాశం పంతులుగారు చెప్పినమాట వాస్తవమేగానీ, ఇంతో అంతో పన్ను వుండాలి భూమి శిస్తు కొన్ని రాష్ట్రాలలో రద్దుచేశాం అన్నారు Land revenue రద్దు చేస్తారు గాని water tax వసూలుచేస్తూ వుంటారు పన్నులేని

భూమి, పుష్టిలేని ఆడది సవ్యంగా మనదు అని అంటూవుంటారు అది నేను చెప్పిన మాట కాదు — పూర్వంలో చెప్పిన మాట ఎందుచేతనంటే పన్నులు వుండి, పట్టాలు వుంటే ఎవరుపడితే వారు occupy చేసుకోరు అధారిటీ వుంటుంది లేనిచో ఎవరు పడితే వారు occupy చేసుకుంటారు ఈనాం భూములకు tax వుండేది తరంవారిగా పన్నులు వుండేవి Cess లు ఏర్పాటు చేసుకున్నారు ఒక రేటు పెటుకొని Cess లు వసూలుచేస్తే ప్రమాదం లేదు చిన్నతరహా మూల్యం యిస్తనటువంటి వారికి ప్రాధాన్యం యివ్వడం అవసరం వర్తమానంలో మనవిచేసేది — పన్నులయొక్క భారాన్ని ఏ స్థాయిలో ప్రభుత్వం విధించాలో చెప్పారు శ్రీ బచ్చి అప్పారావుగారు చాలా విషయాలు చెప్పారు వక్తగా మాట్లాడిన మాట వాస్తవమే ప్రభుత్వానికి ఒక విషయం చెపుతాను భారతంలో 29 వ అధ్యాయంలో విదురుడు ధృతరాష్ట్రి ప్రసంగంలో చెపుతాడు ఏమంటే ప్రభుత్వం పన్నులు ఎలా వసూలు చెయ్యాలి అనే ప్రశ్న వచ్చినప్పుడు తుమ్మెద పువ్వుకు ఏ ఆపద లేకుండా మకరందాన్ని గ్రోలినట్లు అదే స్థాయిలో ప్రభుత్వం పన్నులు సేకరించాలి అని ఆదే కాకుండా తోటమాలి చెట్టుకు ఏ ఆపద రాకుండా పుష్పాన్ని ఎలాగైతే వేరుపరుస్తాడో ఆ స్థాయిలో ప్రభుత్వం పరిశీలించి పన్నులు వసూలు చెయ్యాలని విదురుడు ధృతరాష్ట్రునితో చెప్పాడు ప్రభుత్వం ఏ విధంగా వుండాలన్నప్పుడు ''సర్వేజనాం సుఖినోభవంతు'' పుష్పిత వృక్షంలాగా ప్రభువు ప్రజలకు అండగా వుండాలి ఆహ్లాదాన్ని సంతోషాన్ని కలుగజేయాలి ఈనాడు వర్తమానంలో ప్రభుత్వంకూడా ఒకరైతు సెక్టార్ మీద పన్నులు వేసుకుంటూ పదేపదే వాళ్ళకు వత్తిడి కలిగించకుండా వుండి దీని విషయంలో కొంచం ఉచితరీతిని ఆలోచించుకొనడం మంచిది కొన్నిరేట్లు పెట్టుకొని తద్వారా పన్నుల విధానం రూపొందించడం ప్రధానమైన విషయం ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే వర్తమానంలో ఈనాడు కరువు ప్రాంతాలు అయినటువంటి విశాఖ, శ్రీకాకుళం, తూర్పు గోదావరి మెట్ట ప్రాంతాలు వున్నాయి అక్కడ ration బియ్యం లేక ప్రజలు అగచాట్లు పడుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసును అట్టి పరిస్థితిలో తప్పనిసరిగా గ్రామస్థాయిలోగానీ, పట్టణ స్థాయిలోగాని, ఉచిత రీతిని ప్రభుత్వం subsidy rates పెట్టిగాని depots పెట్టిగాని, త్వరగా ఆహారం సరఫరా చెయ్యడం అనే ప్రధానమైనటువంటి బాధ్యత ప్రభుత్వానికి వుందని నేను మనవి చేస్తున్నాను అదే విషయం శ్రీకాకుళం, విశాఖ జిల్లా శాసన సభ్యులు కూడా ప్రభుత్వానికి నివేదించారు గనుక, యిది చాలా ప్రధానమైన విషయం గనుక అక్కడి ప్రజలకు వెంటనే రేషను సప్లై చేయాలని, నీటి వనర్ల విషయంలో కూడా నదులపై కట్టడాలు కట్టి ఆ ప్రాంతాలవారు శాశ్వతంగా సస్యశ్యామలంగా పంటలు పండించి దేశానికి ఆహార కొరత తీర్చే నదుపాయాలు కలుగ జేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్ వెంగయ్య ( మార్కాపూర్ ) — అధ్యక్షా ! గవర్నరుగారి ప్రసంగమూ, ముఖ్యమంత్రిగారు సమర్పించిన బడ్జెటూ చాలా నిరుత్సాహ, నిస్పృహ, నిరాశాజనకంగా వున్నాయి ముఖ్యంగా ఇదివరకు గవర్నరుగారి ప్రసంగాలలో పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి గొప్పగా వ్రాసుకునే వారు కాని ఈసారి పంచాయతీరాజ్ వ్యవస్థలను గురించి ఏమీ వ్రాయకపోవడం శోచనీయం ఈ

పంచాయతీ వ్యవస్థలు ఏడు సంవత్సరాల నాడు ప్రభుత్వంచే సృష్టించ బడ్డాయి కాని ప్రభుత్వం ఏ సిద్ధాంతాలపై ఈ వ్యవస్థను సృష్టించిందో వాటికి పూర్తి వ్యతిరేకంగా నడుచుకుంటున్నదేమో అనిపిస్తున్నది అధికార వికేంద్రీకరణ సిద్ధాంతంపై పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రభుత్వం సృష్టించింది కాని ఈనాడు అధికార కేంద్రీకరణ జరుగుతున్నదేమో అనిపిస్తున్నది పంచాయతీ సమితుల్లో అక్కడక్కడ లోపాలు జరిగిన మాట వాస్తవమే అసలు సమితులు ఏర్పాటు అయిన తరువాత ఒక్కసారైనా ప్రభుత్వం సమితి అధ్యక్షులను సమావేశ పరచి వారి కష్టనిష్ఠూరాలను తెలుసుకొని, ఏ విధంగా వారు నడుచుకోవాలనే విషయమై చెప్పలేదు ఈ సమితులను ఏర్పాటు చేసినప్పుడు అధికారులూ అనధికారులూ ఒకే కుటుంబ సభ్యులుగా సమన్వయంతో మెలగాలని బోధించిన ఈ ప్రభుత్వమే వారిద్దరి మధ్య పెద్ద అగాధాన్ని ఏర్పాటు చేస్తున్నదేమో అనిపిస్తున్నది రోజుకొక జి వో నెలకొక రూలు పెట్టి అధికార, అనధికారులను ఒకరిపై కొకరిని ఉసిగొల్పు తున్నదేమోననిపిస్తున్నది సమితుల్లో ఏవైనా లోపాలు జరిగితే వారినందరినీ సమావేశపరచి ఫలానా విధంగా నడుచుకోవాలని ప్రభుత్వం చెప్పాలి ఒ వేళ ప్రభుత్వోద్యోగులకు రూల్సు సరిగా లేకపోతే వాటిని సవరించ వలసిన బాధ్యతకూడా ప్రభుత్వం మీద వున్నది ఈ నాడు పంచాయతీ సమితుల్లో బొత్తిగా గ్రాంట్లు లేవు అందువలన అక్కడి ఉద్యోగులకు కూడా పనులు లేకుండా పోయాయి పనులు లేక పోవడానికి కారణం గ్రాంట్సు లేవు అందుచేత అక్కడి ఉద్యోగులు గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవలసిన దురవస్థ ఏర్పడింది పంచాయతి సమితి జిల్లా పరిషత్తులలో పనిచేసే అధికారులకు కూడా పంచాయతీరాజ్ వ్యవస్థలమీద నమ్మకం లేదేమో అనే అభిప్రాయం వాటిని నిర్వహించే వారిలో ఏర్పడి పోయింది గనుక ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందో ఆ ఉద్దేశ్యం సఫలం అయ్యేట్లుగా గట్టి కృషి చేయాలని కోరుతున్నాను ఈ వ్యవస్థ ఎడల నమ్మకంలేని అధికారులను ఆశాఖలోనికి పంపకండి నమ్మకంవున్న వారినే అందులో వేయండి ఆంధ్రరాష్ట్రంలో పంచాయతీరాజ్యం గొప్పగా జరుగుతోందని దేశంఅంతటా మీరు గొప్పగా చేసుకున్న ప్రచారాన్ని యదార్థమని నిరూపించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను పంచాయతీ సమితులలో rural man power అని Pilot Project schemes కొన్ని పెట్టారు ఇవి 80 పంచాయతీ సమితులలో పెట్టారు ఈ 80 సమితుల్లోనూ rural man power క్రింద పనులు చేయించండి, ఒక్కొక్క సమితికి 3 లక్షల వరకూ గ్రాంట్సు యిస్తాం అని ప్రభుత్వం ప్రోత్సాహపరిచింది సమితి అధ్యక్షులను, B D O లను సమావేశపరచి ఈ పద్దుక్రింద పనులు చేయించమని చెప్పారు కలెక్టర్లు కూడ శాంక్షను చేసినారు, కాని తీరా పనులు ప్రారంభించి డబ్బు అడిగితే తమ దగ్గర డబ్బులేదని ప్రభుత్వం చెబుతున్నది ఆ స్కీము క్రింద ఒక్కొక్క సమితి చేయించిన పనులకు లక్ష రూపాయిలవరకూ బాకీలుపడ్డారు పనులు చేయించిన వారు డబ్బులు అడుగుతూవుంటే B D O లు అధ్యక్షులూ సంకటపరిస్థితిలో పడ్డారు కాబట్టి దీని విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను సమితుల్లో కొంతమంది అనవసరమైన ఉద్యోగులు వున్నారు ఒక్కొక్క సమితిలోనూ నలుగురు సూపర్‌వైజర్లు ఉన్నారు వారి జీతాలక్రింద నెలకు రెండుమూడు వేలు ఖర్చు అవుతున్నది, ఏదయినా అభివృద్ధి కార్యక్రమానికిగాను రెండుమూడు వేలు

రూపాయల బిల్లులు యివ్వలేని పరిస్థితులుకూడా వున్నాయి. ఈ సూపర్‌వైజర్లను తగ్గించమని సమితి అధ్యక్షులు వ్రాసినాగాని తగ్గించలేదు. వాళ్ళకు పనులు లేవు, ప్రభుత్వంనుండి నిధులు రావు. అట్లాగే గ్రామసేవికలను ముఖ్య సేవికలను అక్కర లేదని చెబుతున్నప్పటికీ ప్రభుత్వం వారిని అట్లాగే సాగిస్తున్నది. వాళ్ళందరినీ తగ్గించవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

పోతే మద్యపాన నిషేధం గురించి అందరూ చెప్పినదానితో నేనూ ఏకీభవిస్తున్నాను. దాన్ని వెంటనే రద్దుచేయడం అవసరం. అసలు ఈ మద్యపాన నిషేధం ఉన్న ప్రాంతంలో ఏ ఒక్క గ్రామమయినా దాన్ని సక్రమంగా అమలు జరుగుతోందని ప్రభుత్వం గనుక చెప్పగలిగితే ఆ గ్రామాన్ని చూసిరావాలని నాకుచాలా కోరికగా ఉంది. అటువంటి అవకాశం కలుగజేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

భూమిశిస్తు విషయంలో రెవిన్యూమంత్రిగారు ఇచ్చినసమాధానం శాసనసభ్యులకే సరిగా అర్థంకాలేదు. వారి సమాధానం చాలా తికమకగా ఉంది. యిప్పటికయినా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో దాని విషయమై ఒక పత్రికా ప్రకటన యిస్తే బాగుంటుంది.

పోతే మా ప్రాంతానికి సంబంధించి చాలా యిబ్బందులు వున్నాయి. కంబం చెరువు మరమ్మతు గురించి ఏడు సంవత్సరాలక్రితం వేసిన ఎస్టిమేట్లు అట్లాగేవున్నాయి. అలాగే మార్కాపురం చెరువుకు సిమెంటు లైనింగు వేయడానికి చాలాకాలం క్రితమే ఎస్టిమేట్లు వేసినప్పటికీ కొన్ని రాజకీయ కారణాలవల్ల ఆ పని ప్రారంభించలేదు. వాటిని వెంటనే మంజూరుచేయాలని కోరుతున్నాను. అట్లాగే ఏడు సంవత్సరాలనాడు సమితులు, పరిషత్తులు ఏర్పడ్డా కొన్ని గ్రామాలకు యిప్పటివరకూ రోడ్లుకూడా లేవు అని చెప్పడానికి విచారిస్తున్నాను. వాటిని ప్రభుత్వ యాజమాన్యం క్రిందకు తీసుకుని ప్రభుత్వమే వేయాలని కోరుతున్నాను. వెలగలపాయ, గొత్తిపడియ, గల్పరుగులా ప్రాంతాలకు తక్షణమే రోడ్డు వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (నల్లమడ) — అధ్యక్షా! ముఖ్యమంత్రిగారి బడ్జెటు ప్రసంగాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు విన్నవిస్తాను. ప్రజాస్వామ్యంలో విమర్శ అంటే అతి ప్రాముఖ్యమైన విషయం. అయితే ఆ విమర్శ ఏ విధంగా ఉండాలనే దానిపై విభిన్న అభిప్రాయాలతో, విభిన్న దృక్పథాలతో పరిశీలించవలసి వుంటుంది. యింతవరకూ గవర్నరు ప్రసంగంపై అయితేనేమి, బడ్జెటు ప్రసంగంపై అయితేనేమి సభ్యులు చేసిన విమర్శను పరిశీలిస్తే సభ్యులు వున్న సాధకబాధకాలను practical difficulties ను గమనించకుండా సలహాలు యిచ్చారనే అభిప్రాయానికి వచ్చాను. సభ్యుల ప్రసంగాలను స్థూలంగా పరిశీలించినప్పుడు నాకు భారతంలోని ఒక అంశం జ్ఞప్తికి వస్తోంది. అది ధర్మరాజు, యక్షుల మధ్య సంభాషణ. ధర్మరాజును యక్షుడు రెండు ప్రశ్నలు అడుగుతాడు. అవి (1) ప్రపంచంలో అన్నిటికంటె సులభమైనది ఏది? (2) ప్రపంచంలో అన్నిటికంటె కష్టమైనది ఏది? దానికి ధర్మరాజు యేమి చెప్పాడంటే ప్రపంచంలో అన్నింటికంటె సులభమైనది యితరులకు సలహాలు ఇవ్వడం. అన్నింటికంటె కష్టమైనది తాను యిచ్చిన సలహాలను తానే ఆచరణలో పెట్టాలంటే అది ప్రపంచంలో అన్నింటికంటె కష్టమైనది. అందువల్ల సభ్యుల సలహాలు ఆచరించ

దానికి సాధ్యములా అని మనం పరిశీలించాలి అయితే ప్రజాస్వామ్యంలో విమర్శ ఉండవలసిందె ఎవరూ కాదనరు అయితే ఆ విమర్శ నిర్మాణాత్మకముగా Constitution కు విరుద్ధం కానిదిగా ఆచరణసాధ్యంగా ఆచరణయోగ్యంగావుండాలి యిటువంటి సూచనలు ప్రతిపక్ష సభ్యులు ఎవరు యిచ్చినా యిదివరకటి కాంగ్రెసు ప్రభుత్వాలు అమలు జరిపాయి యిప్పుడు ఉన్న ప్రభుత్వంకూడా తప్పకుండా అమలు జరుపుతుంది తరువాత సభ్యులు మాట్లాడేటప్పుడు ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వం ఖర్చుపెట్టాలని చెప్పారు అది ప్రభుత్వ కర్తవ్యం ప్రభుత్వం ఎక్కువగా ఖర్చుపెట్టగలిగితే ప్రజాసంక్షేమం పొందుతుంది కాని ప్రభుత్వం ఆదాయము కోసమని పన్నులు వేయడానికి ప్రయత్నిస్తుంటే దానికి కొన్ని అడ్డంకులు వస్తున్నాయి ఈ రెండింటిని జోడించి చిత్తశుద్ధితో ఆలోచించినప్పుడు ఇది సాధ్యం అవుతుందా అన్న విషయాన్ని సభ్యులు విస్మరించి వాదిస్తున్నారని తోస్తుంది కాబట్టి సభ్యుల వాదనల బట్టి చూస్తె ప్రభుత్వాన్ని ఒక విషవలయంలోకి లాగాలని చూస్తున్నారే తప్ప ఎవరూ కూడా constructive సూచనలు యివ్వలెదు తరువాత ప్రతిఒక్కరు prohibitionను రద్దుచేస్తె డబ్బువస్తుందని అంటున్నారు కాని prohibitionను రద్దుచేస్తే వచ్చే మొత్తం ఎంతో గమనించకుండా దానికంటె 100 రెట్లు అభివృద్ధి కార్యక్రమాలు కావాలని కోరుతున్నారు

శ్రీ పి వి కె రావు —సభ్యులు తాముఒక్కరే ప్రభుత్వం అన్నట్లు విమర్శిస్తున్నారు అది భావ్యంకాదని నామనవి

శ్రీ ఎం వెంకటనారాయణ (ఏలూరు) —దయచేసి ఎవరిఅభిప్రాయాలువారు చెబితే బాగుంటుందని సభ్యులు చెప్పేదానికి అడ్డురాకూడదని ruling యిస్తే బాగుంటుందని నామనవి

శ్రీ కె రామచంద్రారెడ్డి —ప్రతిపక్షసభ్యులు తమ ఉపన్యాసాలకోసం ఈ సభ time ను ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు వారి ఉపన్యాసాలు మాకు నచ్చినా నచ్చకపోయినా మేము ఓపికతో విన్నాము అది పార్లమెంటరీ సాంప్రదాయకం ఎవరైనా క్రొత్తసభ్యులు ప్రసంగించేటప్పుడు point of order అని, అది సరిగ్గాలేదు యిది సరిగ్గాలేదని 5, 10 నిమిషాలలో tolerate చేసే ఓపికలేదంటే చాలా చింతించవలసిన విషయము నేను చెప్పేవిషయాలు ప్రతిపక్షసభ్యులకు నచ్చకపోయినా ఉపన్యాసానికి అడ్డంరావడం ఉచితంకాదని నామనవి యికపోతే prohibition ను రద్దుచేస్తే 10 కోట్లు వస్తుందని శ్రీ లచ్చన్నగారు చెప్పారు ఈ 10 కోట్లు ప్రభుత్వం చేయవలసిన పనులలో ఏమూలకు సరిపోతుందో అని మనస్సులోపెట్టుకుని ఎవరూ విమర్శ చేసినట్లు కన్పించదు ఈ ప్రతిపక్షసభ్యులు common man ను మరచిపోయి prohibition ను రద్దుచేయమంటున్నారు యిది చాలా వింతగావుంది Prohibition చట్టం అమలులో కొంతవైఫల్యం వుండవచ్చు అంతమాత్రంచేత అసలు చట్టాన్నే ధిక్కరించడం అంతమంచిదికాదు Prohibition లో వుండే ఆశయాన్నే మరచిపోతున్నారు ఆశయం మంచిదికాదని ఎవరూచెప్పలేదు అందువల్ల చట్టం అమలులో కొన్ని లోటుపాట్లు వున్నంతమాత్రాన చట్టాన్ని రద్దుచేయమనడం సబబుగాదు ఉదాహరణకు దొంగతనం నేరమని అనాదిగా వస్తున్న ఆచారము ఈ రోజున కోర్టులలో సగంకేసులు దొంగతనాలకు సంబంధించినవే కనుక దొంగతనాన్ని

ప్రభుత్వం నిలుపుదల చేయలేకపోయింది కాబట్టి దొంగతనం నేరంకాదని చెప్పడంలో ఎంత ఔచిత్యమువుందో prohibition అమలులో కొంత వైఫల్యం వున్నదని దాన్ని రద్దుచేయమనడంలో కూడా అంతే ఔచిత్యము వుంది కాబట్టి prohibition ను రద్దుచేయమనడం com cn m in ను విచ్చలవిడిగా త్రాగడానికి అవకాశం యిచ్చి ఆ పచ్చేడబ్బును ప్రాజెక్టులకు యింకా అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించమనడం అంత ఉచితమైన విషయంకాదని మనవిచేస్తూ నాకు ఈ అవకాశం యిచ్చినందుకు అధ్యక్షులవారికి నా అభినందనలు తెలియజేస్తూ శెలవుతీసుకుంటున్నాను

శ్రీ వెంకటరెడ్డి (పాణ్యం) _అధ్యక్షమహాశయా ఎన్నికలు అయిపోయినాయి పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన మంత్రివర్గము ఏర్పడింది ప్రస్తుతం ప్రజారంజకమైన, ప్రతిష్ఠమైన పరిపాలన ప్రజలు ఆశిస్తున్నారు కాని అటువంటి పరిస్థితి రావాలంటే, పరిపాలన సాగాలంటే, ముఖ్యంగా రాష్ట్రంలో ప్రశాంతపరిస్థితి, ప్రభుత్వముపైన పూర్తి విశ్వాసము ఉండాలి తప్పనిసరిగా ఆవిధంగా వీరు రాష్ట్ర పరిపాలన నడిపిస్తారని అందరికి ఆశాజనకంగా ఉన్నది అయితే కొందరు మిత్రులు ప్రశాంత వాతావరణాన్ని పాడుచేస్తున్నారు ముఖ్యంగా మా నెల్లూరు జిల్లాకు సంబంధించి కొంతమంది అక్కడ ఈ l ction కారుచిచ్చు చల్లారిపోకుండా దానిని ఇంకా తీవ్రతరముచేసి, ముఖ్యంగా అధికారం చేతిలోఉన్నదనే ఉద్దేశంతో High Schools లో ఉండే staff ను అయితే నేమి, సమితులలోఉండే st ff ను అయితే నేమి, అందరిని బెదరించి, ఇప్పటికప్పుడే చాలామందిని transfer చేయించి ఇంకా కొంతమందిని transfer చేయించబోతున్నారుకూడా అంతేకాకుండా High Schcols లో 4, 5 సంవత్సరాలుగా ఉన్నటువంటి watchmen ను కూడా oust చేస్తున్నారు ఎక్కడైనా కొన్నిగ్రామాలకు electricity వేస్తూఉంటె, అక్కడ మేముచెప్పినట్లు మీరు వోటుచేయలేదు కాబట్టి, అక్కడ మీకు electricity రాకుండా చేస్తున్నాము తరువాత minor irrigation schem s విషయంలోకూడ, వాటిని మొదలుపెట్టి ఇప్పుడు కొంత grants లేవు అని అట్లే ఆపిఉంచిఉంటే అవి అట్లాగే ఆగిపోతాయి వాటిని తీసుకోడానికి వీలులేదు అని చెప్పి కొంతమంది పెద్దలు దానికోసం పూనుకొని ఆవిధంగా ప్రచారముచేస్తున్నారు దీనికంతటికి జిల్లా అధికారి యొక్క మద్దతుకూడా ఉన్నదేమోఅనే అనుమానము కలుగుతున్నది కాని ఆలాంటి పరిస్థితులలో ముఖ్యంగా ప్రజలలో ఒకవిధమైన ఆందోళన, అలజడి చెలరేగుతున్నది మాజిల్లాకు సంబంధించిన మంత్రిగారికి ఈ విషయంతెలుసు కాబట్టి అటువంటివారి దృష్టికి బాధఅయినప్పటికి తేక తప్పడంలేదు వాటిని ఇప్పటినుంచి అయినా సరిఅయిన మార్గములో పెట్టవలసిందిగా నేను వారిని ప్రార్థిస్తున్నాను తరువాత ఈ famine affected areas లో minor irrigation schemes కు electricity కి ఎక్కువప్రాధాన్యం ఇవ్వవలసిందిగా మొట్టమొదటినుంచి ప్రభుత్వవిధానము ఆవిధంగా వుంటూవచ్చింది కనుక ఇప్పటినుంచి కూడా ఎక్కడైతే ముఖ్యంగా famine affected areas ఉన్నాయో, ఎక్కడైతే పెద్దపెద్ద projects కట్టడానికి వీలుఉండదో ఎక్కడైతే చిన్నచిన్న minor irrigation schemes కట్టడానికి వీలులేకుండా, ఎక్కడ sources లేకుండా ఉంటుందో, sources ఉంటేకూడా క్రింద projects లో ఉన్నందువల్ల ఎక్కడైతే అవకాశంలేకుండా పోతుందో అలాంటిచోట్లకూడా తొందరగా ఈ minor irrigation schemes అమలు జరిపిన తరువాత electricity కూడా

ఇవ్వవలసి ఉంటుంది ఎందుకంటే మోటారుద్వారా కపిల తీసి వ్యవసాయం గిట్టుబాటుగాక దేశాల వెంటపరిగెత్తి కూలినాలిచేసుకొనేటటువంటి ప్రజలు ఆప్రాంతాలలో ఉన్నారు అలాంటిప్రాంతాలను ముఖ్యంగా రక్షించాలంటె, అటువంటి చోట్ల rural electrification కు minor irrigation కు ప్రాధాన్యత ఇవ్వాలని మనవిచేస్తున్నాను పోతే, సమితుల విషయంలో funds పూర్తిగా release కానటువంటి పరిస్థితి ఉన్నది ఇందాకా పెద్దలు శ్రీ రంగయ్యగారు చెప్పారు అదేమాదిరి పరిస్థితి ప్రతిచోట ఉన్నది ముఖ్యంగా పోయిన సంవత్సరం ఎక్కడైతే drought conditions ఉన్నాయో, అక్కడ grants ఇస్తాము, మొదలు పెట్టండి పనులు అన్నారు ఆ సందర్భంలో పనులు విపరీతంగా జరిగినాయి మరి నయాపైసాకూడా సమితులకు funds ఇవ్వలేదు అందుచేత చేసినటువంటి రోడ్ల పనులకు సంబంధించిగాని, త్రవ్వించినటువంటి drinking water wells కు సంబంధించిగాని, bills రాకుండా బాధపడుతున్నారు ఈ విషయంలో సత్వరమైన చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను అంతేకాదు, మిగతా సమితి కార్యక్రమాల విషయంలో grants రావడం లేదు అయితే ప్రభుత్వము దగ్గర finance కూడా క్లిష్ట పరిస్థితిలో ఉన్నది కాబట్టి మరి ఇదివరకు ఇవ్వకపోయినప్పటికీ ఇకముందైనా వెంటనే చర్య తీసుకొని ప్రజల బాధను తీర్చవలసిందిగా కోరుతున్నాను ఇక Primary Health Centres ఉన్నాయి ఇవి చాలా backward areas లో ఉంటున్నాయి వాటికి ఇచ్చే grants ఏమాత్రం సరిపోవడం లేదు వాటికి మొత్తం మీద సమితికి 32 వేల రూపాయలు ఇస్తారు కాని ఆ staff జీతాలు మందులు మొదలైన ఖర్చులు 36 వేలు అవుతుంది ప్రభుత్వము ఇచ్చే 32 వేలు పోతే, ఇంకి 4 వేల రూపాయలు సమితి general funds లో నుంచి పెట్టుకోవాలి సమితి general funds చాలా meagre గా ఉంటాయి వాళ్లకు వచ్చే రెవిన్యూ చాల తక్కువ Backward areas లో 3, 4 Ayurvedic dispensaries ఉంటె, అవన్నీ ఈ funds ను మింగేస్తున్నాయి ఏ మాత్రం డబ్బు లేకుండా అక్కడ ప్రజలు భీభత్సం చెంది medical aid లేకుండా ఉంటున్నారు ఒక M B B S డాక్టరు కూడా లేకుండా ఉన్నటువంటి సమితులు చాలా ఉన్నాయి ఇలాంటి చోట్ల Health Centres కోసం ప్రజలు ఎక్కువగా అడుగుతూ ఉంటారు అలాంటి పరిస్థితులలో ప్రజలకు అక్కడ మేము నచ్చ చెప్పడము కూడా చాలా కష్టము ముఖ్యంగా Health Centres లో ఉండే staff కు జీతాలు విపరీతంగా ఉన్నాయి కాని ప్రజలకు ఉపయోగపడే రీతిగా అవి లేకుండా పోతున్నాయి ఒక తలనొప్పి వచ్చినా, దానికి మందు ఇచ్చే అవకాశాలు లేకుండా ఉన్నాయి Staff ను నిజంగా చాలావరకు తగ్గించవచ్చు Health Inspectors ఇద్దరు Health Visitors ఇద్దరు ఈ మాదిరిగా ఉంటున్నారు సమితులలో పొదుపు చేయాలంటె, ఈ S E O's ను ముఖ్య సేవికులు, గ్రామ సేవికులు వీరిని తగ్గించవచ్చు. ముఖ్యంగా సమితులలో అవసరమైనచోట పెట్టవచ్చుగాని అవసరం లేనిచోట తీసివేయడం మంచిది ఎందుక . దానివలన ప్రభుత్వ ద్రవ్యం దుర్వినియోగం అవడమే కాకుండా ప్రజలలో కూడా ఇట్లాంటి staff ఎందుకు వీళ్ల బ్రతకడానికా మేము పన్నులు కట్టడం అనేట్లటువంటి ఒకవిధమైన భావము కలుగుతుంది ముఖ్యంగా ఈ సందర్భంలో ధరలు విపరీతంగా

పెరిగిపోతున్నాయి మామూలు ne ఇప్పాంటివేకాకుండా b c.wa d e.లో జొన్నలు రాగులు ఇవి కూడా రూపాయికి శెరు 1½ శేరు కూడా దొరకనటువంటి పరిస్థితులలో ప్రజలు బాధపడుతున్నారు ఆలాంటి పరిస్థితులలో prices కూడా control చేయవలసిన అవసరం ఉన్నది Control చేయకపోతె ప్రజలు అక్కడ బ్రతికడానికి అవకాశము లేకుండా పోతుంది ముఖ్యంగా భూమి శిస్తు రద్దు చేయాలని సభ్యులు కోరుతున్నారు కాని ఒకవేళ భూమి శిస్తు రద్దు చేయడానికి సాధ్యపడక పోయినప్పటికీ మళ్లీ additional tax వేయకుండా ముఖ్యంగా కిరిసెం బీద మధ్య తరగతి మీద పడకుండా, పైతరగతి వాళ్ల మీద వేసినా ఫలవాదేదు ఇట్లాంటి పరిస్థితులలో బీద మధ్య తరగతులను నిర్వహాయించడానికి ఒక limit పెట్టి ఆ limit లోపల పూర్తి మినహాయించకపోయినా, వెనుకబడిన ప్రాంతాలలో అయినా పన్నులు పడకుండా చేయవలసి యుంటుందని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను చాలామంది ఈ prohibitionను scrap చేస్తే బాగుంటుందని అంటున్నారు నేను వారిలో ఏకీభవిస్తున్నాను ప్రజలందరు కూడా అదే అభిప్రాయంతో ఉంటున్నారు ముఖ్యంగా సభ్యులలో కూడా ఏ కొద్ది మందో తప్ప చాలా మంది కూడా ఈ prohibition ను scrap చేస్తే బాగుంటుందని అనుకొంటున్నారు అంతేకాకుండా ఈ సమితులలో గాని ఇతర గవర్నమెంటు ఆఫీసులలో గాని అనవసరమైన staff ను retrench చేయడం వలన మిగతా ఉపయోగకరమైన కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఉంటుంది తరువాత పేదలకు, హరిజనులకు భూములు ఇచ్చే విషయంలో assignment of land విషయంలో చాలా జాప్యము జరుగుతున్నది మామూలుగా భూములకు పట్టాలు కావాలంటె క్రింద గ్రామాధికారుల నుంచి తాశీల్దారువరకు tip చేసేవారికి అవకాశం ఉంటుంది, మిగతా వారికి ఏమీ జరగకుండా పోతున్నది అటువంటి పరిస్థితులలో, తాశీల్దారు ఒక గ్రామంలో 1 2 రోజులు camp చేసి అక్కడ స్వయంగా ప్రజల కిష్టాలు విచారించి వాళ్ల బాధలు తీరిస్తే బాగుంటుంది నిజంగా పేదలకు పట్టాలు ఇస్తుంది ప్రభుత్వము మాకు సహాయం చేస్తుంది అనే విశ్వాసం కూడా ప్రజలలో లెకుండా పోతున్నది ఎందుకంటె నిజంగా పేదలు, హరిజనులు అక్కడ సేద్యం చేసుకొని బ్రతకడానికి వీలులేనటువంటి పరిస్థితులు ఉంటున్నాయి వేరే రైతు ఎవరైనా అర్జి చేతి పెట్టించి ఆ రైతు అతనికొరకు వందో, 2 వందలో, 5 వందలో ఖర్చు పెట్టి అతని పేరట పట్టా తీసుకొని వచ్చేటటువంటి పద్ధతిలో అయితే వస్తుంది గాని మామూలు పేద ప్రజలు ఎవరుగాని తాలూకా ఆఫీసుకు పోయి చెప్పుకోడానికి కూడా అవకాశాలు లేని పరిస్థితులు ఉన్నాయి. డబ్బు ఉంటె తప్ప పట్టాలు రావు కనుక ప్రభుత్వము మా బీదలకు పట్టాలు ఇచ్చేటటు వంటి మార్గము ఆలోచించాలి తరువాత ముఖ్యంగా social welfare విషయంలో మన బడ్జెటులో ఎంత critical situation వచ్చినప్పటికీ ఇందులో ఎక్కువ అవకాశం కల్పించవలసియున్నది ముఖ్యంగా హరిజనవాడలలో వారు ఉండేదానికి వీలులేనటువంటి పరిస్థితులు ఉన్నాయి వారికి స్థలాలు చేప్పు ఉన్నప్పటికీ అక్కడ ఇళ్లు కట్టుకోవడానికి వీలు లేకుండా ఉంటుంది అయితే హరిజనవాడలలో అన్నిచోట్ల వారికి ఇళ్లు కట్టించాలంటె ప్రభుత్వానికి శక్తి లేకపోవచ్చు కనుక కనీసం వారు పూరిళ్లు వేసుకొనే దానికైనా వారికి ప్రభుత్వము సహాయం చేస్తే బాగుంటుంది తరువాత hc te's కు subsidy ఇస్తున్నారు అది దుర్వినియోగం జరుగుతున్నది

మామూలుగా ఆ hostels లో ఎక్కువమంది పేర్లు వ్రాసి grant తీసుకొని కొద్దిమందికే ఉపయోగిస్తున్నారు అనేక కారణాలవల్ల రాజకీయ కారణాలవల్ల ఈ విషయంలో అన్యాయం జరుగుతున్నది ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో, వారు అడగడానికి వీలు లేనటువంటి పరిస్థితులలో, వాళ్లకు అటువంటి అవకాశాలు లేకుండా పోతున్నాయి ఇటువంటి పరిస్థితులలో, మన బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఆదర్శమైన పరిపాలన సాగించి South లో మనది ideal State అని అనిపించుకొంటుందనే విశ్వాసము నాకు ఉన్నది Competition తో అక్కడక్కడ ప్రతిపక్షప్రభుత్వాలు ఏమి చేసినప్పటికీ వాటికి మన ప్రభుత్వము చెదరకుండా తొణకకుండా వాళ్లకంటె మంచి విప్లవాత్మకమైన మార్పులు తీసికొని వస్తుందని నమ్ముతూ తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె బుచ్చిరాయుడు (కొవ్వూరు) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి బడ్జెటు ప్రసంగం చూస్తే అది ప్రజలకు ఏవిధంగాను ఆశాజనకంగా లేదని మన రాష్ట్రాభివృద్ధికి ఏ విధంగాను తోడ్పడదని అభిప్రాయపడుతున్నాను ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ అనేక ప్లాన్సు వేస్తున్నాము అనేక రకాలుగా చేస్తున్నాము, గాని అనేక కారణాల వల్ల పొరపాట్లు జరుగుతున్నవని చెప్పుకుంటూ తమ ప్రసంగం గావించారు అయితే ఒక కుటుంబములో యజమాని బాధ్యతతో సక్రమంగా నడిస్తే మిగతా సభ్యులుకూడ అదేవిధంగా అనుసరించడానికి వీలుంటుంది అదే విధంగా అధికార పార్టీ సరైన పంథాలో వెళ్లి సరైన కార్యక్రమం తీసుకుంటే దేశం అభివృద్ధి చెందడానికి వీలు పడుతుంది Failure కు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలి కాని ప్రతిపక్షాలకు సంబంధం లేదు కాంగ్రెసు పార్టీ గత 20 సంవత్సరాల నుంచి పరిపాలిస్తోంది ఆంధ్ర రాష్ట్రంలో యీ ప్రభుత్వంచేసిన చట్టాలుచూస్తే సవిస్తరంగా తెలుస్తుంది Prohibition విషయం చూస్తే ఒకే రాష్ట్రంలో రెండు చట్టాల క్రింద ప్రజలుఉండటం అసందర్భంగా ఉంది హైదరాబాదులో ప్రొహిబిషన్ లేదు కాబట్టి ఇక్కడ త్రాగిన వ్యక్తి కారులో ఎక్కి తెలంగాణా బార్డర్సు దాటి పైకి వెళ్లితే పోలీసు కాన్‌స్టేబుల్ పట్టుకొన్నా ఆయన డాక్టరు సర్టిఫికేటు తీసుకొంటే చట్టానికి బద్ధుడు అవుతాడు - అది శోచనీయమైన విషయం ఈ విధంగా అయితే చట్టం విఫలమవుతుంది తెలంగాణాలో కూడ ప్రొహిబిషన్ పెట్టండి కాని ఇక్కడ దానికి ప్రజావ్యతిరేకత వస్తుందని పెట్టుట లేదు ఆంధ్రలో మాత్రంవున్నది అక్కడ ఆంధ్రలో యీనాడు చూస్తే ప్రొహిబిషన్ డిపార్టుమెంటులో petty officer అని ఉంటాడు, చిన్న కానిస్టేబుల్‌తో సమానం కాని అతడు చాలా ఆనందంగా మేడలు కట్టుకొని భోగాలతో బ్రతుకుతున్నాడు మంత్రులకంటె ఎక్కువ ఆనందంగా బ్రతుకుతున్నాడు ఈ ప్రొహిబిషన్‌వల్ల ప్రభుత్వానికి ఆదాయం రాకపోగా ఆ డిపార్టుమెంటును maintain చేయడానికి ఎంతో ఖర్చు అవుతోంది కనుక ఇది తీసివేయాలి ఇది మన సాంఘిక ఆచారం దీనిని చట్టాల వలన రూపుమాపలేము మనలో change వచ్చి మనఃప్రవృత్తిలో మార్పువస్తే సాధ్యం అవుతుందిగాని చట్టాలవల్లకాదు ఇంకొక చిన్నఉదాహరణ వరకట్నాలవల్ల కమ్మవారిలో ఎక్కువ బాధగా ఉంది వరుడు ఇంటర్‌మీడియట్ అయితే ఒక రేటు ఇంజనీరు అయితె అంతకంటే ఎక్కువరేటు, ఇక, M.B.B.S. అయితే కట్నానికి అంతే లేదు విదేశాలకు వెళ్ళివచ్చినవానికి లెక్క వేయనే లేము ప్రభుత్వం చట్టం

చేసి, కట్నం పుచ్చుకొనుట తప్పు అన్నారు అది పాటింపబడుటలేదు కాని ఈ చట్టం రాకముందు ఒక సౌకర్యం ఉండేది ఏ కారణంచేతయినా భార్యాభర్తలలో తగువవస్తే కూతురి తరఫున ఆమె తండ్రి ఇచ్చినకట్నం recover చేసుకునే అధికారం ఉండేది ఈ చట్టమువల్ల ఆ తండ్రి కూతురి తరఫున కోర్టుకు వెళ్ళకుండ చేశారు ఇటువంటిది సంఘంలో మార్పులు తెచ్చివేయాలి గాని చట్టాలవల్ల ఏమియూ జరుగదు ఈ ప్రొహిబిషన్ రద్దుచేసి ప్రభుత్వ ఆదాయం పెంచవలెనని కోరుతున్నాను

పంచాయతీ సమితులు—అనగా Block Development Offices – వాటిని గురించి ప్రజలఉద్దేశ్యం ఏమంటే —They are not Block Development Offices but they are only to block the development—అని ఇవి అభివృద్ధి నిరోధానికేగాని అభివృద్ధిచేయుటకు ఏమి ఉపయోగపడవు ప్రభుత్వపక్షానికి జేబుసంస్థలుగా ఉంటున్నవి నేను సమితి సభ్యుడను మంత్రి రాఘవులుగారుకూడ అక్కడ సభ్యులు మా గోపాలపురం సమితిలో ఏమి పనులు కావడంలేదు, రెండు సంవత్సరాలు standing committees పనిచేయకుండ ఆ యమ్ యల్ ఏ గారు ఆయన తమ్ముడు సమితి ప్రెసిడెంటు ఉండి మా సమితికి ఒక్క అణాకూడ ఖర్చుపెట్టలేదు ఆఫీసర్సు మాత్రం జీతాలు పుచ్చుకొంటారు ప్రజలకు ఏమీ ఉపయోగం లేకుండా ఉన్నది మొన్నటి ఎన్నికలలో మా నిడదవోలు సమితిలో ప్రెసిడెంటు 80 మంది సెకండరీగ్రేడు టీచర్సును సెలవు పెట్టించి, అక్కడ టెంపరరీవారిని వేసి ఎన్నికల కోసం ఉపయోగించుకున్నారు, సమితులను వారి పురోభివృద్ధికి ఉపయోగించుకుంటున్నారుగాని, ప్రజలకు తోడ్పడుటలేదు ప్రజలమీద పన్నులు వేయివచ్చునుగాని ఆ పన్నులు నూటికినూరుపాళ్లు ప్రజలకు ఉపయోగపడతాయనే విశ్వాసం ఒకటి వుంటే ఒకటికి ఐదు రూపాయలు యింకా ఇవ్వడానికి ప్రజలు సిద్ధపడుతారు కాని ఆ ఇచ్చిన దానిలోనే రూపాయిలో పావలాకూడ ప్రజలకు వినియోగపడకపోతే ప్రభుత్వానికి ఏమి ఇచ్చినా ప్రయోజనం లేదని వెనుకంజ వేస్తారు కనుక ప్రజలమీద వేసిన పన్నులు దుర్వినియోగం చేయకుండ సక్రమంగా ఖర్చుపెట్టాలి కాని అట్లా జరగడం లేదు కాబట్టి ప్రజలమీద పన్నులువేస్తే యివ్వడానికి సిద్ధంగా లేదని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) —అధ్యక్షా, ఒకటి, రెండు ముఖ్యసమస్యలను ప్రభుత్వం ముందు పెట్టుతున్నాను ముఖ్యమంత్రిగారు సానుభూతితో పరిశీలించి యీ సమస్యల పరిష్కారానికి సహాయపడగలరని విశ్వసిస్తున్నాను మనం ముఖ్యంగా ఆహారధాన్యాలను అదనంగా పండించాలని అనుకొంటున్నాము దానికి పెద్ద పెద్ద ప్రాజెక్ట్సు నిర్మాణానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉన్నది, కాని మాటల్లో చిన్న చిన్న నీటి వసరులు అభివృద్ధి చేయాలన్నది ఉన్నా అది చేతల్లోమాత్రం కొంత వదలివేయబడుతోంది మేము 1952 నుంచి ప్రభుత్వానికి విన్నవించుకుంటే 1958 నాటికి ప్రభుత్వం కనికరించి చీరాల ఫిర్కాలో ఉన్న సముద్రప్రాంతపు గ్రామాలలోని కరువు ప్రాంతాలకు నీటి వసరులు కల్పించడానికి దయతో అంగీకరించారు అయితే దాని తాలూకాకు Head works 10 వేల ఎకరాలకు వీలుగా ఏర్పాటుచేశారు అది flow irrigation కాదు Lift irrigation—తోటవారిపాలెం పంపింగ్ స్కీము Head works అంటే కుమ్మమూరు కెనాల్ లో ఏర్పాటుచేసిన సైఫన్ గాని లేక పంపింగ్

స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సామగ్రిగాని 10 వేల ఎకరాలకు పైగా ఏర్పాటు చేశారు కాని 5 వేల ఎకరాల మేరకుమాత్రం కాలువలు త్రవ్వారు ఇంకా 5 వేల ఎకరాలకు ఆ కాలువలు పొడిగించవచ్చును పొడిగిస్తే చీరాల ఫిర్కా పల్లెటూళ్ళలో గరువు భూములు అన్నింటికీ నీటివసరు ఏర్పడుతుంది అదనంగా యీ 5 వేల యెకరాల కొరకు కాలవలకు చిన్నచిన్న కల్వర్టులకు ఖర్చుపెట్టవలసినది మూడు నాలుగు లక్షల వ్యయానికి మించదు దానివల్ల దాదాపు 10 వేల టన్నులధాన్యం అదనంగా పండించడానికి వీలుంటుంది రొంపేరు అభివృద్ధి చేయాలనే ఆలోచనతో దానికి straight cuts ఏర్పాటుచేశారు అది పార్లెడ్రయిన్ సరాసరి సముద్రములో పడుతుంది Old drain చిన్న గంజాం ప్రక్కగా వెళ్ళి సముద్రములో పడుతుంది మధ్యలో వేటపాలెం నుంచి straight cut తెచ్చి దానిని కుందేరులో పడేశారు అది బాపట్ల తాలూకాలో వెదుళ్ళపల్లెనుండి గరువు భూములలో ప్రయాణంచేసి చినగంజాం వరకు వెళ్ళి ఓల్డ్‌రొంపేరు పేరుతో పడుతుంది కాని కొత్తగా తీసిన రొంపేరు straight cut తీసుకవచ్చి కుందేరులో పడవేసినందువల్ల దాదాపు 2 వేల ఎకరాలు గత నాలుగయిదు సంవత్సరాలలో ముంపుకు లోనవుతున్నవి రొంపేరులో వచ్చేనీరు—పర్చూరువాగు సత్తెనపల్లి తాలూకా, నర్సారావుపేట తాలూకానుంచి flood water వస్తుంది అది కుందేరులో పడితే drain off చేయడానికి సాధ్యంగాక ఆ నీరు ఉత్తరానికి, దక్షిణానికి ప్రవహించి భూములను ముంచుతోంది కుందేరుకు ఇరుప్రక్కల దాదాపు రెండువేల ఎకరాలు spring channels తో సేద్యం అవుతుంది ప్రభుత్వం వారి flow irrigation తో సేద్యం అయ్యేవికావు, గరువుభూమి కాబట్టిసొసలు రైతులు త్రవ్వుకొంటారు దానిలోవచ్చే నీటితో ఆ రెండువేల ఎకరాలు సేద్యం అవుతున్నాయి కాని గత 4 సంవత్సరాలుగా యీ రొంపేరు స్ట్రెయిట్‌గావెళ్లి కుందేరులో పడటంవల్ల అది ఉత్తరంగా ప్రవహించి వెదుళ్లపల్లివరకు—మొత్తం 2 వేల ఎకరాలను ముంచుతున్నది దానికి 50, 60 వేల రూపాయలు ఖర్చుపెడితే— అక్కడ కట్టలువోసి కుందేరుకు ఏవైన షట్టర్స్ ఏర్పాటుచేస్తే యీ రొంపేరు స్ట్రెయిట్‌కట్ వాటర్ అంతా దక్షిణంగా ప్రవహించి సముద్రంలోకి వెడుతుంది అపుడు అది ఉత్తరంగా ప్రవహించి పొలాలను ముంచటం అన్నది జరగదు ఈ చిన్న విషయాన్ని ప్రభుత్వదృష్టికి తెస్తున్నా, డబ్బులేదనే కారణంగాగాని మరే ఇతర కారణాలవల్లగాని మొత్తంమీద ఇది జరగక —ప్రతిసంవత్సరం రెండు వేల ఎకరాల పంట నష్టం అవుతున్నది దీనిని గురించి ప్రభుత్వం తక్షణమే ఆలోచించవలసిన అవసరం ఉన్నది మేము సముద్ర ప్రాంతంలో ఉన్నవారము ఈ సముద్రప్రాంతంలో ఉన్నవారిని గురించి చాలా కాలంగా చెబుతూవచ్చాను అక్కడ చేపల పరిశ్రమను విశేషంగా అభివృద్ధి చేయటానికి అవకాశం ఉంటుందని చెబుతున్నాను ముఖ్యంగా డీప్ సీ ఫిషింగ్ డెవలప్ చేయాలన్న ఆలోచనతో యీ చేపల పరిశ్రమ పనివారికి ఒక కేంద్ర సహకార సంఘాన్ని ఏర్పాటు చేశాము ఈ కేంద్ర సంఘం ద్వారా యీ డీప్ సీ ఫిషింగ్ ఓడరేవు ప్రాంతంలో అభివృద్ధిచేసి, అక్కడ ఉన్నటువంటి వేలాది చేపల పనివారికి వృత్తి కల్పించటమే కాకుండా మన ఆహార సమస్యను కొంతవరకు పరిష్కరించటం సుసాధ్యమవుతుందని మన జాతీయ సంపద పెంచటానికి వీలవుతుందని—ఆలోచన చేస్తే, దీనిని తీసుకువెళ్లి డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్‌కు అంటగట్టారు ఆయన ఎక్కడెక్కడ ఏమి చేస్తున్నారో తెలియదుగాని, ఓడరేవుకు సంబంధించినంతవరకు

అక్కడి చేపల పనివారిని అభివృద్ధిచేయటానికి ఒక కానీ వ్యయం చెయడమన్నది డైరక్టర్ ఆఫ్ ఫిషరీస్ చేయలేదు. సముద్రప్రాంతంలో ఉన్న జాలరులను అభివృద్ధి చేయాలి. వారి జీవన పరిస్థితి బాగుపర్చాలి. వారి పరిస్థితి మనం అక్కడకువెళ్ళి చూస్తే తెలుస్తుంది. వారు గొంగి కట్టుకొంటారు. వారు ఉదయమే సముద్రంలోకి వెడతారు. సాయంత్రం ఐదుగంటలకు తిరిగివస్తారు. వారు పట్టిన చేపలను సరాసరి చీరాలకు చేర్చుకొనటానికికూడ వారికి సరాసరి రవాణా సౌకర్యాలు లేవు. ప్రభుత్వం వారికి వీలైన ప్రాంతంలో కొంత అభివృద్ధిని సాగించి, చీరాల ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, అక్కడ చేపల పనివారికి ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని చెబితే ఏమాత్రం అతిశయోక్తి లేదని ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవిచేస్తున్నాను. ఓడరేవు విషయం ముఖ్యమంత్రిగారికి తెలిసినదే. పూర్వం మన వర్తకవాణిజ్యం అంతా బ్రహ్మాండంగా యీ ఓడరేవుద్వారా జరిగేది. చీరాలకు మూడుమైళ్ల దూరంలో ఓడరేవు ఉంది. పేరుకు ఓడరేవుతప్ప దానిని ఓడరేవుగా రూపొందించటానికి కావలసిన ప్రయత్నాలుచేయవలసినదిగా ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసుకొన్నాము. ఇవాళ పండిన పొగాకు ఎగుమతి కావాలంటే మనం మద్రాసురేవుకు వెడుతున్నాము. పొగాకు, గుడ్డలు, మెరప, పప్పెస్ ఎగుమతి కావాలంటే మద్రాసు రేవుకు వెడుతున్నాము. మన వర్తక వాణిజ్యమంతా అభివృద్ధికావటానికి చీరాల సమీపంలో ఉన్న ఓడరేవును — దానిని ఓడరేవుగా రూపొందించజేయాలని దాదాపు ఏడెనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వానికి మనవిచేసుకొంటున్నాము. బహుశా ఇది కేంద్రం తాలుకు విషయమని రాష్ట్రప్రభుత్వం త్రోసిపుచ్చేదానికి ప్రయత్నం చేయవచ్చును. కాని, అది న్యాయం కాదని మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వానికి నచ్చచెప్పి, చీరాల సమీపంలో ఉన్న వోడరేవును ఓడరేవుగా అభివృద్ధిచేసి మన వర్తకవాణిజ్యాల అభివృద్ధికోసం సహాయపడవలసినదిగా ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. భూమి శిస్తురద్దుచేయాలని చాలామంది వాదిస్తున్నారు. నాకు యీవాదనలో న్యాయం ఏమీ కనుపించటంలేదు. ఆస్తి ఉన్నవారిమీద పన్ను రద్దుచేసి ఏదో దుర్వ్యసనానికి లోబడిన అమాయకులు అజ్ఞానులు అయినవారికి తప్ప త్రాగించి ఆ వచ్చే ఆదాయంతో రాష్ట్రాభివృద్ధి చేయాలని చెప్పటం—ఇది మానవత్వం అనిపించుకొంటుందో, లేక, మానవత్వానికి అతీతమైన పరలోక గుణం అనిపించుకొంటుందో నాకు అర్థం కావటం లేదు. సర్వసాధారణమైన ఆర్థికసూత్రం—ఆస్తిపాస్తులు ఉన్నవారిపై పన్నుల విధానాన్ని ప్రవేశపెట్టి తద్వారా ఆదాయం రాబట్టి దేశపురోభివృద్ధికి, జాతిఅభివృద్ధికి రాష్ట్రాభ్యుదయానికి కృషిచేయాలి. ఏదో దుర్వ్యసనానికి లోబడినటువంటి అమాయకులు, అజ్ఞానులు కొంతమంది ఉంటే, వారికి కల్లు, సారా అంగళ్లుపెట్టి వారిమీద డబ్బు వసూలుచేసి ఆ డబ్బుతో మన ప్రాజెక్టులు రోడ్లు నిర్మించుకోవాలని, కాలేజీలు పెట్టుకోవాలని, భోగాలు అనుభవించాలని చెప్పేది—మరి, అది ఏలాంటి సాంఘిక న్యాయమో అర్థం కానటువంటి విషయమని నేను మనవిచేస్తున్నాను. మనసాంఘికన్యాయం ఏమిటంటే—మనం—దేశంలో క్రిందివాడు అభివృద్ధికావాలని, పైవాడు క్రిందికి దిగాలని సామ్యవాదాన్ని యీ దేశంలో ప్రవేశపెట్టాలని ఒకవైపున చెబుతున్నాము. త్రాగుడులాంటి దుర్వ్యసనాలు ఎన్నో ఉన్నవి. ఒక్క త్రాగుడుమాత్రమే దుర్వ్యసనం కాదు! జూదం ఆడటం, వ్యభిచారం చేయటం, చుట్ట త్రాగటం ఇవన్నీ దుర్వ్యసనాలే. ఇవాళ అనేక దుర్వ్యసనాలు సమాజంలో ఉన్నవి.

శ్రీ జి బి అప్పారావు — అధ్యక్షా ఇపుడు వారు చెప్పిన సాంఘిక న్యాయం తెలంగాణా ప్రాంతంలోకూడ ప్రవేశపెట్టడానికి ఆ గౌరవ సభ్యులు ప్రయత్నం చేస్తే బాగుంటుంది గౌరవ సభ్యులు చెప్పే ఆ మానవత్వాన్ని, ధర్మాన్ని సాంఘిక న్యాయాన్ని అహింసన వారు తెలంగాణా ప్రాంతంలోకూడ ప్రవేశపెట్టి ఇక్కడకూడ ప్రొహిబిషన్ పెడితే చాలా మంచిది

శ్రీ ప్రగడ కోటయ్య — అది ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచిస్తుంది ప్రతిపక్ష సభ్యులందరూ యీ సాంఘికన్యాయాన్ని తెలంగాణా ప్రాంతంలో ప్రవేశపెట్టాలని కోరితే

శ్రీ టి నాగిరెడ్డి — సాంఘిక న్యాయమని — ఆ గౌరవ సభ్యులు చెబుతున్నారు మేముకాదు అడగవలసింది, సాంఘికన్యాయమని వారు అంటున్నారుకదా? తెలంగాణాలో కూడ ప్రొహిబిషన్ పెట్టమని వారు ఎందుకు అడగకూడదు ?

శ్రీ ప్రగడకోటయ్య — మొత్తం హవుస్, మనం అందరం ప్రభుత్వాన్ని బలపరిస్తే, ప్రభుత్వం తప్పనిసరిగా ఆ సమస్యనుకూడ పరిశీలిస్తుందనే విషయం తమకు మనవిచేస్తున్నాను. ఇది సాంఘికన్యాయం — అవునా, కాదా, అన్నది మీరు ఆలోచించి చెప్పండి ప్రొహిబిషన్ తీసివేసి కల్లు సారా అంగళ్లుపెడితే డబ్బు వస్తుంది. యీ దుర్వ్యసనంమీద ఆదాయం రాబట్టవచ్చును అని అంటే — మిగతా దుర్వ్యసనాలను ఆధారం చేసుకొనికూడ డబ్బు సంపాదించవచ్చును ఇవాళ జూదం ఆడటానికి ప్రభుత్వం లైసెన్సు ఇవ్వటానికి ప్రయత్నంచేస్తే కావలసినంత డబ్బు వస్తుంది ప్రభుత్వం వ్యభిచారనిర్మూలనానికి శాసనం చేసినా, ఇవాళ ప్రతి బస్తీలో వ్యభిచారగృహాలు ఎన్నో సాగిపోతున్నవి పోలీసు దాడి చేస్తున్నారు కాని యీ వ్యభిచార గృహాల నిర్మూలన యీ పోలీసులకేమీ కావటంలేదు అందుచేత ఇవాళ దానికికూడ లైసెన్సింగ్ పెడితే ప్రభుత్వం కోట్ల రూపాయలు సంపాదించవచ్చును అట్లాగే ఏ దుర్వ్యసనాన్ని ఆధారం చేసుకొని అయినా ప్రభుత్వం డబ్బు సంపాదించటం అసాధ్యం కాదని మనవిచేస్తున్నాను అట్లా మనం ఆలోచించకూడదు ఇవాళ గ్రామాలలో ఉన్న ప్రజలు సాధారణమైన రైతుకంటె అదనమైన పన్నుభారాన్ని భరిస్తున్నాడన్న విషయం మనవిచేస్తున్నాను ఇవాళ నేను ఆహారధాన్యాలమీద అమ్మకం పన్ను చెల్లిస్తున్నాను మిగతా ఇతర వస్తువులమీద అమ్మకం పన్ను చెల్లిస్తున్నాను కాని, ఇవాళరైతు తాను కొనుక్కోవలసిన ఆహారధాన్యాలు లేవు వాటిపైన అతను అమ్మకం పన్ను చెల్లించవలసిన అవసరం లేదు ఇవాళ సాధారణ మైన కార్మికుడు రోజుకు 2 రూ నెలకు 60 రూ సంపాదించుకొంటే, ఇందులో నూటికి ఆరు రులకు తగ్గనటువంటి పరిమాణంలో అన్ని రకాల పనులు అతడు చెల్లిస్తున్నాడు కాని అదే పన్ను రైతు దగ్గరకు వస్తే ఏమీ ఉండదని మనవి చేస్తున్నాను ఇవాళ భూమిశిస్తు రద్దు చేయాలని కాకుండా — ఇవాళ ఉన్న పరిస్థితి బట్టి భూమిశిస్తును రి జ్ చేయండి ఎపుడో 30 సంవత్సరాలనాడు తరాలు నిర్ణయించారు ఆనాడు తరాల నిర్ణయం జరిగినపుడు చౌడుభూమిగా ఉన్నది ఇపుడు మంచిభూమిగా ఉంది కృష్ణా, గోదావరి డెల్టా క్రింద ఉన్న భూములలో యీ ఒండ్రు అంతా ప్రవహించటంవల్ల ఆ భూములన్నీ సారవంతమైన భూములుగా మారాయి అక్కడి చౌడు అంతా పోయింది ఆనాటి తరాలన్నీ మార్పు

చెందాయి అందువల్ల భూములన్నీ రీసెటిల్‌మెంట్ చేయించి యీ భూములు ఏ విధంగా ఉన్నాయి ఇందులో నైట్రేట్ ఉందా కాల్షియమ్ ఉన్నదా అన్నది సాయిల్ టెస్టులు చేయించి ఘాసారాన్ని ఆధారంగా చేసుకొని దానిపైన పన్నుల విధానం రూపొందించాలి అంతేగాని భూమి ఆస్తి ఉన్నవారికి పన్ను లేకుండా చేయాలనేది సాంఘిక న్యాయానికి విరుద్ధమైన విషయం కాబట్టి, కాంగ్రెస్‌పార్టీగాని యీ మన ప్రభుత్వంగాని దానిని ఆ రూపంలో ఆలోచిస్తుందని నేను అనుకోవటంలేదు చిన్నవారికి సహాయం చేయవలసినదే పెద్దవారిపై బరువు పడవలసినదే ఇవాళ గ్రేడెడ్ టాక్సేషన్ పనికి వస్తుందా? తరాల విధానం పనికి వస్తుందా. లేక ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్స్ పనికివస్తుందా యీ విషయాలన్నీ చాలా ప్రశాంత చిత్తంతో పరిశీలించి ఒక నిర్ణయానికి రావటం అవసరమని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ టి నాగిరెడ్డి - అధ్యక్షా ప్రగడకోటయ్యగారు మంచి సలహా ఇచ్చారు ఇక్కడ ప్రొహిబిషన్ రద్దు అయినా చేయండి లేకపోతే వ్యభిచార గృహాలకు లైసెన్సు అయినా ఇవ్వండి అని మంత్రిగారికి సూచన చేశారు ఆ సూచన మంత్రిగారు జాగ్రత్తగా ఆలోచించాలి ఎందుకంటె వారి పార్టీవారే ఆ సలహా ఇచ్చారు గనుక

శ్రీ ప్రగడ కోటయ్య —అధ్యక్షా, నేను ఆ సూచన ఇవ్వలేదు దుర్వ్యసనాలను ఆధారం చేసుకొని డబ్బు సంపాదించటానికి చాలా మార్గాలున్నాయని చెప్పాను ఆ సూచన నేను ఇవ్వలేదు

శ్రీ టి నాగిరెడ్డి —వారు ఇక్కడ ఇచ్చిన ఉపన్యాసంబట్టి, దాని అర్థం అదిగాక మరి ఏమిటో నాకు అర్థం కాలేదు ఆ దుర్వ్యసనాలను అరికట్టడానికి ప్రభుత్వం ఏమైనా స్టెప్స్ తీసుకొంటుందా ?

మిస్టర్ చైర్మన్ —గౌరవ అపోజిషన్ లీడర్లకు మనవి చేసేది—అసలు సభ్యులకు యిచ్చిన కాలం 10 నిముషాలు బుచ్చి అప్పారావుగారు మాట్లాడినప్పుడు 40 నిముషాలు time తీసుకొన్నారు వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని శాసన సభ్యులు అంతా విన్నారు ఎవరూ ఏమి చెప్పలేదు అలాగే యితర సభ్యులు మాట్లాడేటప్పుడు కూడ వారి ఉపన్యాసానికి అడ్డు రాకుండా మీ అభిప్రాయాలు మీ time వచ్చినప్పుడు చెప్పాలని మనవిచేస్తున్నాను

శ్రీ టి నాగిరెడ్డి —వ్యభిచారగృహాలు, ఆ గృహాలు, ఈ గృహాలు అని చాల మాట్లాడారు నీతిని గురించి మాట్లాడేటప్పుడు, ఎవరికైనా నీతి మీద ఉబలాటం ఉంటుంది అందుకని లేచాము లేకపోతే లేవము

మిస్టర్ చైర్మన్ — అలాంటప్పుడు మీకు time యిస్తారు అప్పుడు మాట్లాడవచ్చు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —Chair నుంచి మాట్లాడు తున్నారు కనుక ruling అవుతుంది Interruptions పనికి రావనో

మిస్టర్ చైర్మన్ —సభ్యులు మాట్లాడేటప్పుడు వారి time తీసుకోకూడదని,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య  మాట్లాడవద్దు అంటారా interruptions వద్దు అంటారా ?

మిస్టర్ చైర్మన్ —వేవి ఏదైన point ఉంటే చెప్పాలి గాని ఏమీ లేనిది వారు ఏదో చెప్పినప్పుడు మీరు ఆ విధంగా చెప్పడం మంచిది కాదని నా ఉద్దేశ్యము

శ్రీ సి వి కె రావు —Debates జరిగేటప్పుడు ఏ సభ్యుడు అయినా అభ్యంతరకరమైన విషయాన్ని చెప్పేటప్పుడు debate సక్రమమైన పంథాలో సాగడానికి మరొక సభ్యుడు clarification కోరడము, అభ్యంతర కరమైనటువంటిది మానమని కోరడం సవ్యంగా ఉంటుందని తమకు మనవి చేస్తున్నాను

శ్రీ ఓ పాండురంగారెడ్డి (గిద్దలూరు) —అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు 67-68 సంవత్సరమునకు ప్రవేశ పెట్టిన తాత్కాలిక budget ప్రతిపాదన విన్న తరువాత గవర్నరు ప్రసంగం విన్న తరువాత మనరాష్ట్ర అవసరాలన్ని చక్క తీరుతాయనే పెద్ద ఆశ కన్పించడం లేదు  అయితే కొన్ని మంచి పనులు ఈ budget లో ప్రవేశ పెడుతున్నారు  ముఖ్యంగా నీటి పారుదల, విద్యుచ్ఛక్తి  వ్యవసాయరంగంలో హెచ్చు నిధులను కేటాయించినారు  అది నిజంగా హర్షింపదగిన విషయం ఇంత మొత్తం కేటాయించిన ముఖ్యమంత్రిగారిని నేను అభినందిస్తున్నాను  ఇప్పుడు మూడు పంచవర్ష ప్రణాళికలు పూర్తి చేసుకొని మూడవ పంచవర్ష ప్రణాళికలో సుమారు రూ 1630 కోట్లు పైగా ఖర్చుపెట్టినాము  ఈడబ్బు ఖర్చు వలన జరిగిన ఫలితాలను చూసుకొన్నప్పుడు సరైన ఫలితాలు కలుగలేదని బాధ కలుగుతున్నది నాలుగవ పంచవర్ష ప్రణాళికలో మనం జరపబోయే అభివృద్ధి కార్యక్రమాలలో ఖర్చు పెట్టే నయాపైస సక్రమంగా ప్రజలయొక్క బాగోగులకు ఉపయోగ పడేటట్లు చూడవలెనని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను  4 వ పంచవర్ష ప్రణాళికలో 522 కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని ప్రణాళిక సంఘం వారు తుది నిర్ణయం చేసినారు దీనిలో కేంద్రం 280 కోట్ల రూపాయలు మనకు సహాయం చేస్తున్నది  242 కోట్ల రూపాయలను మన రాష్ట్ర నిధులనుంచి సమకూర్చు కోవలసిన బాధ్యత ఉన్నది ఈ మొత్తంలో 207 కోట్ల రూపాయలు వ్యవసాయానికి నీటి పారుదలకు కేటాయించడం జరిగింది  ఈ మొత్తం మనం సక్రమంగా ఉపయోగించు కున్నట్లయితే వాస్తవంగా రాబోయే సంవత్సరాలలో గ్రామ ప్రాంతాలకు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వ్యవసాయ రంగంలోనేమి నీటిపారుదల విషయంలోనేమి, గ్రామ ప్రాంతాలకు electricity supply చేయడంలోనేమి కొంత వరకు ఎక్కువ మేలు చేసుకోడానికి అవకాశం ఉన్నది  ఈ కేటాయింపులలో కూడ వెనుకబడిన ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని చేయాలి  ఇప్పుడు annual plan 66-67 లో 94 కోట్ల రూపాయలు ఖర్చుచేసినాము  దానికి కేంద్రం 61కోట్ల రూపాయలు సహాయముచేసినది 67-68 annual plan మనకు యింకా తుదినిర్ణయం కాలేదు  కేంద్రము 50 కోట్ల రూపాయలు మాత్రమే సహకారము చేయబోతున్నది  Annual plan వేసుకొనేటప్పుడు వెనుకబడిన ప్రాంతాలను ఎక్కువదృష్టిలో పెట్టుకోవాలి  అధ్యక్షా, తమకు తెలుసు  రాయలసీమ, తెలంగాణా, విశాఖపట్టణంలో కొన్నిప్రాంతాలు చాల వెనుకబడిన ప్రాంతాలు, వాటిని బాగుపరచడానికి ఎక్కువనిధులను కేటాయించాలి వెనుకబడిన ప్రాంతాలు, అభివృద్ధిచెందిన ప్రాంతాలకు డెల్టాప్రాంతాలకు తేడాలు

లేకుండా సమానస్థాయికి తేవడానికి ప్రయత్నం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది అట్లా చేసినప్పుడు మనయొక్క కష్టసుఖాలు కొంతవరకు తీర్చుకోడానికి అవకాశంఉంటుంది ఆహారసమస్య చాల గడ్డుసమస్యగా పరిణమించింది ఆధునిక పద్ధతులలో వ్యవసాయంచేస్తేతప్ప ఆహారసమస్య తీరడానికి అవకాశంలేదు ఉత్పత్తి కూడ ఎక్కువపెంచాలి ఇతరదేశాలలో మనం చూస్తున్నాము అమెరికా చాల చిన్న దేశం అయినప్పటికి వారు ప్రపంచంలో అన్నిదేశాలకు కొన్ని లక్షలటన్నులు supply చేస్తున్నారు ఎలాచేస్తున్నారు అంటే వారు మంచి ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేస్తున్నారు ఎక్కువపండిస్తున్నారు జపాన్ వరిసాగు చూస్తున్నాము జపాన్‌లో ఎకరానికి 80 బస్తాలవరకు పండిస్తున్నారు ఇక్కడి 10 బస్తాలు పండిస్తున్నారు అక్కడ భూమి కొద్దిగాఉన్నప్పటికి పంట ఎక్కువపండిస్తున్నారు అందువల్ల వారు యితరదేశాలకు ఎగుమతిచేసే స్థితికి వచ్చినారు అక్కడిరైతు ఆరకంగా బాగుపడుతున్నాడు మనదేశంలోకూడ ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేసే పద్ధతి ప్రవేశపెట్టాలి అదేవిధంగా pumping sets, electricity విషయంలో అనేకమంది గౌరవసభ్యులు చెప్పినారు రాయలసీమ ప్రాంతంలో నేను చెపుతున్నాను పొదిలినుంచి కంభం, గిద్దలూరు, మార్కాపురం 70 మైళ్లు లాగి line తెచ్చినారు. 1960 సంవత్సరంలో ఈ line తెచ్చినారు ఇప్పటికి 10 గ్రామాలకు కూడ విద్యుచ్ఛక్తి చేయలేదు అంటే ఏవిధంగా యిది ప్రభుత్వానికి గిట్టుబాటు అవుతున్నదో అర్థంకావడంలేదు 30 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినారు రు 30 లక్షలు 12 గ్రామాలకు విద్యుచ్ఛక్తి supply చేయలేదు అంటే ఎంతో బాధాకరంగాఉంటుంది ఎన్నికలసందర్భంలో గ్రామాలకు పోయినప్పుడు అనేకమంది అర్జీలుయిచ్చారు అంతకుముందుకూడ investigate చేసినారు చేసినప్పటికి ఆ గ్రామాలకు యింతవరకు electricity supply చేయలేకపోతున్నాము ఒక electricity scheme అమలు జరిపినప్పుడు కొన్ని మైళ్ళదూరం ఎలక్ట్రిక్ స్తంభాలు లాగినప్పుడు ఆప్రక్కన ఉన్న గ్రామాలకు current యివ్వలేకపోయినట్లయితే అది ఎంతో బాధాకరంగా ఉంటుంది పైగా ప్రభుత్వానికి ఏవిధంగా గిట్టుబాటు అవుతున్నదో అర్థంకావడంలేదు Electricity Engineer దగ్గరకువెళ్ళి Executive Engineer గాని Superintending Engineer గాని మాట్లాడినప్పుడు యిది commercial department, 10% రావాలి అంటున్నారు అది ఏవిధంగానో నాకు అర్థంకావడంలేదు 70 మైళ్ళు లాగి 10 గ్రామాలకు యిచ్చి వదలిపెడితే ఏవిధంగా 10% గిట్టుబాటు అవుతుందో అర్థంకావడంలేదు అందువలన ఎలక్ట్రిసిటి లైన్స్ లాగుతున్నప్పుడు ఆప్రక్కనె వున్న గ్రామాలకు కూడా సప్లయ్‌చేసినట్లయితే అధికోత్పత్తి సాధనకు చాలా ఉపయోగపడుతుందని తమద్వారా మంత్రిగారిదృష్టికి తీసుకువస్తున్నాను అందుకుగాను తప్పకుండా కృషిచేయవలసినదిగా కోరుతున్నాను

అదేవిధంగా సబ్సిడీ వెల్స్ విషయింకూడా వున్నది వెనుకబడినప్రాంతాలలో బావికి 750 రూపాయలు సబ్సిడీ యిస్తున్నారు నేను యీ సందర్భంలో ఒక విజ్ఞప్తి చేయదలచుకున్నాను రాయలసీమవంటి వెనుకబడినప్రాంతాలలో 750 గాక, 1,500 రూపాయలవరకూ బావులు త్రవ్వుకొనడానికి యివ్వవలసిన అవసరమున్నదని మనవిజేస్తున్నాను ఆవిధంగా పెంచుతారని ఆశిస్తున్నాను ఇదికూడా వ్యవసాయోత్పత్తికి చాలా ఉపయోగపడుతుంది అలాగే దేవరపేట నుంచి 15 లో మైళ్ళ

200 ఎకరాలలో అర్చన్లన్న వేశారు అనేక దావులు వున్నాయి అక్కడకూడా ఎలక్ట్రిసిటీ యిచ్చినట్లయితే ద్రాక్ష మొదలైన తోటలు అభివృద్ధిచెందడానికి అవకాశముంటుంది అక్కడ పెన్‌పర్సెంట్ గిట్టుబాటు కూడా అవుతుంది వారు అర్జియిచ్చారు ఎస్టిమేట్ వేశారు ఆ స్కీమ్ను యింకా శాంక్షన్ కాలేదు వెంటనే వాటికి డబ్బుకేటాయించి పని పూర్తిచేయించవలసినదిగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను

ఇంక, పరిశ్రమలవిషయంలో మనరాష్ట్రం ఎంతోవెనుకబడివుంది యితర రాష్ట్రాలతో పోల్చిచూసినట్లయితే అందువలన ప్రత్యేకంగా ప్రతిజిల్లాలోనూ పబ్లిక్-సెక్టర్‌లోగాని, ప్రయివేట్ సెక్టర్‌లోగాని ఒక మధ్యరకమైన పరిశ్రమను గనుక ఏర్పాటుచేసినట్లయితే మనరాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభవృద్ధి చెందడమేగాకుండా కొంతవరకు నిరుద్యోగ సమస్యకూడా పరిష్కారమవుతుందని మనవిజేస్తున్నాను

ఇంక, విద్యారంగమును గురించి కూడా రెండుమాటలు యీ సందర్భంలో చెప్పవలసివుంది ఈ విషయంలో మనం కొంతఅభివృద్ధి సాధించాము పాఠశాలలను ఎన్నో ఏర్పాటుచేసుకున్నాము మా కర్నూలుజిల్లాలో బి వి సుబ్బారెడ్డి, స్పీకర్‌గా ప్రెసిడెంటుగా వున్నప్పుడు పదహారు హైస్కూల్సుఉంటే యిప్పుడు 130 హైస్కూల్సు వరకూ ఏర్పాటుచేసుకున్నాం ప్రతిసంవత్సరం నాలుగువేలమందిదాకా పాఠశాలలనుండి బయటకువస్తూవుంటే వీరికి ఉద్యోగావకాశాలు ఎట్లాకల్పించాలనేది కూడా ఒక పెద్ద సమస్యగా తయారవుతున్నది అందువలన, గ్రామస్థాయిలో గృహపరిశ్రమలను గనుక అభివృద్ధిచేసినట్లయితే ఆయావృత్తులకు సంబంధించినవారు ఆ పనులను చేసుకుంటూ వుంటారు, తద్వారా కొంతవరకు యీ సమస్య పరిష్కారమవుతుందని సూచిస్తున్నాను

తరువాత, యీ భూమిశిస్తుకు సంబంధించి సుప్రీంకోర్టు నిర్ణయంవలన 20కోట్లవరకు మనకు నష్టంవస్తుంది 72 ఫసలీనుండి 75 వరకు అయిదుకోట్లు నష్టం అవుతుంది ఈ నష్టాన్ని భర్తీచేయడానికిగాను రైతులపై పన్నులు వేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు కాని, యీనాడు రైతు ఏవిధమైనపన్నును కూడా భరించలేని స్థితిలో వున్నాడు దీనివలన ఆహారోత్పత్తికూడా దెబ్బతింటుందని మనవిజేస్తున్నాను రైతులపై యింకేమి పన్నువేసినా లాభంలేదు అది మంచిది కాదుకూడా

ఇంక, అసలే నిరుద్యోగసమస్యతో బాధపడుతుంటే, యిందులో రిట్రెంచ్-మెంటు అంటున్నారు ఇది న్యాయంకాదు అనేకమంది మిత్రులు చెప్పారు ప్రొహిబిషన్‌ను రద్దుచేయమని దానిని రద్దుచేయడం మంచిదే దానివలన కొంత ఆదాయంకూడా చేకూరుతుంది ఈ నష్టాన్ని ఆరకంగా భర్తీచేయడానికి వీలుకలుగుతుంది అందువలన, ధైర్యంచేసి ప్రొహిబిషన్ రద్దుచేయడం మంచిదని చెబుతున్నాను మనం సరిగ్గా అమలుచేయలేని శాసనాన్ని వుంచడంవలన మేలు ఏమీ జరగదు

ఇంక సమితులకు, జిల్లాపరిషత్తులకు మనం కేటాయిస్తున్న డబ్బులో పావలావంతు లాభం కూడా రావడంలేదు అంతేగాక, అక్కడ యిస్తున్న గ్రాంట్సుకూడా

ఆ పనులకు సరిగా చాలక పోవడం, వలన సమావేశాలు జరపడం, మెంబర్సు హాజరు కాకపోవడం ఆఫీసర్సు జీతాలుమాత్రం శాంక్షన్ చేసుకుంటూ వుండడం జరుగుతున్నది ఎలాంటి స్కీమ్సు అమలు జరగవలయునన్నా డబ్బు ముఖ్యం వాటికి అవసరమైనంత శాంక్షన్ చేయకపోవడం వలన యిదంతా జరుగుతున్నది చాలినంత శాంక్షన్ చేయడంవలన అది ఎటూకాకుండా పోతున్నది ప్రభుత్వం యీ విషయాన్ని గూర్చి ఆలోచించాలని కోరుతున్నాను

విద్యావిధానంలో హైస్కూలు, సెకెండరీ స్కూలు యీ రెండింటికి సంబంధించి రెండు విధానాలుగా వుండడంవలన ఆచరణలో కొన్ని చిక్కులు వస్తున్నాయి వీటిని గూర్చి కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎం వెంకటనారాయణ — అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను హృదయపూర్వకంగా బలపరుస్తూ యీ సందర్భంలో మా నియోజకవర్గమునకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకరావలయుననుకుంటున్నాను

ఇది అభ్యుదయకరమైన అభివృద్ధిదాయకమైన బడ్జెటు అని చెప్పడంలో సందేహమేమీ లేదు కాంగ్రెసు సభ్యుడను కాబట్టి నేనువిధంగా చెబుతున్నానని అనుకోవద్దు ఒక సామాన్యమైన కార్యకర్తగా, ఒక సామాన్య పౌరుడిగా నేనిది అభివృద్ధిదాయకమైన బడ్జెటు అని చెప్పడంలో సందేహించడం లేదు ఇందుకు ముఖ్యమైన కారణమేమిటంటే-యీ బడ్జెటులో విద్యుచ్ఛక్తి కొరకు 32 కోట్ల రూపాయిలు కేటాయించారు విద్యుచ్ఛక్తి కొరకు ఏ బడ్జెటులో అయితే ఎక్కువ కేటాయింపు జరుగుతుందో ఆ బడ్జెటు తప్పకుండా అభివృద్ధిదాయకమైన బడ్జెటుగా మనం తప్పక అంచనా వేయవలయునని మనవిజేస్తున్నాను ఇది నేను చెప్పడమేగాదు, పెద్దపెద్ద శాస్త్రజ్ఞులు, రాజ్యాంగ నిపుణులుకూడా చెప్పారు అందువలన, విద్యుచ్ఛక్తి కొరకు ఎక్కువ కేటాయించినందుకు ఎక్కువ చాలా సంతోషిస్తున్నారు అయితే యిప్పటికి అనేక జిల్లాలలో, ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లాలో చాలా గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా కాలేదు ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించినంతవరకు కావడంలేదు అఖిలభారతంలో ధాన్యాగారంగా ప్రసిద్ధిచెందిన ఆంధ్రదేశంలో ముఖ్యమైన జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా ఆ జిల్లాకు ముఖ్యపట్టణమైన ఏలూరుకు 22 మైళ్లలోని దుగ్గిరాలకు యింతవరకు విద్యుచ్ఛక్తి సరఫరాకాలేదని చెప్పడానికి చాలా విచారిస్తున్నాను వ్యవసాయానికి సంబంధించినంతవరకు విద్యుచ్ఛక్తి గనుక సరఫరా చేసినట్లయితే అధికోత్పత్తి సాధనకు చాలా వీలుకలుగుతుందనే విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు అందువలన, దీనికొరకు ప్రత్యేక శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకోవలసినదిగా నేను సూచిస్తున్నాను ఇంక, యీ బడ్జెటులో రవాణా, రహదార్లకు సంబంధించి 2 కోట్ల 67 లక్షలు మాత్రమే కేటాయించారు ఇది చాలా తక్కువ అని నేను అనుకుంటున్నాను ఇంకా ఎక్కువ కేటాయిస్తే నేను సంతోషించేవాడిని ఏలూరు పట్టణానికి పన్నెండు మైళ్లలో కైకలూరు వుంది ఏలూరు టు కైకలూర్ రోడ్డు అనే ప్రపోజల్ వుంది దాని

కొరకు యిప్పటికి రెండుమూడు లక్షల రూపాయిలు ఖర్చుపెట్టారు ఆ నిర్మాణం గనుక జరిగినట్లయితే పశ్చిమ గోదావరి కృష్ణా జిల్లాలకు రవాణా సదుపాయాలు ఏర్పడమేగాక, కొల్లేరు ప్రాంతం నుండి లక్షల టన్నుల ఆహారధాన్యాలు రవాణా కావడానికి అవకాశమేర్పడుతుంది తద్వారా ప్రభుత్వానికి చాలా ఆదాయం వస్తుంది తక్షణమే దీనిని పూర్తిచేయడానికి గాను తగుశ్రద్ధ తీసుకొనవలసినదిగా కోరుతున్నాను అదేవిధంగా వైద్య విద్య, ప్రజారోగ్య సంక్షేమ వివిధ పద్దుల క్రింద నాలుగున్నర కోట్లు కేటాయించారు ఇది చాలా తక్కువ ఆంధ్రదేశంలో ఒక ముఖ్యపట్టణమైన ఏలూరులో రాష్ట్రంలో మూడవస్థానం ఆక్రమించే ఒక పెద్ద ఆసుపత్రి వుంది దీనిలో సుమారు 300 మంది ఇన్‌పేషెంట్సు వున్నారు రోజూ అక్కడికి వచ్చే ఔట్ పేషెంట్సు 1200 మంది వరకూ వుంటారు అక్కడ మంచి సర్జెన్సు వున్నారు కాని మందులు మాత్రం సంవత్సరంపొడుగునా వుండడంలేదు మందుల కొరకు కేటాయించే బడ్జెటు చాలా తక్కువగా వున్నదని తెలుస్తున్నది ఇందుకుగాను తగినంత మొత్తం కేటాయించడం ఎంతయినా అవసరం అందుకు ప్రయత్నించవలసినదిగా కోరుతున్నాను తరువాత, అక్కడ అన్ని ఏర్పాట్లూ వున్నాయిగాని, యండి డాక్టర్సులేరు ఈ కొరతను కూడా తీర్చవలసిన అవసరమున్నది ఇంక, మన ఆంధ్రదేశంలో గత రెండున్నర సంవత్సరాలనుండి మునిసిపాలిటీలు లేవు మునిసిపల్ కౌన్సిల్సు లేవు పరిపాలన అంతా స్పెషల్ ఆఫీసర్సుపైనే ఆధారపడి వుంది ప్రతి విషయం వారి దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడివుండడం వలన, ఆయా పట్టణాలలోని ప్రజల అవసరాలకు సంబంధించి తగు న్యాయం జరగడంలేదు ఇకనైనా యీ పరిస్థితిని ఆపుజేసి, మునిసిపాలిటీలకు వెంటనే ఎన్నికలు జరపవలసినదిగా కోరుతున్నాను

పట్టణాలకు న్యాయం చేకూరలేదని చెప్పాలంటే ఉదాహరణకు—ఏలూరు పట్టణానికి అండర్‌గ్రౌండ్ డ్రెయినేజి ఒకటి ఏర్పాటయింది దానికి కొన్ని లక్షల రూపాయలు ఖర్చయింది ఇప్పటికి మూడు నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ ఆ స్కీమును సరైన స్థానంలోకి తేలేదు ప్రారంభించలేదు దానికి కారణం తెలియదు తగు విచారణ జరిపించాలని సూచిస్తున్నాను ఏలూరు పట్టణంలో ఓవర్‌బ్రిడ్జి ఒకటి ఏర్పాటయింది చాలా భాగం అయింది, కాని ఇప్పుడు పని స్థంభించిపోయినట్లు తెలుస్తోంది కారణం, నిధులు లేవని తెలుస్తోంది ప్రభుత్వం ఆ విషయం చూడాలని మనవి చేస్తున్నాను రోడ్డు రవాణాకు సంబంధించి అధిక మొత్తాలు కేటాయించాలని చాల మంది మాట్లాడారు మద్యపాన నిషేధమునకు సంబంధించి కాంగ్రెసు పార్టీకి సంబంధించినంతవరకు ఒక విధమైన నైతికబలం నైతిక విలువలు వున్నప్పటికీ, కొన్ని కల్లుబాట్లు వున్నప్పటికీ కొంతమంది ప్రజలు త్రాగుతాము అంటున్నారు ప్రతిపక్షాలవారు త్రాగితే మంచిదని సూచనలు చేస్తున్నారు

శ్రీ సి వి కె రావు —ప్రతిపక్షాలవారు ప్రజలు త్రాగితే మంచిదని ఎక్కడ చెబుతున్నారో నాకు అర్థంకావడం లేదు ఆ విధంగా ప్రతిపక్షాలవారిమీద వారు ఆరోపిస్తే అది బాధ్యతతో కూడినది కాదని చెబుతున్నాను

శ్రీ జి వి అప్పారావు —ప్రతిపక్షాలు చెప్పినది ఆ గౌ సభ్యులు సరిగా అర్థం చేసుకున్నట్లు లేదు చాల అసభ్యంగా వుంది వారి ఉపన్యాసం

శ్రీ ఎం వెంకటనారాయణ — కట్టుదిట్టంగా అమలు జరిపితే జరపాలి లేకపోతే రద్దుచేయాలని చెప్పడమే నా ఉపన్యాసం సారాంశం అంతేగాని, ప్రతిపక్షాలను విమర్శించడం నా ఉద్దేశం కాదని చెబుతున్నాను

శ్రీ సి వి కె రావు - ప్రతిపక్షాలు త్రాగమని చెబుతున్నారని వారు చెబుతుంటే అది నిందతో కూడినటువంటిది నేను స్పష్టంగా చెబుతున్నాను ప్రజలను త్రాగమని ప్రతిపక్షాలు చెప్పరు కాని ఈ అవలంబించే ప్రొహిబిషను విధానం త్రాగుడు ఎక్కువ కావడానికి ఉపయోగిస్తుందనే నేరం వేస్తున్నాము దానిద్వారా లంచగొండితనము, మున్నగు దురాచారాలు రాకుండా చేయాలని చెబుతున్నాము కాని యీ తప్పుభావం మాత్రం లెకుండా చెయాలని ప్రార్థిస్తున్నాను

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — ఒక విషయం మనవి చేస్తున్నాను మనం మంచి సంప్రదాయం అమలు చేసుకోవాలి గౌరవ సభ్యులు ఎవరు మాట్లాడినా అన్‌పార్లమెంటరీ అయితే ఇంటరప్టు చేయవచ్చుగాని కేవలం తమ అభిప్రాయంతో ఏకీభవించని విషయం ఒకరు చెప్పినంతమాత్రాన అనుభవంవున్న శాసన సభ్యులు తడవ తడవకు లెచి చెబితే బాగుండదు ఇప్పుడు వారంతా అనేక విషయాలు గట్టిగా చెప్పారు మేమంతా వింటున్నాము, వినాలి వినవలసిన బాధ్యత వున్నది ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా అది వేరు విషయం అందువల్ల వారుకూడ ఓపిక పట్టాలి సి వి కె రావుగారు అనుభవం వున్నవారు ప్రతిసారి పాయింట్ ఆఫ్ ఆర్డరు అని, క్లారిఫికేషన్ అని ఏమీ లేకుండా లేచి చెప్పడం మొదలుపెట్టితే మాట్లాడేవారి ట్రెండ్ ఆఫ్ థాట్ పోతుంది ఇప్పుడు ఒక పాయింటు వుంది గౌరవ సభ్యులు ఆ పాయింటు డెవలప్ చేసుకుంటూ చెప్పే భావాలు చెబుతారు, చెప్పినప్పుడు మనం వినాలి విన్నంత మాత్రాన వారు ఒప్పుకున్నట్లు లెదు, ఆక్షేపణను చెప్పినంత మాత్రాన పోయేది లేదు అందులో గౌరవ సభ్యులు చాలమంది నూతనంగా వచ్చారు చక్కని భాషనలు చేస్తున్నారు

శ్రీ జి బి అప్పారావు — వారి భావాలతో మాకు అభ్యంతరం లేదు

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — దానికి వస్తున్నాను త్రాగమని చెప్పారని మేము అంటున్నామా? పది కోట్ల రూపాయల డబ్బు వస్తుందని అంటున్నారు మరి త్రాగకపోతే పదికోట్ల రూపాయలు ఎక్కడనుంచి వస్తుంది?

*Sri G Sivayya* —Point of order

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి — కూర్చోమనండి— చీఫ్ మినిష్టరు మాట్లాడేటప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డరు ఏమిటి? —(నవ్వులు) -

శ్రీ ఎం వెంకటనారాయణ — ఇంకొక్క విషయం వుంది ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ స్కీము ప్రవేశపెట్టారు 5-6 మాసాలనుంచి ఆ డబ్బు అందడం లేదని వృద్ధులు చాల మంది గత ఎన్నికలలో రిపోర్టు చేశారు అది మంచి స్కీము ఆ మంచి కార్యక్రమానికి ప్రభుత్వానికి కొన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది పొదుపు కార్యక్రమాల పేరుతో ఇటువంటివి కుంటుపరచకుండా చూడాలని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను ఇప్పుడు కొత్తవారికి యిచ్చినా,

యివ్వకపోయినా — పాతవారికి 5-6 మాసాలనుంచి అందడంలేదని తెలుస్తోంది— అటువంటివారికైనా పునరుద్ధరించాలని విజ్ఞప్తి చెస్తూ యీ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలర్పిస్తూ విరమిస్తున్నాను

శ్రీ బి వి రమణయ్య (అల్లవరం) — గౌరవ అధ్యక్షా ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన బడ్జటులో వున్న విషయాలవల్ల నిరుత్సాహం, నిస్పృహ కలుగుతున్నాయి యువతరానికి చాల నిస్పృహ—ఎంప్లాయిమెంటులో పది పర్సంటు కట్ అంటున్నారు ఇది నూతన ఆర్థిక సంవత్సరానికి వారిచ్చిన కానుక అనిపిస్తోంది బయటవుండే ప్రపంచం—ప్రతి సంవత్సరం కూడ ముఖ్యమంత్రిగారు, లేక ఆర్థిక మంత్రిగారు బడ్జటును ప్రవేశపెట్టినప్పుడు ఉత్సాహజనకంగా వుండాలని రానున్న సంవత్సరాంలో ఒక విధమైన ఉత్తేజాన్ని పొందాలని ప్రజలంతా కాంక్షించడం సహజం ఈవేళ నిరుద్యోగ సమస్య వుంది అన్ని డిపార్టుమెంటులలోను పది పర్సంటు కట్ అంటె యువతరానికి నిస్పృహ కలుగుతుంది మన నాయకుడు శ్రీ జవహర్లాల్ నెహ్రూ దగ్గరనుంచికూడ యువకులు—స్కిల్డ్ లేబర్ అయినా—అన్‌స్కిల్డ్ లేబరుఅయినా—వ్యవసాయంలో, పరిశ్రమలలో కష్టపడి పనిచేయాలని చెబుతున్నారు అనుకున్నదానికంటె ఎక్కువ కష్టపడి కృషి చేస్తేనే దేశాభివృద్ధికి దోహదమవుతుందని, వ్యవసాయ రంగంలోను పారిశ్రామిక రంగంలోను అభివృద్ధిచెందినప్పుడే ఇతరదేశాలతో సమానంగా వుండగలుగుతామని ఎన్నో ఆశలు కల్పించారు అప్పటినుంచి ఇప్పటివరకుకూడ మన స్వరాజ్యంలో—భారత దేశంలో, ప్రజానీకంలోవుండే యువతరం—హైస్కూల్సులోగాని, యూనివర్శిటీలలోగాని, టెక్నికల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్సులోగాని చాల కష్టపడి దేశానికి గౌరవ ప్రతిష్టలు తీసుకురావడంకోసం ఇంతకాలంగా ఆశించిన ఆశ నిరాశ అవుతుందంటే—అంతా నిరుత్సాహపడుతున్నారు

*(Mr Speaker in the Chair)*

ముఖ్యమంత్రిగారు గవర్నరుగారి ఉపన్యాసంపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ సాధకబాధకాలు వున్నాయి ఆర్థికంగా యిబ్బందులున్నాయి అందుచేత త్యాగాలు చేయాలనే పద్ధతిలో చెప్పారు ప్రతిపక్షాలు చేసే సూచనలు మొద్దు సూచనలు, ప్రొహిబిషను రద్దు చేయాలని చెప్పడమే తప్ప కాంక్రీటుగా ఏమీ సలహాలు చెప్పలేదనడం విచారించవలసిన విషయం ప్రొహిబిషనుగురించే కాదు, బోర్డు ఆఫ్ రెవిన్యూ గురించి, వేస్టు అవాయిడ్ చేయడం గురించి ప్రతిపక్ష సభ్యులు సూచనలు చేశారు మనం డెమొక్రాటిక్ సోషలిజంలో ఉన్నామని అవడిలో మొట్టమొదట సోషలిస్టు ప్యాట్రన్ ఆఫ్ సొసైటీఅని తీర్మానం చేసినప్పటినుంచి నిన్న ఎర్నాకులంలో కాంగ్రెసు మహాసభలలో చేసిన తీర్మానాలవరకు వరుసగా చూచినట్లయితే రకరకాల మార్పులు తేవడం — కొన్ని వేల పదాలలో సోషలిజంమీద తీర్మానాలు చేసి ఎ ఐ సి సి మహాసభలలో ప్రజలముందు పెట్టడం జరుగుతోంది భారత దేశానికి స్వరాజ్యం వచ్చిన తరువాత రాజ్యాంగమును ఆమోదించినప్పుడు భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ 1949 సంవత్సరం నవంబరు 26 వ తేదీన పార్లమెంటుకు సమర్పిస్తూ ఒక విషయం చెప్పారు మనం ఈవేళ రాజకీయంగా స్వాతంత్రం సంపాదించుకున్నాము ఆర్థిక, సాంఘిక రంగాలలో స్వరాజ్యాన్ని సంపాదించుకోవలసిన అవసరం చాలా ఉన్నది దానికి

మనమందరము కష్టపడి తరతమ భేదాలు లేకుండా చేసి భారతదేశం సుస్థిరమైన ప్రజాస్వామ్యాన్ని కాళ్ళమీద నిలద్రొక్కుకోవాలంటే సాంఘికమైన సమానత్వం, ఆర్థిక సమానత్వం ప్రతి ఒక్కరికి సమానమైన అవకాశాలు ఇస్తేనే స్వరాజ్యం నిలబడుతుంది లేకపోతే East Europ an counter స్వరాజ్యాన్ని సంపాదించుకుని కూడా నిలద్రొక్కుకోలేక డిక్టేటరుషిప్పుకు దారితీసినట్లే భారతదేశంకూడా మిలటరీ డిక్టేటర్ షిప్పుకో లేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థను కాదనడానికో తగిన అవకాశాలు ఏర్పడతాయని ఆయన ఖచ్చితంగా చెప్పారు మన రాజ్యాంగం పీఠికలో చెప్పారు We, the People of India have solemnly constituted India as a sovereign democrated Republic అన్నారు మన భారతదేశం సర్వస్వతంత్ర ప్రజాస్వామిక ప్రజారాజ్యమని భారత రాజ్యాంగంతో చెప్పుకున్నప్పటికి 20 సంవత్సరాల పాలనలో కాంగ్రెసు పాలనకంటే బ్రిటిషువారే నయమని సామాన్యప్రజానీకం, వెనుకబడిన తరగతులవారు, షెడ్యూల్డు తరగతులవారికి భావం కలుగుతుందంటే ఆశ్చర్యపడవలసిన విషయం దీనిని ఆలోచించాలని తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఆర్థికరంగాలలోను అనేకరకాలైన మార్పులను చాలామంది మిత్రులు సూచన చేశారు రిపబ్లిక్ పార్టీతరపున మా భావం వేరు మీలో ఏ ఒక్కరుకూడా మా భావం అంగీకరించలేరు భూమి మొత్తం జాతీయం చేయాలనే భావం మాకు ఉంది భారతదేశం వ్యవసాయక దేశం అయినంతమాత్రంచేత చాలదు జమీందారీ ఎబాలిషన్ జరిగింది మహారాజులను కాదు అన్నారు Tenancy legisla ion తీసుకువచ్చి అనేక మార్పులను వ్యవసాయరంగంలో తెచ్చారు అన్నీ విఫలమైనాయి వ్యవసాయరంగంలో కొద్దిమందికి, నూటికి 10, 15 మందికిమాత్రమే ఆ సౌకర్యాలు కాని సౌభాగ్యంకాని దక్కిందితప్ప మిగిలిన నూటికి 80 మంది సామాన్యప్రజానీకం కష్టపడి పండించేవారు wage earnersగాను వ్యవసాయ కూలీలుగాను మిగిలిపోతున్నారు అందుచేత ఈ భూమి వ్యక్తులతోబాటు సమిష్టివ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటుచేసి ఒక రకమైన నిర్ణీతమైన modernisation of agriculture and pattern of society తీసుకుని దేశంలో భూమిని జాతీయంచేసి అధికోత్పత్తి చేస్తే తప్పనిసరిగా భూసమస్య తీరుతుంది అది ఎప్పుడో జరిగే సమస్యకాబట్టి ఇప్పుడు దేశంలో ఖాళీగా ఎవరికి ఇబ్బంది లేకుండాఉండే బంజారుభూములను లక్షలాది ఎకరాలను ప్రజలు శ్రమపడి పండిస్తామంటూంటే వాటిని ఇవ్వడానికి ఎందుకు విలంబన చేయాలో అర్థంకాకుండా ఉంది దానిపై మొత్తం దేశంమీద సత్యాగ్రహం చేయడం జరిగింది రిపబ్లికన్ పార్టీ ఆధ్వర్యంక్రింద మూడు లక్షలమంది జైలుకు వెళ్ళారు లాల్ బహదూర్ శాస్త్రి గారు ప్రధానమంత్రిగా ఉంటూ హామీ ఇచ్చారు దేశం మొత్తమీద బంజరుభూములలో సాగుకు లాయికీగా ఉన్నవాటిని నిరుపేదలకు షెడ్యూల్డు, వెనుకబడిన తరగతులవారిచే కాకుండా landless poor కు అందరకూ ఇవ్వాలనే వాదాన్ని in principle ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అంగీకరించారని తమ ద్వారా సభదృష్టికి తెస్తున్నాను వారికి కావలసిన సౌకర్యాలు యివ్వాలి, weaker sections backward classes గురించి మాట్లాడేటప్పుడు వారిమాత్రమేకాకుండా all the financially backward classes కు బడ్జెటులో కేటాయించినది 490 లక్షలు మాత్రమే వీరందరి జనాభా ఎంత? Budget outlay ఎంత? Plan outlay ఎంత? వారికి ఎంత పర్సంటేజి ఖర్చు చేస్తున్నాము అవేది చూడాలి పంచాయితీసమితులలోను జిల్లాపరిషత్తులలోను 15%

scheduld Castes కు allot చేయాలని 15 లక్షలు ఖర్చుచేస్తే ఒక లక్ష అయినా ఈ ప్రజలకు ఖర్చుచేయాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు ప్రభుత్వ యాజమాన్యాన జరిపే బడ్జెటులో కాస్త ముందుకువచ్చి కొంత పర్సెంటేజి weaker sections కు ఎందుకు ఇవ్వలేకపోయారని అడుగుతున్నాను Scheduled castesవిషయంలో చాలా ఉదారంగానే ప్రభుత్వం కలుగజేస్తోంది చాలా సంతోషం అమలుజరిపించే విధానంలోమాత్రం చాలా యిబ్బందులు ఉంటున్నాయి ఇవి యూనివర్సిటీ విద్యార్థులకు పరీక్షరోజులని అందరికీ తెలిసినదే అగ్రికల్చర్ కాలేజి బాపట్ల, ఇంజనీరింగ్ కాలేజి అనంతపురం ఇంకా యిగతాచోట్ల షెడ్యూల్డు తరగతులవారికి mess bills కట్టి arrears clear చేస్తేనేకాని హాలటికెట్లు ఇవ్వము అని పరీక్ష వారమురోజులుంది అనగా చెప్పారు అప్పటికి స్కాలర్‌షిప్పు ఆర్డర్లు రావు స్కాలరుషిప్పు ఆర్డర్లు వచ్చినవారికి కూడా బాపట్ల అగ్రికల్చర్ కాలేజిలో mess bills కట్టాలని డిమాండు చేస్తున్నారంటే ఆశ్చర్యమైన విషయం దీనిని సానుభూతిగా ఆలోచించాలని మనవి చేస్తున్నాను ప్రొహిబిషన్ గురించి చెప్పారు ప్రజలను త్రాగించి తందనాలాండించి అవినీతికి పాల్పడేటట్లు చేయాలని ఎవరి ఉద్దేశం కాదు ఒక మిత్రుడు చెప్పినట్లు ప్రొహిబిషన్ అనేవిషయంలో అంతటా equity and justice కావాలి ఆంధ్ర తెలంగాణాలలో విభేదం ఉండకూడదు మన రాష్ట్రంలోనైనా ఆంధ్రప్రజలకు సమానమైన అవకాశం కలగాలితప్ప మరొకటికాదు బ్రిటిషువారి time లో 'రమ్ము' కొట్లు ఉండేవి 20 సంవత్సరాలు ఈ చట్టాలు అమలుచేసినతరువాత, ఎవరో గౌరవ శ్రీ సభ్యరాలు చెప్పినట్లుగా, ఆడవారు, పిల్లలుకూడా త్రాగుతున్నట్లు మనం అందరం అంగీకరించాలి ప్రాక్టీసు చేస్తున్న అడ్వకేటుగా మనవిచేస్తున్నాను Judicial proceedings లో ఒక extract తీసి ఆ నెలలో జరిగిన ప్రొహిబిషన్ కేసులు ఎన్ని ఉన్నాయి, సాక్ష్యాలు ఆధారాలు తీసుకుని చూస్తే stereo-typed గా evidence ఉంటుందని దానిని నమ్ముకునే ఈరోజున చేయడానికి అవకాశం లేదని దానినిబట్టి న్యాయాన్ని నిర్ధారణ చేయలేరని తమద్వారా మనవిచేస్తున్నాను Sentimental గా ఆలోచించి ప్రయోజనం లేదు

This colossal portion of revenues of this State should not be sacrificed for the sentimental concession just like mere prohibition policy which cannot be implemented or which cannot be observed by any people unless they are given proper education and proper guarantee of their livelihood ఇటువంటి పరిస్థితులలో సామాన్యప్రజానీకానికి తృప్తికలిగించే విషయంగా పరిపాలనా విధానం ఉండాలి, షెడ్యూల్డు తరగతులకు backward తరగతులకు బంజరు భూములను పంచిపెట్టి అధికోత్పత్తికి అవకాశం కలిగించాలి సమితులలోను జిల్లా పరిషత్తులలోను షెడ్యూల్డు తరగతులకు న్యాయం కలగడం లేదు కాబట్టి డైరక్టుగా కలెక్టరు యాజమాన్యాన డిపార్టుమెంటును నడిపించాలి. Acquisition, assignment వ్యవహారాలు జిల్లా పరిషత్తుల చేతులలో ఉండడంవల్లనే సక్రమంగా అమలుకావడం లేదు, దానిని వెంటనే ముఖ్యమంత్రిగారు తీసుకుని తగిన సలహాలు ఇచ్చి నడిపిస్తేనే weaker sections కు తగిన న్యాయం, సాంఘికన్యాయం, సాంఘికభద్రత, ప్రజాస్వామిక సుస్థిరత ఏర్పడుతుందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్ ఆర్ ఎ ఎస్ అప్పలనాయుడు (పర్వాడ) — అధ్యక్షా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును నేను బలపరుస్తూ తమ ద్వారా కొన్ని విషయాలు మనవిచేయాలని అనుకుంటున్నాను. మా విశాఖపట్నం జిల్లా పూర్తిగా వెనుకబడిన ప్రాంతం ఇది ఎవరికి తెలియని విషయం కాదు విశాఖపట్నం జిల్లాలో నివసించే ప్రజలు పూర్వం మనదేశమేకాకుండా ఇతర దేశాలకుకూడా వలసపోయిన వారున్నారు ఆ విధంగా వలసపోయిన ప్రజలు ఆదేశాలనుంచి తరిమివేస్తే తిరిగి మనదెశానికిరావడంకూడా తటస్థించినది, ఆ రకంగావచ్చిన బర్మాకాందిశీకులు విశాఖపట్నంచుట్టూ చాలా మంది చేరివున్నారు, వారికి ఏరకమైన సదుపాయాలు కలుగచేయలేకపోతున్నాము అదే విధముగా ఆహార రంగంలోచూస్తే చాలా వెనుకబడిన ప్రాంతం పంటలు సరిగా పండవు పండించుకుందామనుకున్న రైతుకు సరియైన నీటి వసతికూడా దొరకడం లేదు మా దగ్గర చిన్నచిన్న నీటి వాగులున్నాయి ఉన్నటువంటి నీటివాగులన్నీకూడా పూర్వం జమీందారీ ప్రాంతం అవడం చేత పూర్తిగా నెగ్లెక్ట్ చేయబడి వాటికి సరియైన నీటివసతులు ఆనకట్టలు లేక మా ప్రాంతం మెట్ట ప్రాంతంగా మిగిలిపోయింది జమీందారీ యబాలిషను అక్టువచ్చిన తరువాత ప్రజా ప్రభుత్వం అమలులోకి వచ్చిన తరువాత కొన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వం రైతులకు అందజేస్తున్నప్పుడు వారు చేసేటటువంటి కష్టానికి తగినటువంటి ప్రతిఫలం ముట్టడం లేదని మాత్రం తమకు మనవిచేస్తున్నాను ముఖ్యంగా నా నియోజకవర్గానికి సంబంధించినంతవరకు పెందుర్తి దగ్గర మేఘాద్రిగడ్డ ఉంది 1958 సంవత్సరంలో ఆనకట్ట వరదవల్ల కొట్టుకుపోతే యింతవరకు దానిని మరమత్తుచేయడం లేదు ఆ విధముగా పాడుపడి దానిక్రింద సాగు కావలసిన భూమి యావత్తుకూడా పంటలెక అక్కడ ఉండే ప్రజానీకం ఆహారం కోసం యిబ్బందిపడుతూ ఉండే పరిస్థితి ఏర్పడింది ఆహారం విషయంలో శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి యీ మూడు జిల్లాలు ఒక జోను చేశాము అన్నారు ఈ జోనులో ప్రతివారుకూడా వారికికావలసిన ఆహార దినుసు పట్టుకోవచ్చునని యిదివరకు ప్రభుత్వం వారు శలవిచ్చి ఉన్నారు కాని అది అమలులో జరగడంలెదని మనవిచేస్తున్నాను ఎందుచేతనంటే అక్కడికిపోయి కావలసిన ఆహార దినుసులు కొనుక్కోవాలంటే అక్కడ అధికారులు అనేకరకాలైన యిబ్బందులు కలుగజేస్తూ ఆహారం రాకుండా ఆటంకం కల్పిస్తున్నారు మన రాష్ట్రం మన దేశానికి మిగులు రాష్ట్రం అని యితర రాష్ట్రాలకు మనం ఆహార దినుసులు సప్లయి చేస్తున్నాం అని అనుకునే పరిస్థితులలో మన రాష్ట్రం పరిస్థితి యెలాగుందంటే ప్రజలు ఆహార దినుసులకోసం అలమటిస్తున్నారంటే చాలా ఆలోచించవలసి ఉన్నదని తమకు నేను మనవిచేస్తున్నాను అదే విధముగా విశాఖపట్టణం జిల్లాలో ఉన్నటువంటి శారదానదిపైన ఆరుండెల డాం కట్టి భూదేవి చెరువుకు నీరు తీసుకువస్తే మా నియోజకవర్గం కూడా సస్యశ్యామలం కాగలదు తద్వారా కొంత ఆహార కొరత తీర్చగలరని నేను మనవి చేస్తున్నాను విశాఖపట్టణం జిల్లాలో శృంగవరపుకోట దగ్గర రోడ్డు బ్రిడ్జిపోయింది అయిదు సంవత్సరాలుగా దానిపైన ఏ విధమైన చర్యా తీసుకోలేదు ఇది చాలా ముఖ్యమైన రోడ్డు బ్రిడ్జి ఒరిస్సాకు పోయేటటువంటి రోడ్డు ఉంది కనుక ఆ విషయంలో తగు చర్యతీసుకుని ఆ ప్రాజెక్టు పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను అదే విధముగా మా విశాఖపట్టణం ప్రాంతం బాగుపడాలంటే పోలవరం దగ్గర బ్యారేజి కట్టి తద్వారా వచ్చేనీటిని మా సాగు భూములకు యిప్పించినట్లయితే విశాఖపట్టణం జిల్లా

దేశ రైతాంగం చాలా సంతోషిస్తారు ఆ విధముగా చేస్తారని ఆశిస్తూ యీ అవకాశం యిచ్చిన తమను అభినందిస్తూ శలవుతీసుకుంటున్నాను

శ్రీ టి సత్యనారాయణ (మహబూబాబాద్) — అధ్యక్షా- చిఫ్ మినిష్టరుగారు బడ్జెటును ప్రవేశపెట్టి మా సలహాలు అడిగారు ఇది ఒక సంప్రదాయముగానే వస్తున్నది మా సలహాలన్నీకూడా దాదాపు ట్రెజరీ బెంచివారు నిర్మాణయుతమైనవి కావని ఆ విధముగా కొంతమంది అనుకునే విధముగా వారు ఊహిస్తున్నారు కాని వారికి అలవాటు అయిపోయింది మా సూచనలు అన్నీకూడా ఆ విధముగానే అనుకుని గత ప్రాక్టీసు ఆ విధముగానే చేస్తూ వస్తున్నారు దానికి మేము వారు పెట్టిన బడ్జెటు మాత్రం ప్రజలకు ఉపయోగపడేవిధముగా లేదని, అది జమీందారులకు, కోటీశ్వరులకు పెట్టుబడిదారులకు ఉపయోగపడేవిధముగా ఉన్నదని చెప్పవలసివస్తున్నందుకు విచారపడుతున్నాము ఇది సోషలిస్టు తరహా సమాజం అని డెమోక్రాటిక్ సోషలిజం అనే లక్ష్యం పెట్టుకొని ప్రవేశపెడుతున్నామని చెబుతున్నారు కాని దానిలో మాత్రం సోషలిజముయొక్క సమాజానికి పునాదులు వేయడానికి ఆవగింజంతయినా యెటువంటి అవకాశాలు లేవని ముఖ్యంగా ఇదంతా కలిగినవారికి ఉపయోగపడే విధముగా ఉన్నదని చెప్పవలసివస్తుంది బడ్జెటులో ముఖ్యంగా ప్రీవిపర్సెస్ జమీందారులకు జాగీర్దారులకు నష్టపరిహారానికి చాలా కేటాయించారు ముఖ్యమంత్రిగారు గతంలో జాగీర్దారులకు రివైజ్‌డ్ బడ్జెటులో 48 లక్షలు ఆ విధముగా కేటాయించి యిప్పుడిప్పుడు 20 లక్షలు పైగా యీ విధముగా తగ్గించుకున్నారు యీ బడ్జెటులో అదే విధముగా దీనిలో బంగనపల్లి నవాబుకు 30 వేలు కేటాయించారు ఇది ప్రజలబడ్జెటుగా తయారుచేస్తే ఆ విధముగా తగ్గించే అవకాశం ఉన్నది హవుసు సర్జన్సు మెడికల్ గ్రాడ్యుయేట్సు స్ట్రయికు చేస్తున్నారు వారికి యివ్వాలంటె డబ్బులేదని అంటున్నారు వారికి యిచ్చే పర్సెంటునుంచి తగ్గించి అవకాశం యిస్తే ఉపయోగపడుతుందని మేము భావిస్తున్నాము ఇక కార్మిక చట్టాలున్నాయి అవి చూస్తే యెవరికి ఉపయోగపడుతున్నాయంటే పెట్టుబడిదారులకు ఉపయోగపడుతున్నాయని చెప్పవలసివస్తుంది. వరంగల్ జిల్లాలో ఆజంజాహి మిల్సు ఉన్నది అక్కడ దాదాపు 3 వేల కార్మికులు పనిచేస్తున్నారు ఇదివరకు రెండుసార్లు రిట్రెంచిమెంటు చేయడం జరిగింది 1964 లో రెండు లక్షల రూపాయలు లాభం వచ్చింది అన్నారు 1965-66 లో 20 లక్షలు నష్టం వచ్చింది అంటున్నారు సంజీవరెడ్డిగారు తాతా బిర్లాలకు అప్పజెప్పాలని ఆలోచించారు ప్రభుత్వం ఆ దృష్టితో తిరిగి రిట్రెంచిచేయాలని కార్మికులమీద దాడి చేసే ఉద్దేశ్యముతో నష్టం వచ్చిందని సాకు చూపించడం జరుగుతూ ఉన్నది మేము కోరేది ఏమిటంటె న్యాయమైనవిచారణ జరిపించి చూస్తే అక్కడ నష్టం రావడంలేదు. లాభం వస్తుందనే చెప్పవలసివస్తుంది అదే విధముగా అక్కడ రిట్రెంచిమెంటు సాకుతో ఎఫిషియంటుగా పనిజరగడంలేదనే సాకుతో ఇప్పటికి వేయిమంది కార్మికులను తీసివేశారు. ఆవిధముగా ఏదో లక్ష్యము పెట్టుకొని కోటీశ్వరులకు లాభాలు చేయాలనే ఉద్దేశ్యముతో పెడుతున్నట్లు మేము అర్థంచేసుకున్నాము వరంగల్లులో బీడీ కార్మికులు 3 వేల మంది ఉన్నారు అక్కడ 30 ఫ్యాక్టరీస్ ఉంటాయి బీడీ ఫ్యాక్టరీ యజమానులు బోనసు ఆక్టు అమలుజరపడంలేదు దానిగురించి ఆందోళన జరుగుతున్నది ఆ విధముగా అధికారుల దృష్టికి తేవడం జరిగింది ముఖ్యమంత్రిగారి దగ్గరకు, లేబరుమంత్రిగారి దగ్గరకు తీసుకురావడం జరిగింది తీసుకువచ్చినప్పుడు

లేబరు డిపార్టుమెంటు దానిని మాత్రం ఆలోచించడంలేదు ఈమధ్యనే లేబరుమినిస్టరు గారికి ఒక మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ విధముగా యజమానులు బోనసు చట్టాన్ని అమలుజరుపడం లేదని వ్యతిరేకంగా ప్రాసిక్యూషను చేయాలని మనవిచేయడం జరిగింది కాని వారు చెప్పింది ఏమిటంటే ఇంప్లిమెంటు చేయడానికి స్టాఫ్ లేదంటున్నారు కార్మికుల విషయంలో చట్టాలు తేవడానికి చాలాకాలం పట్టింది చట్టాలు వచ్చినతరువాత రూల్సుచేయడానికి 5 సంవత్సరాలు పడుతుంది రూల్సు వచ్చిన తరువాత అమలులో పెట్టడానికి మరొక 5 సంవత్సరాలు పడుతుంది అవి అమలు కావాలంటే స్టాఫ్ కావాలంటున్నారు ఈ విధముగా కార్మికచట్టాలను అమలుపెట్టక పోవడం ఒక విధముగా యజమానులకు అనుకూలవైఖరి అవలంబించి, కార్మికులంటే సవతితల్లి ప్రేమ చూపెడుతున్నారని అనిపిస్తున్నది ఇక వ్యవసాయ కార్మికుల సమస్య ఉంది చాల కాలము తరువాత Minimum Wages Committee ని తెచ్చారు. దాని ప్రకారము అమలుచేసే దానికి జిల్లాకు ఒక ఇన్‌స్పెక్టరును వేశారు మానుకోట నియోజకవర్గములో పెద్ద ముప్పారంలో లేబరుకు కనీస వేతనము రోజుకు రూపాయ ఇవ్వవలసి వుంటే 0-8-0 చొప్పున ఇస్తున్నారు అక్కడ లేబరు సమ్మె చేశారు లేబరు ఇన్‌స్పెక్టరుకు నోటీసు ఇవ్వడం జరిగింది పోలీసువారు వచ్చారు శాంతియుతముగా ఊరేగింపు చేసుకొనేవారిపై పోలీసు ఇన్‌స్పెక్టరు కాల్పులు జరిపారు 40, 50 కేసులు పెట్టి సంవత్సరము నుంచి నడుపుతున్నారు ఇది కార్మికుల చట్టాలను అమలు చేసే విధానము

మానుకోట తాలూకా హెడ్ క్వార్టర్సు అక్కడ ఇప్పుడే త్రాగేదానికి నీళ్లు లేవు చేద బావులు తీయించారు ఆ బావులలో బండలు పడినవి, ఆ బావులలో నీళ్లు లేవు బావులు త్రవ్వించారు కంట్రాక్టర్సు డబ్బు తిన్నారు ప్రజలు ఆందోళన చేస్తే తిరిగి ఆ బండలను తీయిస్తాము అని అంటున్నారు దీని పేరుమీద 18, 20 వేల రూపాయలు సమితుల తరఫునుంచి, వృధా చేయడము జరుగుతోంది ప్రజలకు నీళ్లు దొరకడము లేదు వరంగల్లు జిల్లాలో protected water supply scheme క్రింద డోర్నకల్, మానుకోట, పరకాలకు 7, 8 లక్షలు మంజూరు చేశారు బావుల పేరుమీద డబ్బును వృధాచేసే బదులు protected water supply scheme ను త్వరితము చేసి నీరు వచ్చేదానికి ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది

మైనరు ఇర్రిగేషన్‌కు సంబంధించి కొంత అభివృద్ధి జరిగినప్పటికి పెద్ద ప్రాజక్టులపైన వున్న దృష్టి మైనరు ఇర్రిగేషన్ స్కీమ్సు పైనలేదని చెప్పవలసి వస్తున్నందుకు విచారపడుతున్నాము వరంగల్లు జిల్లాలో సలివాగు ప్రాజక్టును కట్టారు ఈ ప్రాజక్టు కూడ కడెం ప్రాజక్టు మాదిరి కొట్టుకొని పోయే ప్రమాదము ఏర్పడితే ఇసుకవేసి ఆ ప్రమాదము నుంచి తప్పించారు అనుకోండి ఇంత నీరు వస్తుందని అంచన వేయలేకపోయారనే సాకు చెబుతున్నారు ఇంజనీర్లు ఆ ప్రాజక్టు నామమాత్రముగా 2 లక్షలు పెట్టారు అది సరిపోదు వరదలు వస్తే కొట్టుకొని పోయే ప్రమాదానికి గురి కాకుండా వుండేటట్లు చూడవలసిన అవసరము వుంది

మానుకోట చుట్టు ప్రక్కల చిన్న చిన్న ఇర్రిగేషన్ వర్క్సు వున్నవి. కంబాల

చెరువు వుంది దీనికి P W D వారు ఒక కట్ట కట్టారు అది తెగిపోయినది అది కడితే 500 ఎకరాలు సేద్యమయ్యే అవకాశము వుంది ముఖ్యమంత్రిగారు మానుకోట వచ్చినపుడు మెమోరాండం ఇవ్వడం జరిగింది ఇటువంటి స్కీములపైన ఎక్కువ డబ్బు ఖర్చు పెడితే త్వరితముగా ఫలితాలు ఇస్తుందని మనవి చేస్తూ ఈ బడ్జెటు సంతృప్తికరంగా లేదని చెబుతూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ కె రామయ్య (జమ్మలమడుగు) — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటు పేద ప్రజలకు అందుబాటులో లేదని నేను అభిప్రాయపడుతున్నాను. దేశములో ఈనాడు ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగింది మన ప్రభుత్వమేమి, కేంద్ర ప్రభుత్వమేమి అధిక ధరలవల్ల సామాన్య ప్రజల కొనుగోలు శక్తి తగ్గినదని గుర్తించారు అధికోత్పత్తి జరిగితే కొంతవరకు ఈ ఆహార సమస్య పరిష్కార మవుతుందని అంటున్నారు కాని మనకు వున్న సమస్య అటువంటిదికాదు ఒక ప్రక్క ఆహారోత్పత్తిని పెంచడమే కాకుండా, మనము యిచ్చిన ధాన్యము నిర్ణయించిన ధర ప్రకారం గ్రామాలలోగాని, పట్టణాలలోగాని పంపకం అవుతున్నదా లేదా అనేది చూడవలసిన ధర్మము ప్రభుత్వము పైన వుంది వివరాలు చాల మంది చెప్పారు నేను వివరాలలోకి వెళ్లవలసిన పని లేదు కట్టుదిట్టాలు చేయవలసిన అవసరము ఎంతైనా వుంది ఆహార సమస్య తీవ్రమైన సమస్య అని గుర్తించిన తరువాత ఏ విధంగా సరుబాటు చేయవలసి వున్నదీ ఆలోచించాలి రాష్ట్ర లెవల్‌లో కాని తాలూకా లెవెల్‌లో కాని అన్ని రాజకీయ పార్టీల వారు కలిసి కొన్ని సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వము ఏర్పాటు చేసిన ధరకు పంపిణీ అయ్యేరకముగా చేయాలని మనవి చేస్తున్నాను దానికి ముఖ్యమంత్రిగారు కొంతవరకు సుముఖంగా తమ బడ్జెటు ప్రసంగములో చెప్పి వున్నారు ఈ విషయంలో కృషి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది ఈనాడు ఆహారోత్పత్తి అధికం చేయాలని అంటున్నాము ఏ విధంగా పెంచాలి ఈనాడు ఎరువులు కాని రైతులకు లభించే సౌకర్యాలు కాని సక్రమముగా రైతులకు అందడం లేదని మనవి చేస్తున్నాను గవర్నరు ప్రసంగంపైన చర్చ సందర్భములో రైతులకు సక్రమముగా ఎరువులు అందడం లేదని మనవి చేసి వున్నారు ఈ ఎరువుల పంపిణీ చాల అవకతవకలుగా జరుగుతున్నది బ్లాకు మార్కెటుకు పోతున్నది సరసమైన ధరలకు రైతులకు అందడం లేదు ఎరువుల పంపకములో అక్రమాలు వున్నా, న్యాయంగా పంచాలనే దృష్టి అక్కడ ఏర్పడిన సంఘాలకు గాని, పంపకందారులకు గాని లేదని తెలుసు జిల్లా పరిషత్తు చైర్‌మన్‌ను D A O ను డెప్యూటీ రిజిష్ట్రారును పంపిణీని ఏర్పాటు చేస్తున్నారు రైతుల అవసరాలను సక్రమముగా ఉపయోగించడము లేదు కడప జిల్లాకు సంబంధించి నంతవరకు ఎన్నికల తరువాత కొన్ని వేల బస్తాల పంపకము జరిగినట్లు విన్నాము.

Smt J Eshwari Bai —Mr Speaker, Sir, the budget presented to this Honourable House is not a self-reliant one It is a budget depending upon the financial assistance from the Centre to a very great extent

Both the address of the Governor and the budget speech of the Chief Minister, who is now handling the Finance Portfolio, are not elaborate and do not provide the needed information and a background for the poor financial condition of this State Perhaps,

a fuller picture may be made available when a detailed budget is p esented in the month of June

In spite of ten years period having elapsed after the formation of the new State of Andhra Pradesh, it is a pity that the overall financial position could not make any leeway

The Central directive is there to put an end to deficit financing for arresting inflation, yet our Government has not fallen in line to discard deficit financing

Leaving this question at this stage, I now turn to speak about a few public sector industries, as seen in the Interim Budget for the next financial year

The Government Ceramic Factory at Gudur is almost defunct Not only the production is steadily going down but also the profit The figures as furnished by the Government clearly testify to this The loss for 1965-66 is Rs 1 lakh 46 thousands and two hundred and eighty two (Rs 1 46 282) The same is the case with the Government Distilleries at Narayanguda, Hyderabad, and the Distilleries at Kamareddy in Nizamabad District Not only the total turnover is decreasing in these Distilleries, even the cost of production per litre is increasing There was almost closure of the Narayanguda Distilleries for more than 2 months due to repairs and replacements of certain parts The Government admits that the entire machinery of the distilleries is in decayed state Why should the Government fail to replace the old machinery with modern machinery? By installing more modern and useful machinery, Government might profitably run the Distilleries and also earn better profits

In this connection, let me state that most of the Government industries are lacking the dynamic motive of personal initiative The officers who are working in these factories are not personally interested in their development and advancement They are more interested in their self earnings than the total earnings of the factory Their interests in the factories are half-hearted To them loss means, loss of theCove nment and which will be redeemed by the Government They don't take the loss of the factory as their personal loss just as in Socialist and Communist countries There is nonational outlook among the officers controlling industries sponsored by the Government That is why most of the Government industries are a thorough failure

The induction of Socialism in the country, with capitalistic outlook among the officers of the Government, will not yield much fruit to the Government or the people There must be radical change in the national outlook of the officers Otherwise, Socialism will become a mere mirage in the desert

The budget figures of the Irrigation Department clearly show that it spends more than 25 per cent of its investment on establishment charges The P W D too does the same There is more investment on maintenance and repairs than on extensions and improvements

The Irrigation budget gives figures of spending without giving even a vague idea of how much land they have brought under cultivation and how extra production of foodgrains they hav brought forth due to the huge investments they are making on irrigation They have spent nearly Rs 22 crores in the year 1966-67 but the Government has not given any figure of food production for the said year The Budget has also not given figures of the total production of foodgrains in the State

In this connection, I have to mention that inspite of Andhra Pradesh being the rice granery in the country, the quality of rice generally issued through the ration shops in the twin cities is of low and poor quality What is happening to the good rice produced in Andhra and this part of Telangana like Nizamabad and Warangal is beyond one's comprehension

The P W D is generally called the white elephant of the Government Most of the P W D roads are neglected They are full of pot holes and ditches or are having dents here and there When roads are repaired and tarred by the contractors, the supervision of the officers in seventy per cent of cases is slack and negligent For the supposed four inches of concrete the contractor puts two inches of concrete and then tars it with or sprinkles sand for the same and puts four inches of concrete in the bill to the Government The newly constructed roads or repaired roads, become useless just after a few months after their construction or renovation The same is with regard to national highways

The P W D road running from Gudur to Tirupathi is full of broken, unrepaired culverts, hardly 8-9 feet for any car or lorry to negotiate The culverts are not constructed but the roads are being constructed Every vehicles has to halt for several minutes and nay for a very long time for cars, carts and lorries to negotiate the culvert The amount allotted for national highways in the State budget is considerably reduced from 29 lakhs in 1965-66 to four lakhs in 1966-67 and 1967-68 The national highway from Mahbubnagar via Kurnool to Tirupathi is in the worst possible condition, most of the road from Nagar Kurnool upto Cuddapah is in the most ruined condition I have been seeing the concrete put along this road for the last 3 or 4 years lying in the same condition but never being used. Perhaps the same concrete is shown as road under construction and repair, without actually being used, and bogus bills being drafted and submitted to the Government Let there be a thorough enquiry into the construction of roads in the State at least now

In the Nizamabad district, Yellareddy taluk, which is my constituency, is in a neglected condition There are no proper roads and power is not at all provided to villages There is a clamour from the people in this part of Nizamabad District that the Taluq has been neglected Water resources and supply for purposes of irrigation is also essential

The main items of Government resources consist of land revenue, state excise duties, sales tax, state's share of Union Excise duties and grants-in-aid from the Central Government.

Since the Supreme Court has scrapped Land Asseesment Act of the Government and since it has to reimburse or refund the Rs 25 crores either collected from the ryots or to replenish to the Govern, ment Exchequer, let me stress, the only alternative is to scrap the prohibition in the dry regions of Andhra Pradesh State excise duties are to the tune of Rs 16 crores, most of it comes from the Telangana region alone If prohibition is scrapped in the Andhra region, the excise duties that can be collected from Andhra region alone can easily come to about Rs 30 crores The total collections from excise duties can alone be Rs 45 crores The total land revenue in the State is about Rs 15 46 crores With the scrapping of prohibition all over the State we can easily abolish land revenue in toto without even levying any graded type of land revenue, thus giving relief to the farmer as a whole

Prohibition has increased illicit distillation and illegal drinking than would have been the case if Prohibition was not introduced Prohibition has become a mere fad of the Government, than a measure to improve the economic lot of the people Majority of congress legislators of the outgoing Assembly had signed a memorandum demanding scrapping of prohibition Let the Chief Minister rise to the occasion and take a decision early It was in 1965-66 that the A P Prohibition Act was amended, providing for the tapping of trees and drawing of toddy in Andhra area for consumtion in Telangana in order to save large amout of money which was being paid by way of tree tax to the neighbouring States of Maharashtra and Mysore

As for economy in the administration to be observed is concerned, let me state that the Administration on the whole is top-heavy and this cannot be denied Government envisages a ten per cent reduction in the administrative charges The proof of the pudding is in its eating Every time the Government submits the budget, it talks about the Government economy but the economy is never realised At least now I hope that in the present critical financial position of the State, the Government will make a beginning in implementing all round economy measures in all departments of the State

In this connection, the Commercial Tax Department requires a thorough overhaul There are several very senior and big officers in this department, who have built an empire of subordinate and obedient junior officers for themselves They have been in the department for more than 20-25 years and inspite of their getting I A S they are not shifted to other departments or to the Government of India There should be a shifting of officers for every three years, from the districts to the headquarters and *vice versa* There are dozens of officers who never went to the districts even for a single day Even the member who is in charge of the C T Department should be changed compulsorily once in three years otherwise, the departmental heads in the C T Department are holding many a honest officer to ransom They are said to be holding up their promotions on some flimsy grounds or no ground at all I strongly plead for the immediate transfer of departmental heads in this department With their transfer I feel it will result in greater efficiency in the department, greater encouragement to honest officers and an increase in the revenues by several crores,

Lastly, but not least, Government is spending crores of rupees on rent for office buildings of the Government all over It should launch a separate five year plan for office buildings construction all over the State, particularly in the capital city where they are spending more than 25–30 lakhs on rent alone per year I hope this programme can be completed in 3 or 4 five-year plans, so that within the next 15 or 20 years the Government can wipe out its entire rental expenditure of 5 to 6 crores, which will be a great gain to the Government

In conclusion, let me appeal to the Treasury Benches and the Chief Minister to rise above and co-operate with the Opposition, in accepting our constructive suggestions, in the larger interests of the **State.**

శ్రీ ఎమ్ సిహెచ్ నాగయ్య (ప్రత్తిపాడు) —అధ్యక్షా! నేను ప్రథమంగా ఈ శాసనసభకు నూతనంగా రావడంవల్ల నాబోటివాళ్లకు ఈ సభాసాంప్రదాయాలు పద్ధతులు క్రొత్తగా వున్నవి మొన్న గవర్నరుగారి ఎడ్రసుకు ధన్యవాదాలు తెలియజేయుటకుగాను మా లీడరుగారైన శ్రీ లచ్చన్నగారిద్వారా Speaker గారికి మనవిచేస్తే వారు అవకాశం ఇచ్చారు అందుకు మా లీడరుగారికి ధన్యవాదాలు గవర్నరుగారి ఉపన్యాసం నాకు అసంతృప్తి కలిగించింది, కారణాలు నాకు కొన్ని కనిపిస్తున్నాయి ఎన్నికలసందర్భంలో చాలా ప్రశాంతంగావ్యవహరించారనిఅన్నారు కానీ చాలా అన్యాయాలు అరాచకాలు జరిగాయి అనేకరకాలయిన– త్రాగుడు, డబ్బు ఉపయోగించిన సంఘటనలు ఉన్నాయి వాటికి మనం సిగ్గుపడాలి కనుక ఇకమీదట ఎన్నికలలో అటువంటివి జరుగకుండా చూడాలని కోరుతున్నాను మా నియోజకవర్గం అయిన ప్రత్తిపాడును re-constituency-mergings జరగడంతో–Chief Minister గారు మా Village Constitution లో వుంది ఆకారణంగా అటు తెనాలి తాలూకాబోర్డరు, రెడ్డిపాలెం, బకింగ్‌హామ్ కెనాల్‌హద్దు ఇటు కోటప్పకొండ అవతల మూడు మైళ్ళ పొడవున పైన కొండకావూరు చాలా గ్రామాలవరకు భారమైన area గా వున్నందున ప్రత్తిపాడు ఫిరంగిపురం, నాదెళ్ళ ఈ మూడు ఫిర్కాలలో వున్నటువంటి గ్రామాలను నియోజకవర్గం చేసినందువల్ల మా నియోజకవర్గంలోని (ఎన్ని సందర్భాలలో) లోటుపాట్లు ప్రభుత్వదృష్టికి తెచ్చినప్పటికిన్ని ఎలాంటి చర్యలు తీసుకోలేదు మనకు ప్రజారాజ్యం రాకముందు 1939 లో అప్పారం ప్రాజెక్టు జరుగుతోందని అన్నారు ఆ ప్రాజెక్టుక్రింద దాదాపు 15 వేల ఎకరాలు సాగు అవుతుందని – సంగంజాగర్లమూడి, బకింగ్‌హామ్ కెనాల్‌నుంచి ఈ కాలువనీరు లభ్యంఔతుంది 1939 లో ఈ కాలువతోబాటు మురుగు డ్రయినుక్రింద ప్రభుత్వంవారు land acquire చేసుకున్నారు సుమారు 2 పగ్గాలవెడల్పున కొల్లెమర్లనుండి అనగా మన్నవ్ మురుగుకాలవ అది main కాలవ తుంగభద్రలో కలుస్తుంది అప్పాపురం ప్రాజెక్టుక్రింద డ్రయిను అనే Head క్రింద treat చేస్తూ Irrigation Department దాన్ని గురించి అనేకసార్లు కర్నూలు capital గా వున్నప్పుడు Chief Minister గార్కి memoranda సమర్పించాము అప్పటినుంచి ఇప్పటివరకు దానిని workable లోకి తీసుకురావడం జరుగలేదు మా తప్పు ఏమీలేదు. అనేకసార్లు memoranda సమర్పించాము Chief Minister గారు ఆలోచిస్తామని మాకుచెప్పారు మా M L A గారిని కలుసుకు వారిని తీసుకు వెళ్ళితే వారు ఆలోచిస్తామని చెప్పారు Papers క్రిందకు పంపిస్తూ వుంటారు.

మేముపంతంగా ఎవరి fault అని పట్టుదలతో చూస్తున్నప్పటికి తెలియడంలేదు. Superintending Engineer Office, P W D Bezwada వారు కృష్ణారెడ్డిగారు వుండగా ఇది రైతులకు చాలా యిబ్బంది కలిగిస్తోంది — అధికోత్పత్తి చేస్తున్న రైతులకు చాలా దెబ్బ—దీనివల్ల రైతులకు అన్యాయం జరుగుతోంది అని చెప్పాం ఎందుకు papers ను క్రిందకు పంపిస్తున్నారో తెలియడంలేదు కాని కొన్ని పరిస్థితులలో పేపరు అట్లా పంపించడం గురించి వారు కూడా పశ్చాత్తాపపడుతున్నారు డ్రైనేజలు త్రవ్వడం గాని, ఆ భూములు యితరులు స్వాధీనం చేసుకుని సాగుచేసుకుంటూ వుంటే పెనాల్టీలు వేస్తూ కూడా జమాబందీల్లో పిటిషన్లు పెడుతున్నారు రెగ్యులరు పట్టాదారులు భూములకు నీరు పంపించుకోడానికి కూడా వీలులేక తగాదాలు జరిగిన సందర్భాలు కూడా వున్నాయి నాలుగు సంవత్సరాలనాడు వరదలు విపరీతంగా వచ్చినప్పుడు అప్పావురం పెద్ద కాల్వ నుంచి

## ANNOUNCEMENT

*re* LEADERS OF THE VARIOUS PARTIES IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Mr Speaker* —I have to announce to the House that the following are the Leaders of the various parties in the Andhra Pradesh Legislative Assembly

| | | | |
|---|---|---|---|
| 1 | Sri G Latchanna | ... | Swatantra Party, consisting of 24 members |
| 2 | Sri S Vemayya | | Communist Party of India consisting of 10 members |
| 3 | Sri T Nagi Reddy | | Legislature Communist (Marxist) Party, consisting of 9 members |
| 4 | Sri A Madhava Rao | . | Jana Sangh, 3 members |
| 5 | Smt J Easwari Bai | | Republican Party, 2 members |
| 6 | Sri Badri Vishal Pitti | .. | Samyuktha Socialist Party, 2 members |

I am also to announce to the House that the Jana Congress Party has been formed with Sri K Ramanadham as the Leader and Sri B Ratnasabhapathi as the Deputy Leader The party has 22 members Three hon Members Sri Gopal Reddy of Gadwal, Sri B Narasimha Reddy of Kollapur and Sri Laxminarasimha Reddy of Jadcherla all these three have presented letters to me in person resigning from the said party

The House then adjourned till Half past Eight of the Clock on Wednesday, the 29th March, 1967